సంపుటి: 39
సంచిక: 4

ఫోన్ నెం:
64843

అపరాధ పరిశోధన

సచిత్ర డిటెక్టివ్ మాస పత్రిక

ఏడాది చందా (పత్రిక లేదా సప్లిమెంట్) 72 రూపాయలు.
హోమ్ డెలివరీ (పత్రిక మరియు సప్లిమెంట్) 10 రూపాయలు.

నవంబరు, 1984

మేనేజింగ్ ఎడిటర్:
శ్యామ దామోదర్ రెడ్డి

అసిస్టెంట్ ఎడిటర్:
డి. రవికుమార్

సీనియర్ ఎడిటర్స్:
వి. ఎస్. చెన్నూరి
ఏ. వీ. మోహన్రావ్
ఆర్. ప్రభాకర్
బొమ్మిడి అచ్చారావు

అపరాధ పరిశోధన పోటీ-194

[ఫలితాలు]

సెప్టెంబరు '84 నెల "అపరాధ పరిశోధన పోటీ-194"కి సరియైన సమాధానాలు:

1. రెండు పార్టీల వ్యవస్థ.
2. అమెరికా.
3. దొంగతనం.
4. పశ్చిమ బెంగాల్.
5. న్యూస్ ప్రింట్.

పై జవాబుల ప్రకారం నలుగురు మాత్రమే ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి డిసెంబరు '84 నెల నుండి ఒక ఏడాదిపాటు "అపరాధ పరిశోధన" మాసపత్రిక లేదా సప్లిమెంట్ (లేదా 6 నెలలపాటు పత్రిక మరియు సప్లిమెంట్) బహుమతిగా పంప బడుతుంది.

(1) శ్రీ ఎస్. పురుషోత్తం, c/o శ్రీ రాఘవేంద్ర సిల్క్ హౌస్, 4-శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు-5 8001.

(2) శ్రీ ఎన్. రాధాక్రిష్ణ, బి. కాం., సబ్ పోస్ట్‌మాస్టర్, అమరచింత-509 130, (మహబూబ్ నగర్ జిల్లా).

(3) శ్రీ ఉదయ భాస్కరరావు, ప్రొద్దువాక, సెంట్రల్ వేర్ హౌస్, రాజమండ్రి-533 106.

(4) శ్రీ వి.వి.వి. సత్యనారాయణ, s/o బ్రహ్మం, కొల మూరు-533 51, (తూ.గో.జిల్లా).

ఈ నెలలో...

కథలు (మాస పత్రిక)

4. అప్రెంటిస్ దొంగ—సరసి

11. చెలిపకురా చెదేవు—బి. రాజేశ్వరి

23. ఆ బాంబు ఇక పేలదు—కె. వి. రమణ

48. బొగ్గు దొంగలు—చంద్రశేఖర అజాద్

58. నన్ను క్షమించు మల్లికా—స్వరూప్

77. అంతర్ధానమైన అందగత్తెలు
—ఎమ్.వి.వి. సత్యనారాయణ

99. కామిని కథ—టెంపోరావ్

1 6. రక్తపు బిందువులు—ఎమ్. టి. చైతన్య

126. తడి ఆరని మరకలు—భారతీదాసు

133. బ్లాక్ పేపర్—కె.వి. రమణ

150. అతడే హంతకుడు—శ్రీకృష్ణ

159. కాంచన శిఖరం (సీరియల్)—వాణిశ్రీ

నవలలు (సప్లిమెంట్)

3. రోజా కొక లైలా—టెంపోరావ్

41. కలల సుందరి—చంద్రశేఖర అజాద్

87. స్వప్నాల రహస్యం—M.R.N. ప్రసాదరావు

123. మొదటి రాత్రి—మిస్. కె. మధుబాల

183. అగ్ని కిరీటం (సీరియల్)—ప్రతాప రవిశంకర్

ఇవిగాక — క్రైమ్‌లో తమాషాలు, ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ, మీ తీర్పు ఏమిటి, అపరాధ పరిశోధన పోటీ, మరెన్నో ఆకర్షణలు!!

అప్రెంటిస్ దొంగ

సరసి

పిండారబోసినట్లుగా వుంది — వెన్నెల. మొహానికి రెండంగుళాల మందాన పౌడరు పులుముకుని అదేపనిగా చూస్తున్నాడు చంద్రుడు కిందికి. చెట్లన్నీ గలగలా వొణుకుతున్నాయి చలికి. ప్రేమ సాధన చేసుకునే జంటల్ని మినహాయిస్తే మిగిలిన ప్రపంచం అంతా కిక్కురుమనకుండా

వడుకునుంది.

సరిగ్గా అప్పుడే ఓ వ్యక్తి ఓ ఘనకార్యానికి ముహూర్తం పెట్టుకున్నాడు రహస్యంగా.

దబ్బున దూకేడు పిట్టగోడమీదనించి లోపలికి. ఆ అదురుకు అంతవరకూ మల్లె పందిరికింద మంచం వేసుకు కూర్చుని గుసగుసలాడుకుంటున్న ఓ జంటలోని మనిషి ('ఎక్స్' అనుకొందాం) కొంచెం జడుసుకున్నట్టయి రెండో మనిషి ('వై') దగ్గరగా జరిగేసరికి అప్పటికే 'వై' గోడదూకిన వ్యక్తి వైపు ధైర్యంగా దృష్టి సారించి వున్నాడు. దొంగవైపు గురిపెట్టబడి, 'వై' చేతిలో మెరుస్తున్న ఒక నల్లని వస్తువును చూడగానే 'ఎక్స్' కళ్ళల్లో ధైర్యమూ, సంతృప్తీ కనిపించాయి.

అది వసంత ఋతువనీ, అవి శుక్లపక్షపు రోజులనీ, తను దూకింది ఓ మల్లెపందిరి సమీపంలో అనీ, ఆ సమయంలో ప్రతి మల్లెపందిరి కిందా తప్పకుండా ఓ జంట ప్రేమపాఠాలు వల్లె వేసుకుంటూ వుంటుందనీ—తెలియని ఆ 'అప్రెంటీస్' దొంగ తనన్నెవ్వరూ గమనించడం లేదన్న తృప్తితో నిశ్శబ్దంగా తలుపు దగ్గరకెళ్ళి తోపి చూశాడు మెల్లగా.

ఆశ్చర్యం! తలుపు తెరిచే వుంది!!

ఒక్క నిమిషం తటపటాయించాడు. ఇంట్లోనించి ఎవరైనా బైటికి వచ్చి వున్నారేమోనన్న ఆలోచన దురదృష్టవశాత్తూ అతనికి కలగలేదు. మురిసిపోయాడు—తలుపు లోపల గడియ వేసుకోవడం మరిచిపోయుంటారనుకొని. సుమారు ఓ పావుగంటసేపు కుస్తీపట్టి చాకుతోనో ఊచతోనో తలుపు గడియ తీసే శ్రమ తప్పినందుకు తన అదృష్టాన్ని తానే మెచ్చుకున్నాడా చోరుడు.

అడుగులో అడుగు వేసుకుంటూ లోపలికెళ్ళి చుట్టూ కలియచూశాడు. అతని వెనుకనే మరో రెండు ఆకారాలు లోపలికి ప్రవేశించిన సంగతి అతనికి తెలియదు. తలుపు దగ్గిరగా వేసి గడియపెట్టాడు. 'ఎక్స్‌వై' లిద్దరూ చీమ చిటుక్కుమనకుండా చీకట్లో నక్కి కూచున్నారు ఓ మూలగా.

అది ఒక పెద్ద గది. అందులో ఎంతో విలువైన సామగ్రి వుంది. ముందుగా కనిపించేవి పెద్దపెద్ద గాడ్రెజ్ బీరువాలు, నిలువెత్తు చిత్రపటాలు. గాజు దీపాలు, సోఫాలు వగైరాలు.

సన్నగా కాంతి పడుతోంది దొంగమీద. గదిలో వారగా కిటికీ దగ్గర వున్న టేబిల్ లాంప్ నుంచి వస్తోందా కాంతి. ఆ లైటు పక్కనే బెడ్‌మీద ఎవరో పడుకున్నట్లు గమనించి ఆ వైపు ధైర్యంగా అడుగేశాడతను కాలి పట్టీలోంచి పదునైన చాకు తీసి పట్టుకుని.

అతడు చాకు తీయగానే 'ఎక్స్' మొహంలో ఆందోళన ప్రారంభమైంది. 'వై' మాత్రం ధైర్యంగా అనుసరిస్తున్నాడు దొంగని చేతిలోవున్న పరికరంతో గురితప్పకుండా. ఏ క్షణంలోనైనా అతడు దొంగని దెబ్బతీసేలాగా వున్నాడా సమయంలో.

దొంగ ఆగేడు మంచంమీది వ్యక్తిని చూస్తూనే. అది అందమైన ఓ టీనేజ్ అమ్మాయి. రామప్పగుడి శిల్పంలాగా వొయ్యారంగా ఒక భంగిమలో వున్నట్లుందామె—కళ్ళు మూసుకుని. ఫ్యాన్ గాలి యెగురుతున్న ఆమె శిరోజాలు తెల్లటి తలగడామీద రకరకాల డిజైన్లు వేస్తున్నాయి. నీలంరంగు వున్న రగ్గు నడుంవరకూ కప్పబడి వుంది. ఆమె గుండెలపై అలసి సొలసి ఆదమరచి నిద్రిస్తున్న బిడ్డ

వలే సగం చదివిన నవల!

లైటు వెలుగుతోందంటే ఆమె మెళకువగా వున్నట్టా? లేక చదువుతూ చదువుతూ అలానే నిద్రపోయిందా?

ఒక అరనిముషం పాటు తటపటాయించి చివరకు ముందు కడుగువేశాడు. అట్టమీద నవల పేరు స్పష్టంగా కనిపిస్తోంది—"నెవర్ సే నో."

నవ్వుకున్నాడు దొంగ—ఏదో ఊహించుకుని.

మెల్లగా పుస్తకం తీశాడామె హృదయం మీదనించి. ముచ్చటపడిపోతూ చూశాడు ఆ దృశ్యాన్ని సెన్సారు సభ్యుడిలాగా కన్నార్పకుండా.

ఇంతలో 'ప్రేమ కడుపు నింప'దన్న నీతివాక్యం గుర్తు కొచ్చింది. వెంటనే అతని కాళ్ళు బీరువాలవైపు దారి తీశాయి.

మారు తాళాలతో శ్రమపడి శ్రమపడి ఎట్టకేలకు ఎలాగో తెరిచాడొక బీరువాని. లోపలున్నాయి—రంగురంగుల ఖరీదైన బట్టలు, మెరుస్తున్న రాళ్ళగాజులు, మూడు నాలుగు బంగారు గొలుసులు, దుద్దులు వగైరాలు. ఆ ఆభరణాలన్నింటినీ ఒక్కొక్కటీ జాగ్రత్తగా సంచిలో వేసు ...

"ఫట్" మంటూ మారుమోగిందొక శబ్దం!

చటుక్కున చాకు తీసి బీరువాపక్క నక్కాడు దొంగ. అలికిడి లేకపోయేసరికి బైటికొచ్చి చూశాడు.

ఓ పెద్ద చిత్రపటం గోడ మీదనించి కింద సామాను మీద పడి వుంది.

గుండె నిబ్బరం చేసుకుని వేగంగా పని ముగించి, సంచితోబాటు అలారం టైంపీసు, పేపురికార్డరు, పాకెట్ సైజు కెమేరా అన్నీ ఓ వారగా పెట్టుకున్నాడు.

ఇంత జరుగుతున్నా 'ఎక్స్‌వై' లు మాత్రం అతనికంట

బడలేదు ప్రమాదం పొంచి వుందన్న సంగతి ఏమాత్రం తెలియదతని క్కూడా

అందమైన అమ్మాయి! పైగా ఒంటరిగా వుంది! దొరికిన వస్తువులతో తృప్తిపడి 'బుద్ధిమంతుడి' లాగా వెళ్ళిపోవాలనిపించలేదతనికి. ఒళ్ళు వేడెక్కుతోంది.

"చోరుడి నెలాగూ అయ్యాను ఇప్పుడామె మానచోరుడి నెందుక్కాకూడదూ?" అని ప్రశ్నించుకున్నాడు మనసులో.

అవసరమైతే అరవకుండా నోట్లో కుక్కడానికి జేబులోంచి రుమాలు తీసి చేత్తో పట్టుకుని. ఏ పొజిషన్లో నిలబడితే ఆమెని ఒడిసి పట్టుకోడానికి వీలుగా వుంటుందో చూసుకుని మంచానికి ఆవలి పక్కగా వచ్చి రెడీఅయ్యాడు ఆమెపై దాడి చెయ్యడానికి.

ముందుగా—పువ్వుపై సీతాకోక చిలుక వాలినంత మృదువుగా ఓ ముద్దు పెట్టుకున్నాడు ఆమె పెదవులపైన.

మెళకువ రాలేదామెకు.

మరోసారి ముద్దిచ్చాడు—ఈసారి తుమ్మెద వాలినట్టు కొంచెం బరువుగా.

ఊహూ....ఈసారికూడా కదలలేదు.

బుగ్గమీద చిటిక వేశాడు. చల్లగా తగిలినట్టయింది. ముందుకొచ్చి ఒక్కసారిగా ఆమె కప్పుకున్న దగ్గు తొలగించాడు.

"ఛటేల్మ"ని కొరడాతో కొట్టినట్టయింది.

ఆమె పొత్తికడుపులో పిడివరకూ దిగబడి వుంది కత్తి! పక్కంతా తడిపి ముద్దయిపోయింది రక్తంతో!

చలించిపోయాడు దొంగ. తను కొత్తగా ప్రారంభించాడు దొంగతనాలు. ఇంతవరకూ ఇటువంటి అనుభవం

ఎదురుపడలేదెన్నడూ! ఏదో భయం అతని కళ్ళల్లో చోటు చేసుకుంది.

"హ....హ .. హత్య! హత్య!!" ముందు కొంచెం నెమ్మదిగానూ ఆ తర్వాత గట్టిగానూ అరిచాడు ఒక్కొక్క అడుగు వెనక్కి వేస్తూ.

"ఎవరో నా కంటె ముందుగానే వచ్చి ఈ హత్య చేశారు దారుణంగా! పారిపోవాలి .... పారిపోవాలి ... లేకుంటే ఈ హత్య...." అప్రయత్నంగా అతని నోటి వెంట సన్నగా మాటలు వెలువడుతున్నాయి. గొంతు భయంతో వణుకుతోంది.

"అవును హత్య! దారుణమైన హత్య! హాహాహాహా" తుపాకి గురిపెడుతూ కర్టెన్ తొలగించుకుని వచ్చాడొక బట్ట తల మనిషి—వికటంగా నవ్వుతూ.

దొంగ కాళ్ళకు బ్రేకులుపడ్డాయి. చేతులు పైకెత్తాడు చాకు కింద పడేసి.

'ఎక్స్ వై 'లు ఆశ్చర్యంగా చూస్తూ చీకట్లో నక్కి కూర్చున్నారు మరింత నిశ్శబ్దంగా.

"చాకు కింద పడేశావుగా? బుద్ధిమంతుడివి! ఇంత వరకూ ఈ హత్యానేరం నుంచి యెలా తప్పించుకోవాలా? అని ఆలోచిస్తూ కూర్చున్నాను పక్క గదిలో. నా అదృష్టం బావుండి ఈ గదిలో చప్పుడయ్యే వచ్చేసరికి ఆపద్బాంధవు డిళా నువ్వు కనిపించావు—ఈ నేరాన్ని మీద వేసుకునేం దుకు! చాలా థాంక్స్! కొద్దిసేపట్లో పోలీసులొస్తారు! అలాగే వుండు కదలకుండా! నా చేత రెండో హత్య చేయించకు."

"నేను .... నేను .... హత్య చేశానా? ఇది చాలా

అన్యాయం!"

"నీతి, న్యాయం, ధర్మం, అధర్మం—పాఠాలు నువ్వు నాకు చెప్పక్కర్లేదు. నేను వీటన్నిటికీ అతీతుణ్ణి! కాక పోతే కన్నకూతుర్ని తల్లిలేని బిడ్డని....నా చేజేతులా అతి దారుణంగా యిలా హత్య చేయగలిగివుండే వాడినే కాదు! నాగుండె పాషాణమై పోయింది!" కఠోరంగా ఉంది అతని గొంతు.

"కన్న కూతుర్ని....చంపడానికి నీకు....ఛా...." అంటూ కడుపుమీద చెయ్యివేసుకుని...."ఏదో అవుతోంది నాకు. కడుపులో పేగులు కదులుతున్నాయి. కళ్ళు... కళ్ళు....తిరుగు...." అంటూ దొంగ నేలమీద వాలిపోతూ ఒంగుని కత్తితీసి మెరుపువేగంతో లాఘవంగా విసిరాడు రివాల్వర్ వైపు గురిపెట్టి.

"చచ్చాను బాబో"

అదిరిపోయింది గది ఆ ఆర్తనాదంతో. వెంటనే గదంతా లైట్లు వెలిగిపోయాయి.

లేచి కూర్చుంది బేబీ మంచం మీద దొంగ, రివాల్వర్ వ్యక్తి శబ్దం వచ్చిన వైపు దూకేరు—కంగారుగా.

దొంగ విసిరిన కత్తి తాలూకు పిడి చీకట్లో కూర్చున్న "వై"కి తగిలి తలపట్టు క్కూర్చున్నాడు కెమేరా పక్కన పడేసి—మూలుగుతూ. అతడా సినిమాకి "కెమేరామన్".

"చంపావు కదరా నాయనా! ఇప్పటికిది నాలుగో ఓకు! కొంచెం నెమ్మదిగా విసిరితే నీ సొమ్మేం పోయిందీ! ఈ ఓకులతోనే మొత్తం ఫిల్మ్ అంతా ఖర్చయిపోయేలా వుందని ఒకటే మొత్తుకుంటున్నాడు అవతల ప్రొడ్యూసరు! భాభాభాభా!! అంతా నా కర్మ!!" విసుక్కుంటూ నెత్తి బాదుకుని కూలబడ్డాడు "దర్శకుడు"—అదే "ఎక్స్!!" □

బి. రాజేశ్వరి

చెఱపకురా చెడేవు!

"మన పెళ్ళి వెంటనే జరిగిపోవాలి!" అన్నది వందన నేలమీది పిచ్చిమొక్కల్ని యథాలాపంగా పీకి పెడుతూ.

వరహాలరావు వులిక్కిపడి చూశాడామె వంక.

"చూద్దాం, తొందరపడతావేం?" అన్నాడు తాపీగా.

"తొందరపడాల్సి వచ్చింది....అందుకే అర్జంటు అని చెప్పాను!"

"ఏమిటో అది....?"

"అది....అది...."

"సంకోచిస్తావేం?....చెప్పు...."

"మరేంలేదు....నేనిప్పుడు ఒత్తమనిషిని కాను!"

వరహాలరావు నిర్ఘాంతపోయి చూశాడు.

"ఏమిటి నువ్వంటున్నది?"

"నా కడుపులో మీ పాప పెరుగుతోంది. అది ఇప్పటి దాకా నాకే తెలుసు. రేపు పదిమందికి తెలిసేలోపల మనిద్దరం భార్యాభర్తలు కావటం చాలా అవసరం. తప్పదు!"

"వందనా, యిప్పుడు మనకు పిల్లలు అవసరమంటావా?"

"అంటే....ఏమిటి మీరనేది?"

"అదే....పిల్లలు పుట్టకుండా చేసుకోవటం మన చేతుల్లోనే వుంది. మన పెళ్ళి విషయం కొంతకాలం వాయిదా వేసుకోవటం వల్ల మన సమస్యలు కూడా ఈ లోపల పరిష్కరించుకోవచ్చు. మీ వాళ్ళకు మా వాళ్ళకు సర్ది చెప్పుకోవటానికి సరైన సమయం చూసుకోవచ్చు. ఇప్పుడైతే పెద్దవాళ్ళు గొడవ చేస్తారు. మనల్ని దూరం చేస్తారు...."

"మనం భయపడేకొద్దీ యీ సమస్య పరిష్కారం కాదు. రేపు చెప్పే విషయం ఈ రోజే చెప్పేస్తే సరి! వాళ్ళ ముందు పడి నిజానిజాలు చెప్పేద్దాం. అదయినా మనం ముందు పెళ్ళి చేసుకునితీరాలి. అప్పుడు ఇంకెవరూ మనకి అడ్డు చెప్పరు!"

వరహాలరావు వెంటనే మాట్లాడలేదు. "సారీ, వందనా!

మనం యిప్పట్లో పెళ్ళి చేసుకోవటం కుదరదు!" అనేశాడు మెల్లగా.

వందన నిర్ఘాంతపోయింది.

"అయితే .... అయితే....నా గతేమిటి?" అన్నది ఎలాగో గొంతు పెకల్చుకుని.

"నీకు కావలసినంత డబ్బిస్తాను. ఇంతటితో మనిద్దరి మధ్య సంబంధాన్ని మర్చిపో!"

"వరహాలరావ్, నువ్వు ...నువ్వేనా యిలా మాట్లాడేది?"

"సారీ, వందనా! పరిస్థితులు అలా వచ్చాయి. నీకు తెలీని నిజం చెపాల్సివస్తోంది. నా పెళ్ళి ఫిక్సయిపోయింది. ఈ నెల పదహారో తేదీనే వివాహ ముహూర్తం!"

వందన వెర్రిదానిలా చూస్తుండిపోయింది కాసేపు. ఆ తర్వాత ఓ నిర్ణయాని కొచ్చింది. చిరునవ్వు నవ్వింది.

"ఎంత డబ్బిస్తావేం?" అన్నది ప్రసన్నంగా.

వరహాలరావు అంతసేపు టెన్షన్‌తో ఊపిరి బిగబట్టిన వాడల్లా తేలిగ్గా శ్వాసవిడిచాడు.

"చెప్పు వందనా, నీకెంత కావాలో చెప్పు!" అన్నాడు ఉదారంగా.

"నిన్నొదిలి శాశ్వతంగా పోవాలి, అవునా?"

"అవును."

"అందుకు కనీసం పదివేలు!"

"ఓ, అలాగే!"

"మరి, ప్రస్తుతం నాకో ఆపద వచ్చింది కదా! వెంటనే హాస్పిటల్లో చేరి అడ్డు తొలగించుకోవాలి కదా;"

"అవునవును. అందుకు మరో రెండువేలు సరిపోతుందా?"

"సరిపోవచ్చు.... నేనో ఉద్యోగం చూసుకోవాలి. లేదా వ్యాపారం లాంటి వ్యాపకమేదైనా చేసుకోవాలి!"

"ఓ, అదెంత భాగ్యం? నీకు ఉద్యోగం వేయించ మంటావా?"

"ఉద్యోగమయితే ఒకడి మోచేతి కింది నీళ్ళు తాగాలి. బిజినెస్ ఏదయినా పెట్టుకుంటాను."

"ఓ ఎస్. అందుకు మరో పదివేలిస్తాను."

"వరం, నువ్వెంత జాలి హృదయుడివి! నీ ఋణమెలా తీర్చుకోగలను?!"

"ఏముంది, పెళ్ళయినా నేను నీవాడినే. మనిద్దరి మధ్య ఋణాల ప్రసక్తి దేనికి?"

"ఓ. నన్ను ఉంపుడుగత్తెగా...."

"ఛ. ఛ! ఆ మాట సరికాదు నువు నా సెకండ్ ఫేమిలీగా వుంటావు. నా భార్యతో సమానమైన హోదా యిస్తాను."

"నిజంగా! నీవెంత ఉదారుడివి!"

"మరీ పొగిడెయ్యకు.... ఇంద పాతిక వేలు...."

"సిద్ధంగానే తెచ్చావన్న మాట!"

"నా దగ్గిర ఎప్పుడూ కేష్ వుంటుంది కదా! చిట్ ఫండ్ తాలూకు ఎమవుంట్ వుంది ఇదే ఫైనల్ కాదుగదా! ఎప్పటికప్పుడు నీ బిజినెస్‌కి ఏమన్నా అవసరమైతే అడగటానికి వెనకాడొద్దు. నీ వెంట నేనుంటాను. నిన్ను అగ్నిసాక్షిగా పెళ్ళాడలేక పోతున్నానన్న మాటేగాని, నీకు నా భార్యగా ఏ లోటు రానివ్వను."

"నీ మాటలు నా చెవుల్లో అమృతం పోస్తున్నాయి."

"ఇంత త్వరగా యీ సమస్య పరిష్కారమయిపోతుందనుకోలేదు. నువ్వు ఏడ్చి గోలచేస్తావనుకున్నాను. అదే

జరిగితే, నీకేం సాయం చేయకుండా పోదామనుకున్నాను."

"ఛఛ, నేనంత తెలివితక్కువదాన్ననుకున్నారా? ఇప్పుడు మాత్రం నాకేం లోటు? తాళి కట్టకపోయినా నేను నీ భార్యనే కదా?"

"కరెక్టు, కరెక్టు! నువ్వు చాలా తెలివైనదానివి. పరిస్థితిని ఎంత తేలిగ్గా ప్రశాంతంగా పరిష్కరించావ్, హేటాఫ్ టు యు!"

"నీ పెళ్ళికి పిలుస్తావు కదూ!"

"నువ్వు రావాలేగాని, పిలవకుండా వుంటానా? అయితే నీ స్థానంలో మరో అమ్మాయి పీటలమీద నా పక్కన కూచుని వుండటం చూసి ఎలాంటి టెన్షన్‌కీ లోనుకావు కదా!"

"చ, చ! ఆమెతో నువ్వు కేవలం శారీరకంగా అయ్ మీన్, భౌతికంగా దగ్గర అయితే అవవచ్చు. కానీ, మానసికంగా నాకెంతో దగ్గరవాడివి. పైగా ఆమెకన్న ముందు ఆమె స్థానం నే ననుభవించిన దాన్నే కదా!"

"నీ గుండె నిబ్బరానికి, ఆత్మ విశ్వాసానికి జోహార్లు వందనా!"

"థాంక్యూ! ఏదైనా సినిమాకు పోదామా?"

"విత్ ప్లజర్! దేనికి పోదాం!"

"నీ యిష్టం!"

"టాక్సీలో పోదామా?"

"అలాగే! మా యింటిమీదుగా పోదాం. ఈ డబ్బు యింట్లో దాచేసుకుంటే ఫ్రీగా వుంటుంది!"

"అలాగే. అదెంత భాగ్యం?"

టాక్సీని పిలిచాడు వరహాలరావు. ఇద్దరు ఎక్కి కూచున్నాక ఎక్కడికి పోవాలో చెప్పాడు.

వందన యింటిముందు టాక్సీ ఆగింది డబ్బు తీసుకుని లోపలికి వెళ్ళి వెంటనే బయటికొచ్చి టాక్సీ ఎక్కి చిన్నగా నవ్వింది వరహాలరావుకేసి చూసి. వరహాలరావు మనోహరంగా నవ్వాడు.

"నాదో చిన్న కోరిక!" అన్నది వందన వరహాలరావు చెవిలో.

"ఏమిటది? ఎన్ని కోరికలైనా నిస్సంకోచంగా తీరుస్తాను, అడుగు!"

"మనిద్దరం కలిపి ఫోటో దిగాలని కోరికగా వుంది."

"ఓస్. అంతేనా? దార్లో మంచి స్టుడియో వుంది. దిగేసి వెళ్దాం పిక్చరుకి!"

టాక్సీ గోల్డెన్ స్టుడియో ముందాగింది. మూడురకాల పోజుల్లో కలర్ ఫోటోలు తీయించాడు వరహాలరావు. మొత్తం బిల్లు ముందుగానే చెల్లించేశాడు.

మళ్ళీ టాక్సీ ఎక్కారిద్దరు. "వరం, ముఖ్యమైన విషయమే మరిచాను" అన్నది అప్పుడే గుర్తొచ్చినట్టు, వందన.

"ఏమిటది? చెప్పు. ఫరవాలేదు."

"డాక్టరుని కన్సల్టు చెయ్యొద్దా?" అతనికిమాత్రమే వినిపించేలాగా అన్నది.

"అవునవును. ఎవర్ని కన్సల్టు చేద్దాం?"

"నీ యిష్టం!"

"నాకు తెలిసిన డాక్టరుంది. ఆమెను కలుద్దాం" వరహాలరావు టాక్సీ ఎక్కడికి పోవాలో చెప్పాడు డ్రయివర్‌తో.

టాక్సీ వనితా నర్సింగ్‌హోం ముందాగింది.

డాక్టర్ వనిత అడిగిన ప్రశ్నలకు సిగ్గుతో వందన తలొంచుకుంటే అన్ని సమాధానాలు వరహాలరావే చెప్పాడు.

"ఉంచేసుకోకూడదా వరహాలరావ్?" అన్నది డాక్టర్ వనిత. ఆమెతో వందన తన భార్య అని చెప్పాడు ఆమె నమ్మేసింది. అందుకే చాలా ఫ్రీగా మాట్లాడుతోంది.

"పెళ్ళయి నాలుగు నెలలయింది డాక్టర్ ఇంతలోనే ఈ జంఝాటం ఎందుకని...." నీళ్ళు నమిలేశాడు.

"ఆ తెలివి ముందే వుండాలి....ఈసారయినా జాగ్రత్త పడండి. టెంపరరీ మెథడ్సున్నాయిగా! లేదంటే కాపర్ 'టి' లూప్ వేసేస్తాను డియన్‌సి చేశాక!"

"అలాగే డాక్టర్! ఏదో యీసారికి...."

"ఆల్‌రైట్! రేపు రాగలరా?"

వరహాలరావు వందనవంక చూశాడు

"ఎల్లుండి" అన్నది వందన వరహాలరావుతో మెల్లగా. వరహాలరావు చెప్పాడు డాక్టర్‌తో.

"ఓ.కే! వచ్చేముందు ఎమ్టీ స్టమక్‌తో రావాలి. ఏమీ తీసుకుని వుండకూడదు!"

వందన తలూపింది ఇద్దరు బయటపడ్డారు.

"ఎల్లుండి ఆ కాస్త అడ్డు తొలగించుకో! డాక్టర్ ఖర్చు గురించి వెనకాడకు. అంతా నే చూసుకుంటాను!" అన్నాడు వరహాలరావు.

వందన బుద్ధిగా తలూపింది.

వాళ్ళు థియేటర్ చేరేసరికి యిరవై నిమిషాల షో అయిపోయింది.

ఇంటర్వెల్లో వెనక వరసలో కూచున్న వ్యక్తిని చూసి తృళ్ళిపడ్డాడు వరహాలరావు

"వందనా. వెళ్ళిపోదాం పద!" అన్నాడు మెల్లగా.

"అదేం, సినిమా బాగానే వుందిగా!" అర్థంకానట్టు

అడిగింది వందన.

"చెపుతాను, రా!" అంటూ బలవంతాన ఆమెని లేపు కొచ్చాడు బయటికి!

"వెనకసీట్లో మా నాన్నగారు కూచుని వున్నారు" అన్నాడు వరహాలరావు నుదుటికి పట్టిన చెమట తుడుచు కుంటూ.

"చూశారా మనల్ని?"

"ఆఁ! చాలా స్పష్టంగా చూశారు. ఇంటికి వెళ్ళాక నాకు చివాట్లు తప్పవు! ఎలా యెదుర్కోవాలో అర్థం కావటంలేదు!"

"ఏదొకటి సర్ది చెప్పెయ్యొచ్చు. ఆమాత్రానికి వర్రీ కావటం దేనికి?"

"అమ్మో, ఆయన చండశాసనుడు! అసలు ఆయనకి ఇడిసికదూ, నిన్ను పెళ్ళి చేసుకోలేక పోతున్నది!?"

"ఆ సంగతి సీరియస్‌గా తీసుకోకు? తాళి కట్టకపోయినా నేను నీ భార్యనే కదూ?"

"అవునవును మీ యింటికి ఆటోలో వెళ్ళిపోతావా?"

"అలాగే. నే వెళ్ళగలను!.... రేపు సాయంత్రం మా యింటికి డిన్నర్‌కి రావాలి!"

"ఓ, అలాగే. నీ మనసెంత నిర్మలమయింది వందనా! వస్తాను, తప్పక వస్తాను!"

2

"ఏమిటి. యిన్నిరకాల పంటకాలే! మైగాడ్!" ఆశ్చర్యంతో నోరు తెరిచాడు వరహాలరావు.

తెరిచిన అతని నోట్లో చిలిపిగా లడ్డూ పెట్టింది వందన. వరహాలరావు ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

"మీ నాన్న నిన్న ఏమయినా అన్నారా?" అడిగింది

వందన.

"అనటమేమిటి, వీరభద్రుడయిపోతేనూ! తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి, కొట్టినంత పని చేశాడు. అయినా నీగురిచి అవన్నీ లెక్కచేస్తాననుకున్నావా?"

"ఇంతకీ ఆ అమ్మాయి ఎవరండీ, ఏ వూరు?"

"ఈ వూరే! రాజాజీ వీధిలో మొదటి మేడే వాళ్ళది! పెద్ద బిజినెస్ మాగ్నెట్ వాళ్ళ నాన్న. కోటేశ్వరరావు ఫైనాన్స్ కార్పొరేషనంటే పెద్ద పేరుకదా సిటీలో!"

"పెళ్ళయ్యాక నన్ను మర్చిపోతావా?"

"ఛఛ! నేను మాటంటే మాటే! పేరుకి మాత్రమే అది భార్య. నా అసలు భార్యవి నువ్వే! ప్రతిరాత్రి నేను మీ యింటికొచ్చి తీరతాను. నా మాటమీద నమ్మకం లేదా?"

"అయ్యో, ఎంత మాట!....కొంచెం పాయసం వడ్డించనా?"

"అమ్మ బాబోయ్. పొట్టలో ఖాళీలేదు!"

"ఫరవాలేదు, ఆరగించండి!"

"అబ్బ, పొట్ట పగిలిపోతుందేమో!"

"అంతమాత్రానికేనా!?...."

"రేపు ఉదయం డాక్టరమ్మ దగ్గరకు వెళ్తున్నావు కదూ...."

"ఆఁ! ఆఁ! మీకెంత గుర్తో!!"

"మరి బాధ్యత తీసుకున్నాక దాన్ని పూర్తిచెయ్యాలి కదా! ఉదయం నేను హాస్పిటల్‌కి వస్తాను."

"తప్పకుండా రండి!"

* * *

"మీరేనా కోటేశ్వర్రావుగారి అమ్మాయి" అడిగింది వందన రాజాజీ వీధిలోని మొదటి భవనం లోపలికి ప్రవేశించి.

"అవును, నేనే! మీరెవరు? ఏం కావాలి?"

"మీరు వరహాలరావును పెళ్ళి చేసుకోబోతున్నారు కదూ!"

"అవును, మీకెలా తెలుసు?"

"అతని మొదటిభార్యను కాబట్టి!"

"ఏమిటి మీరనేది?"

"ఇదుగో ఈ ఫోటో చూడండి."

ఆ అమ్మాయి ఫోటో చూసి వులిక్కిపడింది. అందులో వందన, వరహాలరావు చాలా క్లోజ్‌గా వున్నారు.

"ఎంత మోసం! పెళ్ళి ముహూర్తం కూడా నిర్ణయమయిపోయింది.... మీరెవరో సమయానికి బాగా వచ్చారు, లేకుంటే నా జీవితం ఓ మోసగాడి చేతిలో నాశనమయిపోయుండేది!"

"వస్తాను, నే వచ్చిన పనయ్యింది" వందన వెనుదిరిగింది.

3

"మిస్టర్ యు ఆర్ అండర్ అరెస్ట్" అన్నాడు క్రైంబ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్.

"ఏమిటి, ఎందుకు?" అరిచాడు వరలహాలరావు.

"మీ ప్రియురాలు వందనను హత్యచేసినందుకు" చల్లగా చెప్పాడు శ్రీకాంత్.

"వందనను హత్యచేశారా? ఎవరు? ఎప్పుడు?"

"ఓహ్, వందనెవరో తెలీదంటావనుకున్నాం. ఇదిగో

యీ ఫోటోలో వున్న అమ్మాయి వందన. పక్కనున్న వ్యక్తి వందనను హత్యచేసిన హంతకుడు!"

వరహాలరావు ఫోటో లాక్కున్నాడు. వందన పక్కనున్న వ్యక్తి తనే!

"అబద్ధం! మీకెవరో లేనిపోనివి చెప్పివుంటారు" కోపంగా అన్నాడు వరహాలరావు.

"మిస్టర్, బుకాయించాలని చూడకు! నీవలన వందన గర్భవతయ్యింది. ఆమెకు అబార్షన్ చెయ్యించటానికి అన్ని ఏర్పాట్లు చేశావు. డాక్టర్ వనితను స్వయంగా నువ్వే కన్సల్టు చేసిన విషయం కూడా రుజువయింది. ఆ పని పూర్తికాకుండానే మనసు మార్చుకుని విషమిచ్చి వందనను చంపేశావు."

"నో, నో. నాకేం తెలియదు. వందనకు అబార్షన్ చేయించాలనుకున్నమాట నిజమే! కాని హత్య చేయాల్సిన అగత్యం నాకు లేదు!"

"మిస్టర్, నిన్నరాత్రి నువ్వు ఆమె యింటికి వెళ్ళినట్టు ఆధారాలున్నాయి. ఆమెకు విషమిచ్చిన గ్లాసుమీద నీ వేలి ముద్రలు స్పష్టంగా వున్నాయి. ఆమె మంచం పక్కనే నీ హేండ్‌కర్చీఫ్, నీ సిగరెట్ లైటరు పడివున్నాయి. నీ వేలి ముద్రలు నీకు తెలీకుండానే అరగంట క్రితం ట్రేస్ చేశాం కూడా!

అన్నిటికి మించి నీ ప్రియురాలు మాకు ఈరోజు లోకల్ పోస్టులో పంపిన ఫోటో, ఉత్తరం అందాయి. అందులో నువ్వు తనని పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినట్టు, డాక్టర్ వనితతో చెప్పి తన కడుపులో పెరుగుతున్న నీ ప్రతిరూపాన్ని నాశనం చేయమని కోరినట్టు

రాసింది. అంతేకాదు, ఏదో రోజున తనను హత్యచేస్తావని తాను అనుమానిస్తున్నట్టు కూడా అందులో రాసింది. ఇదిగో ఆమె రాసిన ఉత్తరం!" శ్రీకాంత్ వందన రాసిన ఉత్తరం అతని కళ్ళముందు రెపరెపలాడించాడు.

"నో, ఇదంతా నాటకం! ఆమె నిన్న సాయంత్రం నన్ను విందుకి పిలిచింది. మంచినీళ్ళ గ్లాసుమీద నా వేలి ముద్రలు పడటం విచిత్రం కాదు! ఇక ఈ ఫోటోలు మొన్న ఆమె కోరినమీదట గోల్డెన్ స్టుడియోలో తీయించుకున్నాం. ఫోటో తీయించుకున్నంత మాత్రాన అది నేరమా!"

"అది నేరంకాదు. ఆమెకు విషమిచ్చి చంపటమే నేరం! మిస్టర్, నువ్వెన్ని చెప్పినా నువ్వే హంతకుడని రుజువు చేయటానికి నిర్దుష్టమైన సాక్ష్యాధారాలున్నాయి. నిన్ను ఉరికంబం నించి తప్పించటం భగవంతుడి తరం కూడ కాదు....మరో స్పష్టమైన సాక్ష్యం నువ్వు పెళ్ళి చేసుకోవాలనుకున్న కోటేశ్వర్రావుగారి అమ్మాయి యిచ్చింది."

"ఆఁ! కోటేశ్వర్రావుగారి అమ్మాయా?"

"అవును. వందన నీ మొదటిభార్యని ఆమె సాక్ష్యం చెప్పింది. మీతో సంబంధాన్ని కలుపుకోకూడదని నిర్ణయించుకున్నట్టు కూడా చెప్పింది. వందన తను రాసిన ఉత్తరంలో మీ యిద్దర సంబంధం గురించి మీ నాన్నగారికి కూడా తెలుసని రాసింది. మీ నాన్నగారు కూడా ఒప్పుకున్నాడు. సారీ, మిస్టర్ అన్నివైపుల నుంచి నువ్వు హంతకుడివని రుజువు చేయగల పూర్తి ఆధారాలు దొరికాయి" అని శ్రీకాంత్ చెపుతుండగానే పోలీసులు వరహాలరావు చేతులకి బేడీలు వేశారు. ◻

ఆ బాంబు ఇక పేలదు!

కె.వి.రమణ

కారు డోరు లాక్ చేస్తూ బిల్డింగ్ మీదున్న బోర్డును చూసాడు లాజరస్. "అశోక్ డ్రైవింగ్ ఏజెన్సీ" అని వుంది. తృప్తిగా తల పంకిస్తూ లోనికి నడిచాడు.

పొట్టీ పొడుగు కాని ఎత్తులో సన్నగా వుంటాడు లాజరస్. చామనచాయ. పొడవాటి గ్రద్దముక్కు. లోతయిన

కళ్ళు. చూపరులకు వింతగా వుంటుంది అతడి స్వరూపం. వయసు న భై అయిదుకు మించని మాట నిజమే అయినా యాభై కి పైమాటే అంటా రెవరయినా:

లాజరస్ ధనవంతుడంటే ఒకపట్టాన నమ్మ బుద్ధికాదెవ రికీ: అందుకు ఎవరినీ తప్పుపట్టే పనిలేదు. అతడి వేష ధారణ అలాంటిది మరి. అతణ్ణి బాగా యెరిగున్నవాళ్ళంతా పిసనారి లాజరస్ అనడం కద్దు. అయినా బాధపడడు లాజ రస్. పైగా నవ్వి "నాగురించి మీకేం తెలుసు" అంటాడు. ఆ మాట నిజమే కూడా. ఎవరికీ తెలియని చీకటి లోకానికి లాజరస్ మకుటంలేని మహారాజు.

వరుసగా వున్న గదుల్ని దాటుతూ బయట ఆఫీస్ అనే బోర్డున్న గదిముందు ఆగాడు లాజరస్. తలుపుదగ్గర స్టూలు మీద కూర్చున్న కుర్రాడు లేచి వినయంగా నమస్కరిస్తూ "ఎవరు కావాలిసార్!" అని అడిగాడు.

"అశోక్ గారిని కలవాలి" చెప్పాడు లాజరస్.

"ఒక్క నిమిషం!" అంటూ లోనికి వెళ్ళి క్షణంలో తిరిగొచ్చి తలుపు తెరుస్తూ "లోనికి వెళ్ళండి" అన్నాడు కుర్రాడు

లాజరస్ గదిలో ప్రవేశించాడు. లాజరస్‌ను చిరు నవ్వుతో ఆహ్వానిస్తూ అతడికి కుర్చీ చూపించాడు టేబిలుకు అవతల కుర్చీల ఆసీనుడై వున్న పాతికేళ్ళ యువకుడొకడు సుమారు ఆరడుగుల ఎత్తులో తెల్లగా బలంగా వున్నాడు. దాదాపు అదే వయసులో పండి పొడవులో అతనికి ఓ రెండు మూడంగుళాలు తక్కువ వున్న మరో యువకుడు ప్రక్కనే చేతులు కట్టుకుని నిలబడి వున్నాడు.

"అశోక్ డైవింగ్ ఏజెన్సీ" దేశం మొత్తంమీద ప్రసిద్ధి పొందింది. అటువంటి సంస్థను నడుపుతున్న వ్యక్తిని మరీ

అంత తక్కువ వయసులో వూహించలేదు లాజరస్. లాజరస్ ఇంకా ఆశ్చర్యంలో కొట్టుమిట్టాడుతూ వుండగా అశోక్ తన ప్రక్కనున్న యువకుణ్ణి అతడికి పరిచయం చేస్తూ "ఇతడు నా అసిస్టెంట్ ప్రతాప్! చెప్పండి మేం మీకు ఏ విధంగా సహాయపడగలం" అన్నాడు చిరునవ్వు మొహంతో.

లాజరస్ ఏదో చెప్పబోతూ ఆగి "ఇది చాలా ప్రత్యేకమయిన విషయం. ఇతరులెవ్వరూ వుండకూడదు" అన్నాడు ప్రతాప్‌కేసి అనుమానంగా చూస్తూ.

అశోక్ అతని భావనను అర్థం చేసుకుంటూ చిన్నగా నవ్వి "మీ కటువంటిభయమేం అక్కర్లేదు. ఇక్కడ నేనెంతో ప్రతాప్ అంతే" అని చెప్పి "ప్రతాప్ నువ్వా కిటికీలూ తలుపులూ వేసిరా" అన్నాడు. ప్రతాప్ క్షణంలో ఆ పని పూర్తిచేసి తిరిగి యథాస్థానంలో నిలుచున్నాడు.

లాజరస్ కొద్దిక్షణాలు మౌనంగా వుండి "నాపేరు లాజరస్. మన నగరంలో వున్న ధనవంతుల్లో నేనూ ఒకణ్ణని చెప్పాలి" అని చెప్పి వారు తన మాటల్ని ఫాలో అవుతున్నారో లేదోననే అనుమానంతో ఆగి గమనించాడిద్దరినీ. ఇద్దరూ తన మాటల్ని శ్రద్ధగా వింటూ వుండడంతో తృప్తిగా నవ్వి తిరిగి ప్రారంభించాడు లాజరస్.

"మిష్టర్ అశోక్! నేను చెప్పే మాటలు బహూశా మీరు నమ్మకపోవచ్చు. అందుకే ఆ విషయం చెప్పేముందు మీకో సంగతి చెబుతున్నాను. నిజం చెప్పాలంటే పిల్లికి భిక్షం పెట్టని మనస్తత్వం నాది. అయినా ఒక విషయాన్ని గూర్చి కేవలం ఇన్ఫర్మేషను సేకరించడంలో ఇప్పటికి దాదాపు ఒక లక్షరూపాయలు ఖర్చుబెట్టానంటే దానిమీద నా కెంతటి గట్టి నమ్మకమో మీరే ఆలోచించండి" అన్నాడు.

అశోక్ అర్థమయిందన్నట్టుగా తలాడించాడు మౌనంగా.

లాజరస్ తన సంభాషణ తిరిగి కొనసాగిస్తూ "మిష్టర్ అశోక్! ఇప్పటికి సుమారు పది సంవత్సరాల క్రిందట మన విశాఖ నగరానికి సుమారు ఐదువందల మైళ్ళ దూరంలో "సాగర సుందరి" అనే పాసింజర్ నౌక సముద్రంలో మునిగిపోయిన సంగతి తెలుసా మీకు?" అని ప్రశ్నించాడు.

"అవును విన్నాను" జవాబిచ్చాడు అశోక్ నెమ్మదిగా. ప్రతాప్ మాత్రం లాజరస్ వంక ఆశ్చర్యంగా అనుమానంగా చూడసాగాడు. ఈ ముసలాడు తమని ఎటు తిప్పి ఎటు తీసుకుపోతున్నాడు. అర్థం కావడంలేద తనికి.

నెమ్మదిగా చెప్పుకుపోతున్నాడు లాజరస్. "ప్రమాదం అర్థరాత్రి దాటాక జరగడం మూలంగా ప్రయాణీకుల్లో దాదాపు నూటికి తొంభై అయిదుమంది నిద్రలోనే శాశ్వతంగా కనులు మూశారు. ఈ వార్త అప్పట్లో దేశవిదేశాల్లో చాలా సంచలనం కలిగించింది. అయినా అదిప్పుడు మనకు అప్రధానం.

అలా నీట మునిగిన సాగరసుందరి రెండవ అంతస్థులోని నూరో నెంబరు గదిలో సుమారు ఐదుకోట్లు విలువ కలిగిన విదేశీ బంగారం వుంది. ఆ బంగారం అతి రహస్యంగా మన దేశానికి చేరవేయబడుతోంది. ఆ బంగారంలో షిప్ కేప్టన్ కూడా భాగస్థుడే. అయితే జరిగిన ప్రమాదంలో బంగారాన్ని గూర్చి తెలిసినవారూ, దానితో సంబంధం వున్నవారూ అంతా మరణించడంతో ఆ విషయం ఇన్నాళ్లూ రహస్యంగా వుండిపోయింది.

చివరకు ఎలాగయితేనేం ఆ విషయం నాకు తెలిసింది. నేను మరింత పరిశోధనలు జరిపి, అది నిజమేనని తేల్చు

కున్నాను. సాగరసుందరి సముద్రంలో మునిగిన ప్రాంతాన్ని గుర్తించగలిగాను. అయితే ఆ తర్వాతి కార్యక్రమం నా వలన జరిగేది కాదు. సముద్ర గర్భంలో వున్న సాగర సుందరిలోని బంగారాన్ని మీరు వెలికి తీయగల సమర్థులని నా గట్టి నమ్మకం.

మీరు నాతో చేయి కలుపుతానంటే లభించబోయే ఆ బంగారంలో రెండొంతులు మీది. మూడొంతులు నాది. మన "ఆపరేషన్ గోల్డ్‌షిప్" సక్సెసయితే....అయితే ఏమిటి?....అవుతుంది తప్పకుండా .. మీరు కోటీశ్వరులవు తారు. కాకపోయినా మీకొచ్చే నష్టం ఏదీ వుండదిందులో. ఆపరేషన్ విజయవంతం అయ్యేందుకు అవసరమయిన పెట్టుబడి మొత్తం నాది. ఫలితం మాత్రం ఇద్దరిదీనూ. అందుకని ఏ మాటా చెప్పేముందు ఆలోచించండి బాగా" అన్నాడు లాజరస్ నవ్వుతూ.

అశోక్ నమ్మలేనట్టుగా కళ్ళు పెద్దవి చేసుకొని లాజరస్‌ను చూస్తూ వుండిపోయాడు కొద్దిసేపు. ఆనక తలతిప్పి ప్రతాప్‌కేసి చూసాడు. అతడి పరిస్థితీ అందుకు భిన్నంగా లేదు.

అశోక్ గుటకలు మింగుతూ "ఇది ప్రభుత్వాన్నీ, ప్రజలనూ ఒకరకంగా మోసగించ ..." అంటూ తన మాటను పూర్తి చేయకముందే లాజరస్ మధ్యలో అందుకొని—

"నో ....నో....నో .... ఎంతమాత్రం కాదు. ఇది కొందరు దొంగ వ్యాపారులు చేసిన పని. పెట్టుబడి వారిది. ఇన్నాళ్ళూ సముద్రంపాలయి ఎందుకూ కొరగాకుండా పడి వున్న బంగారాన్ని మనం సద్వినియోగం చెయ్యబోతున్నాం" అన్నాడు.

అశోక్ అప్పటికీ సందిగ్ధంగా "ఏది ఏమయినా ఇందులో

కొంత ఆలోచించివలసిన అవసరం వుందనిపిస్తోంది. ఏ విషయమూ మీకు రెండుమూడు రోజుల్లో తెలియజేస్తాను" అన్నాడు.

లాజరస్ "రెండురోజులు కాకపోతే పదిరోజులు ఆలోచించండి. నో ప్రాబ్లమ్. కానీ ఒక విషయం. ఇది చాలా రహస్యంగా వుండాలి." అని చెప్పి కుర్చీలోనుండి లేస్తూ "మిగిలిన విషయాలు మనం తర్వాత కలిశాక చర్చించుకోవచ్చు. మరి నే వెళుతున్నాను. ఇదిగో నా ఎడ్రసు. గుడ్ బై!" అంటూ బయటకు వెళ్ళిపోయాడు లాజరస్.

ప్రతాప్ "బాస్! ఇదంతా నిజమేనంటారా! నాకుమాత్రం ఇదేదో కథలా వుంది" అన్నాడు.

అశోక్ ఒకవంక ఏదో ఆలోచిస్తూనే తల అడ్డంగా వూపుతూ "లాజరస్ పిచ్చివాడేంకాదు ప్రతాప్. నగరంలో వున్న కొద్దిపాటి సంపన్నుల్లో అతనొకడు. ఆ సంగతి మరచిపోకు" అన్నాడు.

రెండు రోజులు తీవ్రంగా ఆలోచించి చివరకు ఏ సంగతీ ఇదమిద్ధంగా తేల్చుకోలేక "నీ అభిప్రాయం ఏమిటో చెప్పు ప్రతాప్" అని ప్రతాప్‌ను అడిగాడు అశోక్.

"బాస్! బంగారం సంగతి ఎలా వున్నా ఇదొక అడ్వెంచర్. పెట్టుబడి లాజరస్‌ది. ఇందులో మనకొచ్చే నష్టం ఏమీ వుండదు. ఒకవేళ లాజరస్ మాటలే నిజమయి బంగారం గనక దొరికితే ఏం చేయాలన్నది అప్పుడు ఆలోచిద్దాం" అన్నాడు ప్రతాప్

అశోక్ ఆ మాటకు అంగీకరిస్తూ. "ఆల్‌రైట్! రేపే మనం లాజరస్ ఇంటికి వెళదాం" అన్నాడు.

2

మర్నాడు అశోక్ ప్రతాప్‌లు కారులో లాజరస్ బంగళా చేరుకున్నారు. చూసేందుకు పురాతనమయిన భవంతిలా వున్నప్పటికీ బలమయిన కోట మాదిరిగా వుందది.

అశోక్ ప్రతాప్‌లను సాదరంగా లోనికి ఆహ్వానించాడు లాజరస్. అంత విశాలమయిన భవంతిలో వుండేది లాజరస్ ఒక్కడే అని తెలిసి ఆశ్చర్యపోయారు వారిద్దరూ.

భవనంలోపలి తీరు గమనిస్తూ "బాస్! ఇదంతా చూస్తుంటే తెలుగు సినిమాల్లోని విలన్ స్థావరం గుర్తుకు రావడంలేదూ" అన్నాడు ప్రతాప్ నెమ్మదిగా.

అశోక్ అతణ్ణి గదమాయిస్తూ "ఈ రోజుల్లో పెద్దమనుషుల యిళ్ళన్నీ ఇలాగే వుంటున్నాయి. తెలీకపోతే తెలియనట్టు నోరు మూసుకో" అన్నాడు. అంతే! ప్రతాప్ మరి నోరెత్తలేదిక.

లాజరస్ వారిని ఓ విశాలమయిన గదిలోనికి తీసుకువెళ్ళాడు. అది చాలా అందంగా అలంకరించబడి వుంది.

"ఇది కేవలం ముఖ్యులయిన అతిథులకోసం ఏర్పాటు చేయబడింది. దీనిని ప్రస్తుతం మీకు అలాట్‌చేసాం. కొద్దిసేపు విశ్రాంతి తీసుకోండి. నేను ఇప్పుడే వస్తాను" అని చెప్పి వెళ్ళిపోయాడు లాజరస్.

లాజరస్ ఓ అరగంటలో తిరిగొచ్చాడు. అతడి చేతిలో కొన్ని కాగితాల కట్టలున్నాయి. వాటిని గది మధ్యలోవున్న పెద్ద టేబిలుమీద పరిచాడు. అవి సముద్రంలో మునిగిన 'సాగరసుందరి'కి సంబంధించి అనేక విధాలయిన వివరాలను తెలిపే ప్లానులు.

బంగారం సాగరసుందరిలో ఏ అంతస్తులో ఎక్కడ దాచబడిందీ, అక్కడికి ఎలా వెళ్ళగలిగేదీ, సాగరసుందరి

ప్రస్తుతం సముద్రంలో యెక్కడ ఏ పరిస్థితిలో వున్నదీ అన్నీ వివరంగా కళ్ళకు కట్టినట్టున్నా యందులో.

అవన్నీ చూసి, లాజరస్ చెప్పినదంతా విన్నాక, అతడు సాగరసుందరి విషయంలో యెన్నాళ్ళుగా యెంతగా శ్రమ పడిందీ అర్థమయింది వారికి.

ఇంతలో వారిని విష్‌చేస్తూ లోనికి వచ్చిందొక యువతి. ఇరవై ఏళ్ళ వయసులో అపరంజి బొమ్మలా వుంది. లాజరస్ ఆమెను అశోక్ ప్రతాప్‌లకు పరిచయం చేస్తూ.

"నా సెక్రటరీ రీటా! మన యూనిట్‌లోని నాల్గవ మెంబరు" అన్నాడు.

రీటా వారితోబాటు ఆ చర్చలో పాల్గొంది. లాజరస్ అశోక్‌ని ప్రశ్నిస్తూ "మిష్టర్ అశోక్! నాకూ రీటాకీ మీరు డైవింగ్‌లో శిక్షణ యివ్వాల్సి వుంటుంది. అందుకు ఎంత సమయం పడుతుంది" అని అడిగాడు.

"పెద్దగా టైం పట్టదు. పట్టుదల వుంటే ఓ వారం పది రోజులు. ప్రస్తుతం మనం నిర్వహించదోతున్న పనికి ఆ మాత్రం శిక్షణ చాలు. ఎటొచ్చీ దీనికి కావలసిందల్లా గుండెధైర్యం" అన్నాడు అశోక్.

"సో! రేపు వుదయంనుండే మనం ఆ పనిలో నిమగ్నులం కావాలి. రీటా ఈ ఆపరేషన్ పూర్తయ్యేంతవరకూ రాత్రింబవళ్ళు ఇక మనతోనే వుంటుంది. ఆమెకు మీ గది ప్రక్కనే మరో గది సిద్ధం చేయించాను" అని చెప్పి తన గదికి వెళ్ళిపోయాడు లాజరస్.

రీటా కూడా అశోక్ ప్రతాప్‌లకు గుడ్‌బై చెప్పి వెళ్ళి పోయింది తన గదికి.

పదిరోజుల్లో లాజరస్ రీటాల డైవింగ్ శిక్షణ పూర్తయింది. అశోక్ రీటాలు ఆ సమయంలో బాగా చేరు

వయ్యారు కూడా.

లాజరస్ "బ్లూడైమండ్" పేరుగల విహార నౌకను అద్దెకు తీసుకొని తమ పనికి సరిపడేటట్టుగా దానికి కొన్ని మార్పులూ చేర్పులూ చేయించాడు. బ్లూడైమండ్‌లో సుమారు పదిహేనుమంది దాదాపు మూడునెలల వరకూ తీరంతో యెటువంటి సంబంధాలూ లేకుండా విహారయాత్ర చేసేందుకు అన్ని సౌకర్యాలూ వున్నాయి.

ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. తెల్లవారితే ఇక ప్రయాణమనగా ఆ రాత్రికి లాజరస్ ఓ అరవై ఏళ్ళ వృద్ధుణ్ణి వెంటబెట్టుకొచ్చాడు.

ఆ ముసలాణ్ణి మిగిలిన బృందం సభ్యులకు పరిచయం చేస్తూ "ఇతని పేరు ఇస్మాయిల్. బ్లూడైమండ్‌ను నడిపేందుకు మనకో మనిషి కావాలికదా. ఆ తరహా ఓడల్ని నడపడంలో ఇస్మాయిల్ తిరుగులేని మనిషి. ఇంజన్ నుండి వైర్‌లెస్ సెట్ వరకూ అన్ని మరమ్మత్తులూ తెలుసు. చూసేందుకు ముసలివాడిలా కనిపిస్తున్నా మంచి చలాకీ మనిషి. అన్నిటినీ మించి ఇతడివలన మనకు మన కార్యక్రమంలో ఏ ఇబ్బందీ వుండదు. ఎందుకంటే ఇతనికి బ్రహ్మచెముడు. తన పనేదో తనది" అన్నాడు నవ్వుతూ.

ఇస్మాయిల్ వారందరికేసీ చూసి పలకరింపుగా ఓ వెర్రి నవ్వు నవ్వాడు. అంతకు మించి అతడెవరితోనూ ప్రయత్నించి మాటయినా పలకలేదు.

ఆ రాత్రికి అంతా ఎవరి గదుల్లో వారు విశ్రమించి తెల్లవారక ముందే రేవుచేరి "బ్లూడైమండ్"లో ప్రవేశించారు. కొద్దికొద్దిగా వెలుగురేఖలు ప్రసరిస్తున్నవేళ సముద్రజలాలను చీల్చుకుంటూ ముందుకు సాగింది—బ్లూడైమండ్.

3

లాజరస్, ప్రతాప్‌లు చదరంగంలో పడ్డారు వారిద్దరికీ ఆ ఆటంటే ప్రాణంలా వుంది. ఏకాగ్రతలో మునిగి బల్లకు అతుక్కుపోయారు. మిగిలింది అశోక్ రీటాలు. ఇస్మాయిల్ కనీసం తిండికూడా రాకుండా తన పనిలో వుండిపోయేవాడు.

అశోక్ రీటాలు డెక్‌మీద ప్రక్క-ప్రక్కన చెరో కుర్చీలో కూర్చొని గంటలతరబడి బాతాఖానీ కొట్టేవారు. ఆ సమయంలో రీటా ఎంత జాగ్రత్తగా మాటాడినా లాజరస్‌కు సంబంధించి కొన్ని నిజాలు బయటపడ్డాయి. వాటి ఆధారంగా అశోక్ ఆమెమీద వత్తిడి తెచ్చేసరికి భయపడుతూనే అంతా చెప్పేసింది.

లాజరస్‌కు ఎన్నో దోపిడీ, స్మగ్లింగు ముఠాలతో సంబంధం వుందన్న విషయం అతణ్ణి యెంతగానో ఆశ్చర్యపరచింది. లాజరస్ వ్యవహార సరళి గురించి చెబుతూ:

“బంగారం పైకి వచ్చేంతవరకే మీరు ప్రాణాలతో వుండేది, ఆనక మీ శవాలు సముద్రంలో తేలక తప్పదు” అంది రీటా.

ఆ మాట వింటూనే మతిపోయినట్టయింది అశోక్‌కి. ఎంతో పెద్దమనిషిలా అగుపించే లాజరస్ అంతటి దారుణ వ్యక్తా? ఇటువంటి మనిషి దగ్గర రీటాలాంటి నాగరిక సుకుమార యువతి ఎలా వుండగలుగుతోంది. ఆ మాటే అశోక్ అంటే రీటా బాధగా నవ్వి:

“ఏంచెయ్యను అశోక్! మొదట్లో ఇతడిని పెద్దమనిషిగా భావించి వుద్యోగంలో చేరాను. తీరా తెలిశాక తప్పించుకు

పోవాలని ప్రయత్నంచేశాను. "నా గుట్టుమట్టులన్నీ తెలుసు కున్న నిన్ను పైకి ఎలా పోనిస్తాను" అన్నాడు లాజరస్. ఒకవేళ అదేగనక జరిగితే మిగిలేది నీ శవమే అనికూడా హెచ్చరించాడు. గత్యంతరం లేని పరిస్థితుల్లో వుండక తప్పలేదు" అంది.

"మరిప్పుడు ఈ గండం గడిచేదెలా?" అశోక్ అడి గాడు సాలోచనగా.

జవాబుగా నవ్వింది రీటా "ఇందులో ఆందోళన పడ వలసించేం లేదు. అంతగా ముంచుకొచ్చినా మీరిద్దరు అత నొక్కడు. ఏది ఏమయినా బంగారం బయటపడనంత వరకూ లాజరస్ నయితం బయటపడడు. తర్వాత ఏం జరి గినా మిమ్మల్ని హెచ్చరించేందుకు మీ పక్షాన నేనున్నాను" అంది.

ఆ మాటకు వెయ్యి ఏనుగుల బలం తోడుకాగా అశోక్ సంతోషం పట్టలేక రీటాను రెండుచేతులా పట్టి పైకెత్తే శాడు.

"ఏయ్! ఏమిటిది. లాజరస్ మనల్ని చూస్తే కొంప మునుగుతుంది" అంది రీటా కంగారుగా. అశోక్ ఆమెను చటుక్కున దించేశాడు బుద్ధిమంతుడిలా.

సుమారు రెండు రోజుల్లో సాగరసుందరి నీట మునిగి వున్న ప్రాంతాన్ని చేరింది బ్లూడైమండ్. అందరూ డెక్ పైభాగాన్ని చేరారు.

లాజరస్ మాటాడుతూ "ఈ ప్రాంతంలోనే సాగర సుందరి సముద్ర గర్భంలో దాగివుంది" అంటూ కాగితా లను నిశితంగా పరిశీలించి తృప్తిగా తలాడించాడు.

4

మరుసటిరోజు వుదయం తొమ్మిది గంటలకు అంతా సిద్ధమయ్యారు. డ్రైవింగ్ సూట్లూ ఆక్సిజన్ సిలిండర్లూ ధరించి వున్నారు.

యారోగన్స్, టార్చిలైట్లూ చేతబట్టి సముద్రంలో ప్రవేశించారు. ఇస్మాయిల్ ఓడలో వుండిపోయాడు లోపల మరింత ప్రశాంతంగా ఎంతో సుందరంగా కనిపించింది సముద్రం. వారు ఏనాడూ చూసివుండని సముద్రప్రాణులు కొత్తగా తమ మధ్య చేరిన ఈ ప్రాణుల్ని చూసి, భయంతో పారిపోసాగాయి.

ముందు అశోక్, చివర ప్రతాప్‌లు వుండగా అశోక్ వెనక రీటా, ఆ వెనక లాజరస్ వుండి ముందుకు సాగుతోంది ఆ బృందం. సముద్ర గర్భంలో అలా ఓ అరగంట తిరిగేసరికి ఒకచోట వారికి ఓ చిన్న కొండలా దర్శనమిచ్చింది సాగరసుందరి.

సంవత్సరాల తరబడి సముద్రపు నీటిలో పడివున్న కారణంగా షిప్ మొత్తం తుప్పుపట్టి వుంది. ఎక్కడా పెయింటనే మాటే లేకుండా శిథిలావస్థలో వున్న పురాతనమయిన కోటలా వుంది.

అశోక్ బృందం సాగరసుందరిని ఒకమారు ప్రదక్షిణం చేశారు. షిప్ మొత్తం మూడంతస్తులు. వాటిలోకి వెళ్ళేందుకు మూడూ నాలుగు ద్వారా లున్నాయి. అవి అన్నీ గట్టిగా బిగించి వున్నాయి. తలుపుల్ని లోపలనుండీ పైనుండీ కూడా వేయొచ్చు తీయొచ్చు. సంవత్సరాలుగా వుప్పునీటిలో మునిగివున్నకారణంగా తలుపులకు వేసిన గెడలు అంత సులభంగా తిరిగేట్టు లేవు.

రెండో అంతస్థు ప్రవేశద్వారాన్ని తెరిచేందుకు మగ

వాళ్ళు ముగ్గురూ అక్కడ చానితో కుస్తీలు పట్టాల్సి వచ్చింది. చివరకు ఏదోలా ద్వారాన్ని తెరవగలిగారు. లోపల గాఢాంధకారం. అందులో వున్న నీరుగూడా ఆదో రకం భరించరాని దుర్గంధంతో నిండివుంది.

టార్చిలైట్ల సాయంతో నలుగురూ పరసగా లోనికి ప్రవేశించారు. గదులన్నీ వరుసగా వున్నాయి. తలుపులు తుప్పుపట్టి చెదలు పట్టినట్టు వున్నాయి. ఆ కారణంగా వాటి మీద ఏ నంబరూ కనబడడంలేదు. రెండో అంతస్థులో సుమారు రెండువందల యాభై గదులవరకూ వున్నాయి. నెంబరులేకుండా దాదాపు పది పదిహేను వరుసల్లో వున్న ఆ గదుల్లో తమ కవసరమయిన గది ఏదో యెలా కని పెట్టడం. అదీగాక ప్రతి తలుపూ బలప్రయోగంతోనే తెర వాల్సి వస్తోంది.

ఏ గది తలుపులు తెరిచినా శిథిలావస్థలో వున్న అస్థి పంజరాలే దర్శనమిస్తున్నాయి. హృదయ విదారకమయిన ఆ దృశ్యాలు మానవత్వమున్న ప్రతి మనిషినీ కదిలించక మానవు.

ఆవేళకు ఓ ముప్పై గదులవరకూ రాలించారు. బంగా రం జాడలేదు. అప్పటికి నలుగురూ బాగా అలసిపోయారు. ఇక అంతటితో ఆ వేళకు అన్వేషణ చాలించి వెనక్కు తిరిగారు. ఏ ప్రమాదమూ జరక్కుండా బ్లూడైమండ్ లోనికి చేరుకోగలిగారు.

5

మరుసటిరోజు తిరిగి యథాప్రకారంగా నలుగురూ సాగరసుందరిలో ప్రవేశించారు. ఒక్కొక్క గదీ గాలిస్తు న్నారు వరుసగా. వెతికేందుకు ఇంకా చాలా గదులున్నప్ప టికీ క్రమేపీ నిరుత్సాహపడిపోతున్నాడు లాజరస్. అప్ప

టికి పట్టుదలగా ఓ యాభై గదులు వెతికారు. ఫలితం శూన్యం.

ఆ వేళకు ఇక ఆఖరుగా ఒక గదిని గాలించి నిరాశతో వెనుతిరిగి ద్వారం దరిదాపులకు వచ్చారు. ద్వారానికి అడ్డంగా నేలమీద సుమారు ఆరడుగుల పొడవున్న సర్పాలు రెండు హాయిగా పవళిస్తూ అగుపించాయి. వాటిని చూస్తూనే గతుక్కుమన్నారంతా. అవి—కాస్ట్రో స్నేక్స్!

వాటి రంగు దాదాపు సముద్రపు ఇసుక మాదిరిగా వుంటుంది. అక్కడక్కడా ఆకుపచ్చ రంగులో కందిగింజ లంతేసి మచ్చలు వున్నాయి. కాస్ట్రోలు చాలా భయంకర మయిన సముద్రపు విషసర్పాలు. నేలమీద నివసించే ప్రాణాంతక విషసర్పం "కింగ్‌కోబ్రా" కంటే పదిరెట్లు శక్తివంతమయినవి. కోపం వచ్చిందంటే యెటువంటి ప్రాణినయినా వెన్నంటి మరీ చంపుతాయి. వాటి కాటు పడిందంటే కాలం చెల్లిందన్న మాటే!

ఆ నలుగురు వాటినే చూస్తూ అచేతనంగా నిలబడి పోయారు. తమ డైవింగ్ సూట్‌లు వాటి కోరల ధాటికి తట్టుకోలేవు. వాటంతట అవి కదులుతాయేమో నని ఆశతో యెదురుచూస్తున్నారు వారంతా. సర్పాలకు కోపం తెప్పించే సాహసం చేయకూడదన్నదే వారి ధ్యేయం.

కానీ అదేం అంత సులభంగా సాధ్యపడే విషయంలా అగుపించడంలేదు. అరగంట గడిచింది. కాస్ట్రోలు బ్రతి కున్నాయో చచ్చాయో తెలియడంలేదు. మరో అరగంట గడిచింది. సర్పాలలో చలనం లేదు. వారిలో ఓపిక పూర్తిగా నశించిపోయింది.

అశోక్ ప్రతాప్‌లు మొహాలు చూసుకుంటూ జాగ్రత్త అన్నట్టుగా కళ్ళతోనే సైగలు చేసుకున్నారు. యారోగన్స్

నెమ్మదిగా పొజిషన్‌లోకి తెచ్చుకున్నారు. వూపిరి బిగబట్టి ఒకేసారి యారోలను రిలీజ్ చేసారిద్దరూ.

నీటిలో మహావేగంతో దూసుకువస్తున్న యారోల అల జడిని కనిపెట్టి కాస్త్రోలు మెరుపు వేగంతో ప్రక్కకు తప్పుకోగా అశోక్ ప్రతాప్‌లు ప్రయోగించిన బాణాలు రెండూ నిష్ఫలమయ్యాయి. సర్పాలు క్రోధంతో మండిపోతూ తమమీదకు బాణాలను ప్రయోగించిన అశోక్ ప్రతాప్‌లవేపు వేగంగా దూసుకురాసాగాయి. రానున్న ప్రమాదాన్ని గమనించి గన్స్‌లో వున్న మొత్తం యారోలను చకచకా వాటి మీద ప్రయోగించారు అశోక్ ప్రతాప్‌లు.

అశోక్ ప్రయోగించిన యారోలు అతనిమీదకు వస్తున్న సర్పాన్ని వరుసగా చీల్చుకుపోగా అది నిర్జీవమై మధ్యలోనే రాలిపోయింది. ప్రతాప్‌మీదకు దూసుకు వస్తున్న సర్పం మాత్రం అతి లాఘవంగా అతడు విడిచిన యారోలను తప్పించుకొని ప్రతాప్‌మీదకు దుమికింది.

ప్రతాప్ ఈ పరిణామానికి తబ్బిబ్బవుతూ కాస్త్రో బారిన పడుతున్న తరుణంలో అశోక్ ఏమాత్రం తాత్సారం లేకుండా దానిమీదకు మెరుపుదాడి చేశాడు. అశోక్ నేర్పుగా సర్పం తల కిందిభాగాన్ని దొరకబుచ్చుకొని చాకుతో ఒకే వేటుకు దానిని రెండు ముక్కలు చేసేశాడు. అందరూ తేలిగ్గా వూపిరి పీల్చుకొని అక్కడనుండి తొందరగా బయటపడ్డారు.

మరుసటిరోజుగూడా మరో నలభై రూములవరకూ గాలించి అప్పటికిక చాలించి ఓడలోకి తిరిగి వచ్చేశారు. సగంవరకూ గదులు వెతికేసారు అప్పటికి. ఇంకా సగం మిగిలి వున్నాయి. లాజరస్ చాలా చిరాగ్గా వుంటున్నాడు. రీటా మాటిమాటికీ అతడికి ధైర్యం చెప్పాల్సి వస్తోంది.

6

నాలుగవరోజు యథావిధిగా రంగంలోకి దిగారంతా. అప్పటికి ఓ పదిగదులు వెదకి తరువాత గదిలో ప్రవేశిం చారు. అస్థిపంజరాలు చెత్తాచెదరదాం అంతా మామూలే! కానీ గది మూలగా తుప్పుపట్టివున్న పెట్టె ఒకటి వుంది. పెట్టెమీద ఫైర్ అనే అక్షరాలు గల ఇత్తడి లేబులొకటి వుంది. దానికి తాళం సయితం లేదు.

అశోక్ పెట్టె మూతను పైకెత్తాడు. అందులో వున్నది వట్టి ఇసుక. అగ్నిప్రమాదం ఏదయినా సంభవించినపుడు వాడేందుకు ఈ ఇసుకను ఇక్కడ వుంచారన్న మాట. బాగానే వుంది. కానీ ఏ గదిలోనూ లేని ఫైర్‌బాక్సు ఇక్క డెందుకుంది?

అంతేకాదు! అస్థిపంజరాలు ఆ పెట్టెకు చేరువలోనే పడి వున్నాయి. అవి వున్న తీరునుబట్టి బ్రతికుండగా ఆ వ్యక్తులు ఆఖరి నిముషంలో పెట్టెను చేరేందుకు తమలో తాము కలహించినట్టుగా కనిపిస్తోంది. దేనికోసం వారలా పోట్లాటకు దిగారు?

బహుశా, సాగరసుందరి సముద్రంలో మునిగిపోతూ వుండగా యెవరికి వారు ఈ పెట్టెతోబాటు పైకిపోయే ప్రయత్నం చేసివుంటారు. అదే నిజమయితే ఈ పెట్టెలో ఏదో విలువైనదే వుండివుండాలి!

అశోక్ వెంటనే పెట్టెలోవున్న ఇసుకలో చేయిపెట్టి గెలికాడు. గట్టిగా తగిలిందేదో. అశోక్ చర్యల్ని ఆశ్చ ర్యంగా గమనిస్తున్నారంతా. లాజరస్ చిరాగ్గా "అది వట్టి ఫైర్‌బాక్స్. అందులో వున్నది ఇసుక. అనవసరంగా టైమ్ వేస్ట్ చేయడం దేనికి? మరో గదిలోకి పోదాం రండి!" అంటున్నాడు.

అశోక్ అదేమీ పట్టించుకోకుండా ఇసుకను పైకి తోసే సాడు. పెట్టెలో నాలుగయిదు అంగుళాలకు పైనమాత్రమే వుంది ఇసుక. దాని కింద వరుసగా పేర్చబడి వున్నాయి పిమ్మెంటు ఇటుకలు. వుసూరుమన్నాడు అశోక్. అయినా అంతలోనే—పిమ్మెంటు ఇటుకల్ని యింత భద్రంగా ఎందుకు దాస్తారు? అనుకున్నాడు అదీగాక, ఆ ఇటుక చాలా బరువుంది. వట్టి పిమ్మెంటు ఇసుక యింత బరువు వుండడం అసాధ్యం!

అశోక్ వెంటనే చాకుతో ఆ ఇటుకను పొడిచాడు గట్టిగా. పిమ్మెంటు పెచ్చు రెండు మూడంగుళాల మేర వూడివచ్చింది. లోపల తళతళలాడుతూ దర్శనమిచ్చింది బంగారం. అశోక్ గబగబా మొత్తం పిమ్మెంటు పొరను వూడదీసేసాడు. ఆనందంతో కెవ్వున అరిచారంతా. ఎవ రికి వారు తలో ఇటుకతీసి చాకులతో పొడిచిచూసారు. ఆ పెట్టెలో వున్న మొత్తం ఇటుకలన్నీ బంగారంతో చేసి నవే. పైనమాత్రం ఓ అంగుళం దళసరిలో పిమ్మెంటు పూసారు. ఎలాగయితేనేం తమ అన్వేషణ ఫలించింది. లాజరస్ ఆనందం చెప్పనలవికాదు.

పెట్టెను చెరొకప్రక్కా పట్టుకున్నారు అశోక్ ప్రతాప్‌లు. నీటిలో వున్న కారణంగా తేలిగ్గా వుంది అదే పైనయితే నలుగురున్నా చాలరు. పెట్టెను మోస్తూ అశోక్ ప్రతాప్‌లు కొంచెం వెనకబడగా, లాజరస్ రీటాలు షిప్‌దాటి ముందుగా బయటకు వచ్చేశారు.

ఇంతలో వారికి యెదురుగా శరవేగంతో దూసుకు వస్తున్న సొరచేపల గుంపు తారసపడింది. సొరచేపలు దాదాపు పాతికవరకూ వున్నాయి. వాటిని చూస్తూనే పెద్దగా అరుస్తూ వెనక్కి మళ్ళాడు లాజరస్. వెనకగా వస్తూవున్న

రీటా సొరచేపల్ని అప్పటికింకా గుర్తించలేదు. తనను దాదాపు ప్రక్కకు తోసేస్తూ ఆదరాబాదరాగా సాగరసుందరి వేపుకు దూసుకుపోతూన్న లాజరస్ చర్యను అర్థం చేసుకోలేక కొద్దిసేపు తికమకపడింది రీటా.

ఆ సమయానికి తనకు బాగా చేరువయిన సొరచేపల గుంపు కనబడిందామెకు. లాజరస్ కనీసం తనకు సరయిన హెచ్చరిక కూడా యివ్వకుండా తనదారి తాను చూసుకున్నాడని గ్రహించి. రీటా హృదయం బాధతో మండిపోయింది.

సాగరసుందరి రెండవ అంతస్తు ప్రవేశ ద్వారాన్ని చేరాడు లాజరస్. అశోక్ ప్రతాప్‌లు అప్పుడే సరిగ్గా ద్వారాన్ని దాటబోతున్నారు. లాజరస్ వారిని అక్కడే అడ్డగిస్తూ సొరచేపల సంగతి చెప్పి, తాను లోపలికి వెళుతూ ద్వారాన్ని మూసేందుకు సిద్ధమయ్యాడు.

అశోక్ పెట్టెను కిందకు దించి "ఇంతకూ రీటా ఏది?" అని ప్రశ్నించాడు. అప్పుడు వెనక్కి తిరిగిచూశాడు లాజరస్. రీటా జాడలేదు. పరిస్థితిని అర్థం చేసుకోగలిగాడు అశోక్. ఏమాత్రం ఆలస్యం చేసినా రీటా తనకు దక్కకపోవచ్చు. శరవేగంతో ముందుకు దూసుకుపోయాడు అశోక్. అతణ్ణి అనుసరించాడు ప్రతాప్.

సొరచేపల బారినుండి తనను కాపాడుకునే ప్రయత్నంలో శక్తికొద్ది వేగంగా ఈదుతోంది రీటా. రీటా ఎంతగా శ్రమపడినా ఆమెకూ సొరచేపలకు మధ్యదూరం బాగా తగ్గి అవి దాదాపు ఆమెను సమీపించాయి. గుంపులో అన్నిటికంటే ముందున్న సొరచేప రీటాను కబళించేందుకు సిద్ధపడుతూ పర్వత గుహలాంటి తన నోటిని తెరచి ముందుకు దూకింది.

ఒక్క క్షణం ఆలస్యం జరిగినా అది రీటాను మింగడం

ఖాయం. ఆ స్థితిలో ఇక పరుగెత్తి ప్రయోజనం లేదని గ్రహించింది రీటా. చటుక్కున వెనుతిరిగి సొరచేప నోటి లోనికి యారోగన్ పేల్చింది. అంతే! సొరచేప గిరికీలు కొడుతూ నీటి అడుక్కి జారిపోయింది.

రీటామీదకు వరుసగా దూసుకువచ్చిన మరో నాలుగు సొరచేపలకూ అదేగతి పట్టింది. ఆ ప్రాంతమంతా సొర చేపల రక్తంతో ఎర్రగా మారింది. యారోగన్ ఖాళీ అయింది. మిగిలిన సొరచేపలు రీటాను చుట్టుముట్టే ప్రయత్నంలో ముందుకు రాసాగాయి.

పాకెట్‌లోనుండి చాకును బయటకు లాగింది రీటా. తన చావు దాదాపు ఖాయం. అయినా ఓపిక వున్నంతవరకూ వీలయినన్ని సొరచేపల్ని చంపి తను చావాలని నిశ్చయించు కుంది రీటా.

ఒకేసారి కుడిఎడమలుగా సొరచేపలు రెండు రీటా మీదకు వచ్చేశాయి. రీటా తెలివిగా రెండడుగులు నీటి అడుక్కు జారి చాకుతో ఒక సొరచేప పొట్టను చీల్చింది. ఇంతలో రెండవది రీటాను వెనక నుండి అందుకో బోయింది.

సరిగ్గా అదే సమయంలో ఒక యారో దూసుకువచ్చి ఆ సొరచేప శరీరంలో నుండి అవతలికి దూసుకు పోయింది. సొరచేప నీటి అడుక్కి పోయింది. యారో వచ్చిన దిశగా ఆశ్చర్యంతో చూసింది రీటా. భయంలేదన్నట్టు చేతిని వూపుతూ ముందుకు వేగంగా ఈదుకు వస్తున్నాడు అశోక్. అతని చేతిలో యారోగన్, చాకూ సిద్ధంగా వున్నాయి.

రీటా ఆనందానికి అవధుల్లేకపోయాయి. రెట్టించిన వుత్సాహంతో తెగించి సొరచేపల మీదకు తనే ఎదురుదాడి ప్రారంభించింది. అశోక్ యారోగన్ మరికొన్ని సొర

చేపల్ని యమపురికి పంపి ఖాళీ అయ్యింది. ఇంతలో వారికి అందగా వచ్చాడు ప్రతాప్

సొరచేపలు అన్నీ చావగా ఇంచుమించు ఆరేడు మిగిలి వున్నాయి. అశోక్ బృందం ఇప్పుడు చేతిలోవున్న బాకుల తోనే వాటితో పోరాడసాగారు. ముగ్గురూ గాయపడి అలసి వున్నారు. లాజరస్ జాడలేదు అతడి వుద్దేశ్యం వారికి తెలుస్తూనే వుంది. సొరచేపలు వారిని భక్షిస్తే తనకిక బంగారంలో ఏ వాటాదారుడూ వుండడు.

సొరచేపలు సయితం పట్టరాని కోపంతో వున్నాయి. తమ గుంపు మొత్తం తమ కళ్ళముందే నాశనమయింది. చనిపోయిన సొరచేపల రక్తం ఆ ప్రాంతమంతా నిండి వాటిని మరింతగా వెర్రెక్కిస్తున్నాయి. మిగిలివున్న ఆ ఆరేడు సొరలూ పిచ్చెక్కిన మాదిరిగా వాటికి దాపులనే వున్న ప్రతాప్‌మీదకు ఒకేసారి విరుచుకుపడ్డాయి. అశోక్ రీటాలు కంగారుపడుతూ ప్రతాప్‌కు బాసటగా నిలిచేందుకు వేగంగా ఈదుకురాసాగారు.

కానీ ఈ లోపుగానే అవి ప్రతాప్‌ను తలొకటి కాళ్ళూ చేతులూ తమ నోటికి చిక్కించుకొని వడిగా ఆ ప్రదేశాన్ని వీడిపోయాయి. వూహించని ఈ హఠాత్సంఘటనకు అశోక్ రీటాలు ఒక్కసారిగా దిగ్భ్రాంతి చెందారు. అశోక్ ఆ స్థితి నుండి వెంటనే తేరుకుంటూ సొరచేపల్ని వెంబడించాడు. అయినా ప్రయోజనం లేకపోయింది. సొరచేపలు ప్రతాప్‌తో బాటు క్షణాలమీద మాయమయ్యాయి.

7

అశోక్ మనసిప్పుడు పూర్తిగా వికలమయి వుంది. ప్రాణం కంటె మిన్నగా భావించిన ప్రతాప్ తనకిక లేడు.

లాజరస్ మాత్రం ఏ బాధా లేకుండా మస్తుగా తాగుతూ గదిలో నుండి బయటకు రావడంలేదు.

బ్లూడైమండ్ తీరంవైపు పరుగులు తీస్తూంది.

ఆ రాత్రి భోజనాలయ్యాక రీటా గదిలోకి వచ్చాడు లాజరస్. ఆమె చేతిలో ఒక టాబ్లెట్ వుంచాడు. రీటా టాబ్లెట్ వంక అనుమానంగా చూస్తూ "ఏమిటిది!" అంది.

"నిద్రమాత్ర! ఇది ఒక్కటి చాలు. ఎటువంటి మనిష యినా నాలుగయిదు గంటలపాటు నిద్రపోతాడు. నిద్రంటే మామూలు నిద్ర కాదు. కుంభకర్ణుడి నిద్రంటారే! అలా!" అన్నాడు నవ్వుతూ లాజరస్.

టాబ్లెట్‌ను తిరిగి అతడికే ఇచ్చివేస్తూ "నాకు నిద్ర బాగానే పడుతోంది. ఎటొచ్చీ ఆ బంగారం దొరికిన దగ్గ ర్నుండీ పాపం మీకే నిద్రలేదు సరిగా!" అన్నది రీటా అమాయకం నటిస్తూ. ఆ మాత్రను లాజరస్ యెవరికోస మని యిచ్చాడో ఆమెకు అర్థంకాక పోలేదు.

లాజరస్ కోపంగా "అతితెలివికి పోకు. చెప్పినట్టు చెయ్యడమే నీ పని. వాడితో నువ్వీమధ్య జరుపుతున్న వ్యవహారం నాకు తెలియదనుకోకు. వాడిప్పుడు నువ్వంటే పడి చస్తున్నాడు. అందుకే ఈ పని నీకప్పగిస్తున్నాను. నేను నీ యజమానిని. ఇన్నాళ్ళూ నా సొమ్ము తిని నాకే ఎసరు పెట్టాలని చూడకు" అన్నాడు.

రీటా వెటకారంగా నవ్వుతూ "నేను ఏదీ మరచిపోను. నిన్నగాక మొన్న ఆ సొరచేపల బారినుండి నన్ను కాపాడ డానికి మీరెంత శ్రమపడ్డారో నేనింకా మరచిపోలేదు" అంది.

"షటప్! నువ్వేం చేస్తావో నా కనవసరం. ఏదోలా ఈ మాత్రను వాడిచేత మింగించడమే నీ పని" గట్టిగా చెప్పాడు

లాజరస్.

ఆ సమయంలో అతడు చెప్పినట్టు చెయ్యకపోతే ఏదైనా అఘాయిత్యం చేస్తాడని రీటాకు తెలుసు. మారు మాటాడకుండా టాబ్లెట్ తీసుకుంది రీటా.

"గుడ్! అలా వుండాలి వెళ్ళు. చెప్పింది అక్షరాలా జరగాలి" అని వెళ్ళిపోయాడు లాజరస్ తన గదిలోకి. రీటా అశోక్ గదివేపు నడిచింది.

అలా వెళ్ళిన రీటా తిరిగి లాజరస్ గదికి వచ్చేసరికి రాత్రి పదకొండయింది. అంతవరకూ లాజరస్ తన గదిలో కాలుగాలిన పిల్లిలా పచార్లు చేస్తూనే వున్నాడు.

రీటాను చూస్తూనే "ఏమయిందంటూ" ఆత్రంగా ప్రశ్నించాడు లాజరస్. "ఏమవుతుందంటూ" సమ్మోహనంగా నవ్వింది రీటా. అప్పుడు చూసాడు లాజరస్ రీటాను సరిగ్గా.

తెల్లని మల్లెపూవులాంటి ఆమె దుస్తులు బాగా నలిగి వున్నాయి. కురులు మరింతగా చిందరవందరయ్యాయి. అలసట అదో రకమయిన తృప్తి ఆమె మొహంలో నిండుకున్నాయి.

లాజరస్ నవ్వుతూ "గుడ్! మొత్తానికి సాధించావు. నా సెక్రటరీ అనిపించుకున్నావు. పద. మనం ఇప్పుడేం చెయ్యాలో చెబుతాను" అన్నాడు.

ఇద్దరూ అశోక్ గదిలోకి నడిచారు. బెడ్ మీద మత్తుగా పడివున్నాడు అశోక్. లాజరస్ జేబులోనుండి నైలాన్ తాడు తీసి రీటా కందిస్తూ "నువ్వెళ్ళి వాడి కాళ్ళూచేతులూ కట్టెయ్! అనక వీణ్ణి సముద్రంలోకి విసిరేస్తే మిగతాపనిని సొరచేపలే పూర్తిచేస్తాయి" అన్నాడు.

రీటా మౌనంగా తలూపుతూ నైలాన్‌తాడు తీసుకుంది. మంచాన్ని సమీపిస్తూనే చటుక్కున వెనుతిరిగింది. ఇప్పుడామె చేతిలో తళతళలాడుతూ మినీ పిస్తోలొకటి దర్శనమిస్తోంది. కానీ ఎదురుగా లాజరస్ లేడు. బిత్తరపోయింది రీటా.

వెనువెంటనే ఆ గదిలో వున్న ఇనప బీరువా వెనక నుండి లాజరస్ పకపక లాడుతూ నవ్వడం వినిపించి అటు తిరిగింది రీటా. బీరువా వెనకనుండి లాజరస్ కుడిచేయీ కొద్దిగా (మొహం) భాగం మాత్రం కనిపిస్తున్నాయి. కుడి చేతిలో నిగనిగలాడుతూ నల్లని పిస్తోలు.

"నాకు తెలుసు రీటా! నువు వాడితో చేతులు కలిపి నాకే ఎసరు పెట్టబోతున్నావని. మర్యాదగా పిస్తోలు కింద పడెయ్. అశోక్! అనవసరంగా శ్రమపడి నిద్రనటించకు. ఇలా వచ్చి నీ ప్రియురాలి ప్రక్కన నిలుచో. పిచ్చివేషాలు వేసావో ముందు చచ్చేది రీటా!" అన్నాడు లాజరస్.

సందిగ్ధంలో పడింది రీటా. తాను పిస్తోలు పేల్చినా లాజరస్‌కి తగలదు. తామిద్దరం అతడి పిస్తోలునుండి తప్పించుకోలేరు.

రీటా మాటాడకుండా పిస్తోలును కింద పడేసింది. అశోక్ లేచివచ్చి రీటా పక్కన నిలుచున్నాడు. లాజరస్ బీరువా చాటునుండి బయటకు వచ్చాడు. అతడి చేతిలో వున్న పిస్తోలు అశోక్ రీటాలకు గురిపెట్టబడి ఏ క్షణంలోనైనా పేలేందుకు సిద్ధంగా వుంది.

"గుడ్! బాగుంది జంట! కొద్ది నిముషాల క్రితమే శోభనంకూడా జరిగినట్టుంది. ప్చ్! ఏం లాభం. మీ యిద్దరికీ ఒకేసారి ఈ సమయంలో నా అభినందనలు, సంతాపాలు తెలియజేస్తున్నాను. ఇక కొద్ది క్షణాల్లో మీరిద్దరూ

వచ్చి సొరచేపలకు విందు కాబోతున్నారు. ఇక నాకే సమస్యా వుండదు. మొత్తం కోట్లాది రూపాయల బంగారానికి నేనే హక్కుదారును. హహ్హాహా....'' అంటూ నవ్వసాగాడు లాజరస్ ఎడతెరపి లేకుండా.

సరిగ్గా అదే సమయానికి గదిలో ప్రవేశించిన ఇస్మాయిల్ ఆ దృశ్యాన్ని చూస్తూనే "అరే! ఏం జరుగుతోందిక్కడ" అని అరిచాడు భయంగా. లాజరస్ చటుక్కున అటుతిరిగి ఇస్మాయిల్‌ను పిస్తోలుతో కాల్చాడు. "హే! అల్లా!" అంటూ కూలిపోయాడు ఇస్మాయిల్ గుండెల్ని అరచేతులలో అదుముకుంటూ.

ఆ అవకాశాన్ని జారవిడుమకోదలచలేదు అశోక్. లాజరస్ దృష్టి ఇస్మాయిల్‌మీద వున్న ఆ కొద్దిక్షణాల్లో అశోక్ ముందుకుదూకి కింద పడివున్న రీటా మినీ పిస్తోలును చేజిక్కించుకొని అదే వూపున లాజరస్ చేతిని గురిచూసి కాల్చాడు.

కెవ్వుమన్నాడు లాజరస్. అతని చేతిలో వున్న పిస్తోలు ఎగిరి గదిమూలగా పడింది. లాజరస్ చటుక్కున గదిలో నుండి బయటకు గెంతి డెక్‌మీదకు పరుగు తీసాడు వేగంగా.

"అశోక్ వాణ్ణి విడిచిపెట్టకు. వాడేదీ చెయకముందే మనం వాణ్ణి దెబ్బతీయాలి" అంది రీటా ఆందోళనగా.

అశోక్ లాజరస్ వెళ్ళిన దిక్కుగా చేతిలో పిస్తోలుతో పరుగుతీసాడు. వీల్‌హౌస్‌ను చేరిన లాజరస్ రీటా వూహించినట్టుగానే అందులో రహస్యంగా ఏర్పాటుచేసి వుంచిన స్విచ్ నొకదానిని నొక్కేందుకు చేయి చాచాడు.

అశోక్ అతణ్ణి ఆ పనినుండి నివారించేందుకు వరుసగా

రెండుసార్లు పిస్తోలు పేల్చాడు. కానీ బులెట్స్ అతణ్ణి చేరే లోగానే లాజరస్ ఆ స్విచ్ నొక్కి నేల రాలిపోయాడు.

ప్రాణాలు పోతున్న ఆ స్థితిలో లాజరస్ వికారంగా నవ్వుతూ "అశోక్! మీరిక బ్రతికి బయటపడడం కల్ల. నేను ముందుజాగ్రత్తగా ఏర్పాటు చేసిన టైంబాంబు ఇక మూడే నిముషాల్లో పేలుతుంది" అంటూ ప్రాణాలు వదిలేసాడు.

అశోక్ ఇక అక్కడ ఏమాత్రం ఆలస్యం చేయకుండా పరుగున రీటా వున్న గదిలోకొచ్చాడు. ఇస్మాయిల్ తలను అప్పటివరకూ ఒడిలో వుంచుకున్న రీటా అతడు కళ్ళు మూయగానే కిందపెట్టి లేచిందప్పుడే.

"రీటా! హరియప్! మనం ఒక నిముషం ఆలస్యం చేస్తే ఈ ఓడ మొత్తం నాశనం అయిపోతుంది" అన్నాడు ఆందోళనగా.

రీటా మాత్రం ఆ మాటకు భయపడకుండా "ఆ టైం బాంబు ఇక పేలదు అశోక్! ఇస్మాయిల్ అనుకోనివిధంగా ఆ స్విచ్‌ను చూడడం జరిగి పరీక్షించగా బాంబు సంగతి బయటపడింది. అది ఎవరో విద్రోహులు మనకు వ్యతిరేకంగా చేసిన పనిగా భావించి అతడు దానిని వెంటనే డిస్కనెక్ట్ చేసేసాడు. ఆ సంగతి లాజరస్‌కు చెప్పేందుకే వచ్చి దుర్మరణం పాలయ్యాడు పాపం!" అంది బాధగా.

రీటా చెప్పినట్టుగానే పది పదిహేను నిముషాలు గడిచినా ఆ టైంబాంబు పేలలేదు. అశోక్ ఆ టైంబాంబును వెదికి తీసి సముద్రంలో పారేసాడు.

బ్లూడైమండ్ అశోక్ సారథ్యంలో తీరంవైపు పరుగులు తీయసాగింది. □

— చంద్రశేఖర ఆజాద్

బొగ్గు దొంగలు



బొగ్గు విభాగం మేనేజర్‌గారు ఉడికిపోయేరు.

కోపంతో పేలిపోయేరు.

ఆయన అంబాసిడర్ కారులో ఆఫీసునుండి బొగ్గు యార్డుకెళ్తుంటే త్రోవ పొడుగునా బొగ్గుమరకలు కనిపించాయి. చటుక్కున కారు ఆపించి దిగిచూస్తే, బొగ్గు

పసి వరసగా కొన్ని ఇళ్ళలోకి, మరికొన్ని కొట్లలోకి వెళ్ళినట్లు కనపడింది.

"వాట్. ఇదేదో ఛంబల్ లోయలాగుందే" అనుకున్నాడు.

కారు డోర్ తిరిగి మూసుకోవటంతో తిరిగి కారు కదిలింది. కదిలి ఓ సందు మొదట్లోకి తిరగ్గానే ఎదురొచ్చిందో లారీ కారు ఆగిపోయింది మేనేజర్ సుబ్బారావుగారు దిగేరు.

ఆ లారీ వెనకాల ఓ పదిమంది ఎక్కి అమాంతం బొగ్గు పెళ్ళల్ని క్రిందకు విసిరేస్తున్నారు ఒక్క పదినిమిషాలు లారీని నిలబెడితే మొత్తం క్లియర్ అయేటట్లుంది.

సుబ్రావ్‌గారి గుండె బద్దలయింది.

"కాచ్ దోజ్ ఫెలోస్" అరిచాడు.

డ్రైవర్ రాముడు దిగటం. పరిగెత్తటం జరిగిపోయింది మరుక్షణం అక్కడ ఎవరూ లేరు తలో దిక్కు మాయం అయ్యారు. ఆ రోడ్డుమీద రెండు గోతాలు వదిలేశారు. క్రిందపడ్డ బొగ్గంతా గోతాల్లో నింపితే రెండూ నిండేక మరికొంచెం మిగిలింది. అదంతా డిక్కీలో వేసుకొని కారు యార్డులోకి బయులుదేరింది.

రెండు గోతాల బొగ్గు కలిపి మొత్తంమీద మూడు క్వింటాళ్ళు ఉండొచ్చు. ఆ రకంగా చూస్తే రోజు మొత్తంమీద యెంతపుతుందో లెక్క కట్టేశారాయన. మొత్తం ఈ కార్యక్రమంలో ఓ ఇరవై మంది ఉంటే, వారు రోజుకు సగటున ఓ క్వింటాలు బొగ్గుతీసినా ఎనిమిది వందలు. రోజుకు ఎనిమిదివందలయితే నెలకు పాతికవేలు. ఈ సీజన్‌లో మొత్తం ఎంత తక్కువ అంచనావేసినా లక్ష రూపాయల బొగ్గు పోతుందన్న ఆలోచనవచ్చి సుబ్బారావు

గారు వణికిపోయేరు.

కారు యార్డులో ఆగింది.

బొగ్గు గుట్టలమీదకు వెళ్ళిపోయింది. సాయంకాలం సమావేశం ఏర్పాటు చేయబడింది.

"రోజుకింత బొగ్గుపోతుంది. దీనికి నివారణోపాయం ఏమిటి?" అని తన సబార్డినేట్స్ అభిప్రాయం అడిగాడు.

"పోలీస్ రిపోర్టివ్వటమే" అన్నారంతా.

బొగ్గుగనులనుండి బొగ్గు వస్తుంది. రైల్వే వ్యాగన్‌లలో యార్డు చేరేటప్పటికే మూడు టన్నులకు పైబడి తగ్గుతుంది. మరి గనుల్లో లోడింగ్ పాయింట్‌వద్ద తగ్గుతుందో త్రోవ పొడుగునా ఎవడికందిన మేరకు వాళ్ళు వ్యాగన్ నుండి తీసుకుపోతారో, ఎవరి వాటాలు ఎంతెంతుంటాయో గాని ఒక్కోసారి యార్డుకు బొగ్గు చేరేటప్పటికి మూడు నుండి ఆరుటన్నులదాకా తగ్గుతుంటుంది.

"ఆ లాస్‌కాక ఇదొకటా" అని బాధపడ్డారు సుబ్బారావు తిరిగి.

"సరే. ఈ బొగ్గంతా పూర్తిగా మనదికాదు. రిటైల్‌గా మనం అమ్ముతున్న లారీల్లో పోయేదే మనది. అట్లా చూసినా రోజుకు ఓ టన్నుకుపైగా నష్టం వస్తోంది. ఇక్కడ సబ్ ఇన్‌స్పెక్టర్ నా మిత్రుడే. ఈ రోజే చెబుతాను. రేపు మఫ్టీలో వుండి నలుగుర్ని లోపలకు నెట్టేస్తే అదే ఆగిపోతుంది" అన్నారు సుబ్బారావుగారే తిరిగి.

"అదే బాగుంటుంది. అలాగే చెయ్యండి" అందరూ అన్నారు. అంతా బయటకెళ్ళిపోయాక యార్డు ఇన్‌ఛార్జి "మనవాళ్ళంతా ఓవర్‌టైమ్ ఎలవెన్స్ కావాలంటున్నారు" అన్నాడు.

"అదెలా కుదురుతుంది."

"ఎడిషినల్‌గా పనిచేస్తున్నాడగా."

"నో....నో....రూల్స్ ఒప్పుకోవు" అంటూ లేచాడు.

2

కారులో పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళాడు. యస్.ఐ. మిత్రుడితో కొంచెంసేపు పిచ్చాపాటీ మాట్లాడాక, ఆయన తెప్పించిన టీ త్రాగి, సిగరెట్ వెలిగించాడు.

"అదేం బ్రదర్. ఈ ఊర్లో ఇంత దారుణంగా వుంది. ఈ బొగ్గు తీసుకెళ్ళేవారిని కొంచెం అదుపు చెయ్యాలి" అన్నాడు సుబ్బారావు.

"ఓ....అదా... ఓ.కె....ఓ కె" అన్నాడాయన.

వారంరోజులు గడిచాయి.

కారులో యార్డువేపు వెళుతున్నారు మేనేజర్ సుబ్బారావు తెల్లకారు చూడగానే ఒక్కసారే మాయం అయ్యారు జనమంతా. ఇంకా కొంచెం ముందుకు వెళితే, ఓ రిక్షాలో నాలుగు బస్తాలు వెళుతున్నాయి. కారు ఆపి ఎంక్వైరిచేస్తే, ఆ తీసుకొచ్చినాయన పారిపోయేడు.

సుబ్బారావుగారి కడుపు రగిలిపోయింది.

"పోలీస్‌స్టేషన్‌కు పోనీ" అన్నాడు.

స్టేషన్ దగ్గర కారాగింది.

ఉద్రేకంగా లోపలకు దూసుకెళ్ళాడు.

అక్కడ హెడ్ కాన్‌స్టేబుల్ వున్నాడు.

"ఏమయ్యా వారం రోజులక్రితం చెప్పాం రోజుకు టన్నుకుపైగా బొగ్గు పోతుందని. ఇంత పబ్లిగ్గా వాళ్ళు దోచుకుంటుంటే మీరు ఒకరినన్నా అరెస్టుచేశారా? గవర్నమెంటు ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆ మాత్రం రెస్పాన్సిబిలిటీ వుండొద్దా?" అనరిచేడు.

"మెల్లగా మాట్లాడు" అన్నాడు హెడ్ కాన్‌స్టేబుల్.

ఆయన నల్లగా వున్నాడు. శరీరం మొద్దుగా వుంది. ఆ శరీరంలో దబ్బనం గుచ్చితే వంకరలు తిరిగిపోవాల్సిందే.

"మెల్లిగానే మాట్లాడుతున్నాం. ఐ వాంట్ యాక్షన్. పర్ డే టన్స్ ఆఫ్ కోల్ పోతుంటే, యూజ్ బ్రాంచ్ మేనేజర్ ఐ హావ్ టు టాక్ లైక్ దిస్. వీక్ డేస్ క్రితం రిపోర్టు చేసినా నో యాక్షన్ ఫ్రం యువర్ సైడ్. టీవాకెన్ ఐ థింక్?" అన్నారు సుబ్బారావు కొంచెం మెల్లగా.

"రిపోర్టు రాసివ్వండి. ఆలోచిస్తాం. అంతేగాని నోటితో చెబితే సరిపోదు. మాకూ కొన్ని రూల్సుంటాయి."

"వేరీజ్ రవి. యస్.ఐ. రవి. ఐ వాంట్ టు టాక్ విత్ హిమ్"

"శ్రీశైలం వెళ్ళారు."

"ఎప్పుడొస్తారు."

"అది మనకు తెలియదు."

"ఆర్ యూ జోకింగ్ విత్ మీ."

"మీతో నాకు జోకులేటండి రవిగారు శ్రీశైలం ట్రాన్స్ఫర్ అయ్యాడు. ఆయనెప్పుడొస్తాడంటే నేనేం చెప్పను."

"ఓ.... ఐసీ" అన్నాడు సుబ్బారావు. "దెన్ నవ్ ఇట్సెల్ఫ్.... ఈ క్షణమే రిపోర్టిస్తాను"అంటూ చేతిలో వున్న వి.ఐ.పి. బ్యాగ్‌నుండి ఆఫీస్ లెటర్ హెడ్ అందుకొని కంప్లయింటు రాసిచ్చాడు.

"సర్లెండి" అన్నాడు హెడ్ కానిస్టేబుల్ 'ఇంక మీరు వెళ్ళవచ్చు' అన్నట్లు సూచిస్తూ.

సుబ్బారావుగారు సీరియస్‌గా నడిచొచ్చి "కలెక్టరాఫీసుకు పోనీ" అంటూ పెద్దగా అరిచాడు.

ఆ అరుపు హెడ్ కానిస్టేబుల్‌కు వినపడింది.

"ముఖ్యమంత్రి దగ్గరకెళ్ళవోయ్" అనుకున్నాడు.

3

పోలీసులు రైడ్ చేశారు చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఇళ్ళమీదకు కూడా దాడిచేసి ఏ ఇంటిలో ఎంత బొగ్గున్నా వ్యాన్‌లో వేయటం జరిగింది. మనుషులయితే యెవరూ దొరకలేదు. మొత్తంమీద ఓ అయిదారు బస్తాల బొగ్గయితే దొరికింది. అదంతా స్టేషన్‌కు చేర్చారు. యస్.ఐ.గారు సుబ్బారావుకి ఫోన్‌చేసి వెంటనే రమ్మని పిలిస్తే వచ్చేశారు.

"రండి" అంటూ ఆహ్వానించారు యస్.ఐ.

సుబ్బారావుగారు సీటులో కూర్చున్నారు.

"ఈ రోజు మావాళ్ళు రెయిడ్ చేశారు. మనుష్యులయితే దొరకలేదు. సరుకు తెచ్చాం."

"ఏమాత్రం దొరికిందండి."

"అయిదారు బస్తాలు."

"రోజూ ఇంతేనండి. ఇంకా ఎక్కువ దొరుకుతాయి."

"తరచుగా రైడ్ చేస్తాంలెండి."

"థాంక్స్" అన్నారు సుబ్బారావు.

"మిమ్మల్నో విషయం అడగాలనుకుంటున్నాను."

సుబ్బారావుగారు అనుమానంగా "చెప్పండి" అన్నాడు.

"ఏం లేదు. నాకో బాయిలర్ వుంది దాంట్లో బొగ్గుది పెద్ద తలనొప్పిగా తయారయింది. మా డి.యస్ పి గార్కి కూడా బొగ్గు అవసరం. మీరెలా అయినా బొగ్గు ఎరేంజ్ చేసిపెట్టాలి. అన్నట్టు మీరు రవిగారి స్నేహితులటగా" అన్నాడు యస్.ఐ.

"అవునండి. మీకెలా ఎడ్రస్ చెయ్యాలా అని" ఆగాడు.

"ఎలాగో చెయ్యండి ఇన్నాళ్ళు బొగ్గుపోతే ఏం చేశారు చెప్పండి" అన్నాడాయన.

ఆ క్షణంలోనే సుబ్బారావుగారో నిర్ణయానికొచ్చారు.

"ఐ విల్ ట్రై మై లెవెల్ బెస్ట్" మర్యాదకని శెలవు తీసుకొని వచ్చాడు. బయటకు రాగానే హెడ్ కాన్స్టేబుల్ స్మార్ట్‌గా శాల్యూట్ కొట్టాడు.

"మీరు రిపోర్టు ఇచ్చి వెళ్ళగానే రెయిడ్ చేశాం సార్. దొంగ వెధవలు నిమిషంలో తప్పుకుపోయారు. అయినా ఫర్వాలేదు సార్ వాళ్ళనెలా అయినా మేం పట్టుకుంటాం. రాను రాను వాళ్ళది న్యూసెన్స్ అయిపోయింది సార్" అన్నాడు హెడ్ కాన్స్టేబుల్.

అతగాడి మర్యాదకు ఆశ్చర్యపడటం సుబ్బారావుగారి వంతయింది.

"ఓ కె. మీ డ్యూటీ మీరు చెయ్యండి."

"సార్. ఆ బస్తాలు ఇక్కడే ఉన్నాయి సార్. వారం రోజులుగా వేడినీళ్ళు పోసుకు ఎరగను. రెండు బస్తాలు తీసుకుపోతాను. నాలుగు నెలలదాకా ఢోకా వుండదు. అసలు ఇందాకే ఇంటి దగ్గరే వేస్తామన్నారు మా వాళ్ళు. టాట్ వీల్లేదు అయ్యగార్కి చెప్పాలి. ఆయన మనకు ఇస్తారని తెలిసినా మనం తీసుకుంటే మర్యాదకాదు. అక్కడ పడెయ్యండన్నా ఇంకో బస్తా వుంటుంది మా త్రీ నాట్ ఫోర్ పిల్లలు కలవాడు. వాడికి బొగ్గుల పొయ్యంది. గవర్నమెంటు ఆఫీసులన్నాక ఆ మాత్రం సహకారం అవసరం. నమస్కారం సార్. అరే త్రీ నాట్ ఫోర్ ఆ సుబ్బిగాడి రిక్షాపిలిచి ఆ బస్తాలింటిదగ్గరేసి రమ్మని చెప్పు. ఏంటి సార్ విశేషాలు. సీజనెన్నాళ్ళుంటుంది."

సుబ్బారావుకు ఏమనాలో తెలీక—

"టూ మోర్ మంత్స్" అనేసి వెళ్ళిపోయారు.

సుబ్బారావుగారు వెంటనే హెడ్ ఆఫీస్‌కు ఫోన్‌చేసి, తన పై మేనేజర్‌గారితో విషయం అంతా చెప్పేడు. చెప్పేక తన సలహాకూడా ఇచ్చి "మరలా చేస్తే బాగుంటుంది. ఏమంటారు?" అనడిగేడు.

'ఓ కె. కానియ్యండి' అంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

కాలరీస్‌నుండి వచ్చే బొగ్గు బాక్స్‌కు మూడున్నరనుండి ఏడు న్నర టన్నులదాకా తగ్గుతుందని ఎకౌంట్స్‌లో రాసుకోబడింది.

సుబ్బారావుగారు ఆ రోజునుంచి బొగ్గు దొంగల్ని పట్టుకోమని పొరపాటున కూడా పోలీసువారిని అడగలేదు.

అంతమాత్రాన ప్రజారక్షకులు అన్యాయాన్ని సహిస్తారా?

వారికి బొగ్గు అవసరమయినప్పుడల్లా 'బొగ్గు దొంగల' మీద దాడులు జరుగుతూనే వున్నాయి. □

ఇంద్రజాలం



నన్ను క్షమించు మల్లికా!

స్వరూప్

పల్లెంవాడు పోలీస్‌స్టేషన్ గోడగడియారం "టంగ్.... టంగ్...." మంటూ పదిసార్లు మ్రోగింది—

పాత కేసు తాలూకు ఫైలు తిరగేస్తున్న శశాంక "ఇనస్పెక్టర్ బాబూ!" అన్న పిలుపు వినిరావటంతో తలెత్తి చూశాడు.

ఎదురుగా యాభై సంవత్సరాల వ్యక్తి. తలంతా నెరసి

వుంది. ముడతలు పడబోతున్న చర్మం. ఖద్దరు పంచె, లాల్చీ ధరించాడు. దీనంగా నిలబడి వున్న అతని ముఖం ఎర్రబారిన కళ్ళతో జేవురించి వుంది.

"ఏం కావాలి?" సౌమ్యంగా ప్రశ్నించాడు ఇనస్పెక్టర్ శశాంక.

"నా పేరు రామయ్య బాబూ! పొగాకు చుట్టలు చుట్టి అమ్ముతాను."

"ఊఁ.... చెప్పండి."

"నా కూతురు కనపడటంలేదు బాబూ!" విచారంగా అన్నాడు.

"ఎప్పట్నుండి?"

"నిన్న రాత్రి రెండో ఆట సినిమాకెళ్ళింది బాబూ! తిరిగి రాలేదు."

"మీ బంధువు లెవరింటికన్నా వెళ్ళిందేమో!"

"నాకదీ, దానికి నేనూ తప్ప .... మాకంటూ వేరే బంధువులెవ్వరూ లేరు బాబూ! నాకదొక్కతే సంతానం. తల్లి లేక పోవటంతో ఎంతో గారాబంగా పెంచాను. నాకు చెప్పకుండా యెక్కడికీ వెళ్ళదు."

"సినిమాకు ఒంటరిగా వెళ్ళిందా?....తోడుగా ఎవరైనా వున్నారా?"

"దాని స్నేహితురాలు 'రమణి' తీసుకువెళతానంది బాబూ! ఆ పిల్లనడిగితే —అసలు నా దగ్గరకే రాలేదు మీ అమ్మాయి అని చెప్పింది. భయపడి మీ వద్దకు వచ్చాను బాబూ! దయచేసి నా బంగారు తల్లి యెక్కడుందో వెదికి పెట్టండి బాబూ! మీకు పుణ్యముంటుంది" రెండు చేతులూ జోడించి అన్నాడు రామయ్య

"అలాగే. మీ అమ్మాయి పేరేమిటి?"

"ఇందిర."

"వయసు?"

"ఈ మధ్యే పద్దెనిమిదెళ్ళ, పందొమ్మిదొచ్చాయి బాబూ!"

"ఏం చదువుకుంది?"

"ఈ ఊరి స్కూల్లో పదోతరగతి పాసయింది బాబూ! పట్నం కాలేజిలో చేరతానంటే వద్దని మాన్పించేశాను. పెళ్ళిచేసి ఓ అయ్య చేతిలో పెట్టాలని....నా తాహతుకు తగ్గ సంబంధాలు వెతుకుతున్నాను బాబూ!"

ఇంకా ఏదో ప్రశ్నించబోతున్న శశాంక ...హడావుడిగా ఓ కాన్‌స్టేబుల్ వచ్చి సెల్యూట్ చేయటంతో "ఏమిటి?" అని ప్రశ్నించాడు.

"చెరువులో ఎవరిదో అమ్మాయి శవం వుందట సార్!"

ఆ మాట వింటూనే వులిక్కిపడ్డారు శశాంక, రామయ్యలు.

ఆ శవం తన కూతురిది కాకూడదని మనసులోనే దేవుళ్ళని మ్రొక్కుకుంటున్నాడు రామయ్య. తెలియని భయంతో అతని శరీరం చిన్నగా కంపించసాగింది.

రామయ్య పరిస్థితి కనిపెట్టిన శశాంక మెల్లగా అన్నాడు "కంగారు పడకండి. అది మీ అమ్మాయిదో, కాదో చూద్దురు నాతో రండి." హేట్ తగిలించుకుని కుర్చీనుండి లేచాడు.

అదురుతున్న గుండెలతో శశాంక వెనక బయల్దేరాడు రామయ్య.

నలుగురు కానిస్టేబుల్స్‌తో జీప్‌లో బయల్దేరాడు శశాంక.

చెరువులో శవం వున్నదన్న వార్త అప్పుడే ఊరంతా ప్రాకిపోయింది కాబోలు — జనం గుంపులు, గుంపులుగా

వస్తున్నారు.

శవాన్ని చూడగానే భోరుమంటూ విలపించాడు రామయ్య. ఆ శవం రామయ్య కూతురిదేనని గ్రహించాడు శశాంక.

జరిగినదేమిటో ఊహించేసరికి అతని కండరాలు కసిగా బిగుసుకున్నాయి.

ట్రాన్స్‌ఫర్ మీద తనీ ఊరొచ్చి మూడ్రోజులు కూడా కాలేదు....అప్పుడే హత్యా ఓ పందొమ్మిది సంవత్సరాల అమ్మాయిని ఇంత దారుణంగా మానభంగంచేసి చంప టానికి ఆ రాక్షసులకు చేతులెలా వచ్చాయి?....శవాన్ని చూస్తున్నకొద్దీ శశాంకలో ఆవేశం అధికం కాజొచ్చింది.

గుండెపగిలేలా ఏడుస్తోన్న రామయ్య భుజంమీద చేయి వేసి అడిగాడు శశాంక—"చూడు రామయ్యా! జరిగిన దానికి నేనెంతో బాధపడుతున్నాను. ఈ పాపానికి ఒడిగట్టిన దెవరైనా సరే .... వాళ్ళను పట్టుకునేవరకూ నిద్రపోను. దయచేసి వివరాలు చెప్పు. నీకుగానీ, మీ అమ్మాయిగ్గానీ శత్రువు లెవరైనా వున్నారా?...."

ఏడుస్తూనే 'లేరన్నట్లు' తలూపాడు రామయ్య.

"సరే—ఆ రమ ఇల్లెక్కడో చెప్పు?"

రామయ్య చెప్పిన అడ్రసు నోట్ చేసుకుని వెనుదిరి గాడు శశాంక. ముందు శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపే ఏర్పాట్లు చేయాలి అనుకుంటూ జీప్‌వైపు నడిచాడు.

2

పాడుపడినట్లున్న పెంకుటింటిముందు జీప్ ఆగింది. క్రిందకు దిగాడు శశాంక....

తలుపులు మూసి వుండటంతో హేండ్‌స్టిక్‌తో చిన్నగా తట్టాడు.

నిమిషం తర్వాత తలుపులు తెరిచిందో అమ్మాయి. ఎదురుగా యూనిఫారంలో వున్న శశాంకను చూడగానే బెదిరిపోయింది "ఎవరు కావాలి?" తడబడుతూ అడిగింది.

ఒకసారి పరిశీలనగా ఆమె ముఖంలోకి చూశాడు శశాంక. ఇందిర వయసుతోటిదే. అప్పటివరకూ ఏడ్చిన గుర్తుగా ఎర్రబడి వున్నాయామె కళ్ళు. బహుశా స్నేహితురాలు మరణించినందుకేమో.

"నీ పేరేనా రమ?" అడిగాడు.

"అవును. ఏం కావాలి?...." భయపడుతూ అడిగింది.

"కొంచెం లోపలకు రానివ్వు. నీతో మాట్లాడాలి" చొరవగా లోపలికి నడిచాడు శశాంక.

"ఇంట్లో యెవరూ లేనట్లుందే?" పరిశీలిస్తూ అడిగాడు.

"లేరు. నిన్న ఉదయమే మా చుట్టాలింటికి వెళ్ళారు. ఇప్పుడొచ్చేస్తారు. ఇంతకూ మీరు వచ్చిన విషయం?...."

సిగరెట్ తీసి వెలిగించుకుంటూ అన్నాడు శశాంక— "చూడు రమా! నీ స్నేహితురాలు ఇందిర మరణవార్త ఈపాటికి నీకు తెలిసి వుండాలి."

అవునన్నట్లు తలూపింది.

"ఇందిరతో ఎప్పట్నుండీ నీ స్నేహం?"

"ఎలిమెంటరీ స్కూల్నుండి."

"తను హత్య కాబడటాన్కి ముందు రోజు నీ దగ్గరకు వచ్చిందా?"

"లేదు. అంతకుముందు రోజొచ్చింది."

"తను రోజూ నీ దగ్గరకు వచ్చేటప్పుడు ఆమె ప్రవర్తన ఎలా వుండేదో ఆ రోజూ అలాగే వుందా....? లేక ఏమన్నా కంగారుపడుతున్నట్లుగానీ, ఏదైనా విషయం చెప్పాలనీ, చెప్పలేకపోతున్నట్లుగానీ, భయపడుతున్నట్లు

గానీ కన్పించిందా?"

"లేదు మామూలుగానే యెప్పటిలాగే వుంది."

"తనకి నీవుగాక ఇంకా యెవరైనా స్నేహితులు న్నారా?"

"వుండొచ్చుగానీ, నా అంత ముఖ్యమైన స్నేహితు రాలు మాత్రం లేదనే అనుకుంటున్నాను. దానికి కష్ట మొచ్చినా, సుఖమొచ్చినా నాకే చెప్పుకుంటుంది."

"తనకి బోయ్ ఫ్రెండ్స్ యెవరైనా వున్నారా?" రమ ముఖకవళికలు కనిపెడుతూ అడిగాడు.

ఆ ప్రశ్న అడగ్గానే తడబడింది రమ.

"ఫర్వాలేదు రమా! చెప్పు. నీవు చెప్పిన ప్రతీవిషయం రహస్యంగా వుంచుతాను. నీ స్నేహితురాల్ని చంపిన హంతకుడ్ని పట్టుకోవటాన్కి నీవు చెప్పే విషయం ఏదైనా తోడ్పడుతుందేమో!" అడిగాడు శశాంక.

మెల్లగా చెప్పసాగింది రమ — "అది పదిరోజుల క్రిందట నా దగ్గరకు వచ్చినపుడు అనుకుంటా!....సరిగా గుర్తులేదు ఓ విషయం బయటపెట్టి. వెంటనే నన్ను వేరే మాటల్లో పెట్టేసి ఆ విషయాన్ని మర్చిపోయేట్లు చేసింది."

"ఏమిటా విషయం?" ఆత్రుతగా అడిగాడు శశాంక.

"బాలాజీలో అగ్నిజ్వాలలు సినిమా వచ్చిందట చూద్దామా?—" అనడిగాను. "నిన్నే శరత్ నేనూ కలిపి వెళ్ళాం" అంది. వెంటనే నాలిక్కరుచుకుని, కంగారుపడి పోయి వేరే మాటల్లోకి దింపాలని చూసింది. కానీ నేనూరు కోలేదు. "శరత్ ఎవరని" అడిగాను. "దయచేసి ఆ వివ రాలు మాని మరేదైనా మాట్లాడు" అని బ్రతిమాలింది. "చెప్పవా?" అనడిగాను. "చెప్పనంది" అదే చెపుతుందిలే

అనుకుని నేనూ అడగటం మానేశాను.

మొన్న వచ్చినప్పుడుకూడా ఆ విషయం ప్రస్తావిద్దా మనుకునే మానేశాను దానంతట అది చెప్పేవరకూ అడగ కూడదని. దాని ప్రవర్తన చూస్తే....ఆ శరత్‌ను ప్రేమి స్తుందేమోనని నా అనుమానం" చెప్పటం ఆపింది రమ.

"ఆ శరత్ ఎవరో యెక్కడుంటాడో నీకు తెలుసా?" సూటిగా చూస్తూ అడిగాడు శశాంక—

"తెలవదు."

"సరే వస్తాను." బయటకు వచ్చి చివరవరకూ కాలిన సిగరెట్‌ను క్రిందపడేసి బూట్‌తో నలిపి జీపెక్కాడు.

3

పరుగులుతీస్తూ వెళుతోంది జీప్—

ఆలోచనలతో శశాంక మెదడు వేడెక్కిపోతోంది. ఇంత వరకూ ఇందిర హత్య గురించి చిన్న 'క్లూ'కూడా దొరక లేదు. ఆ శరత్ ఎవరో తెలుసుకోగలిగితేగానీ... పరిశోధన ముందుకు పోయే మార్గం కనపడటంలేదు.

ఆ శరత్ ఎవరో ఎలా తెల్సుకోవటం?....

ఒకవేళ సినిమా హాల్ గేట్‌మెన్ నెవర్నయినా ప్రశ్నిస్తే ఏదైనా ఆధారం దొరుకుతుందేమో!....అను కున్నదే తడవుగా ప్రశ్నించాడు డ్రైవర్ని—

"సరుగుడు తోటలు దాటిన తర్వాత వచ్చే సినిమాహాల్ పేరేమిటి?"

"బాలాజీ సార్! అదొక్కటే ఈ ఊర్లో కొంచెం బాగున్న హాల్."

"అక్కడకు పోనియ్ ముందు" అన్నాడు. సరుగుడు తోటలు దాటి లోపలకు వెళ్ళితే చెరువు వస్తుంది. ఆ చెరువులోనే ఇందిర శవం కన్పించింది. బహుశా—హత్య

కాబడటానికి ముందు సినిమాకు వెళితే బాలాజీ థియేటర్‌కే వెళ్ళి వుంటుందన్న ఉద్దేశ్యంతో డ్రైవర్ని అలా ఆడిగాడు శశాంక.

కొద్ది నిమిషాల్లోనే థియేటర్ ముందు జీప్ దిగాడు శశాంక.

సమయం ఏడుకావస్తోంది—

సినిమా మొదలైంది కాబోలు....బయట జనం ఎక్కువగా లేరు. ఆలస్యంగా వచ్చిన వాళ్ళు త్వరత్వరగా టిక్కెట్స్ తీసుకొని పరుగులుపెడుతూ లోపలకు వెళుతున్నారు.

తిన్నగా మేనేజర్ గదివైపు నడిచాడు శశాంక.

శశాంకను చూడగానే విష్‌చేస్తూ కుర్చీనుండి లేచాడు మేనేజర్.

తను వచ్చిన విషయం చెప్పాడు శశాంక.

"అలాగే. మా గేట్ మెన్‌ను పిలిపిస్తాను కూర్చోండి" అన్నాడు.

రమ చెప్పిన విషయమే నిజమై, ఇందిర శరత్‌తో సినిమాకు వస్తే క్రింది క్లాసులకువెళ్ళి వుండరనుకున్నాడు శశాంక. అందుకే అన్నాడు — "గేట్ మెన్ అందరూ అవసరంలేదు. పై క్లాసుల టిక్కెట్స్ ఖరీదెంత?" కూర్చుంటూ అడిగాడు.

"రూపాయి ముప్పై పైసలు, రెండు రూపాయలు" చెప్పాడు మేనేజర్.

"ఆ గేట్ మెన్‌ను పిలవండి చాలు" అన్నాడు శశాంక.

ప్యూన్ని పిలిచి చెప్పాడు మేనేజర్ — "రంగారావు, సత్యనారాయణల్ని నేను రమ్మంటున్నానని పిలువు. అలాగే క్యాంటీన్‌కు వెళ్ళి రెండు కాఫీ తీసుకురా!"

"అలాగేనయ్యా!" అంటూ వెళ్ళిపోయాడు ఫ్యూన్.

రెండు నిమిషాల్లో ఇద్దరు వ్యక్తులు లోపలకొచ్చారు.

"మీరు చెరువులో శవాన్ని చూశారా?" వాళ్ళిద్దరి ముఖాల్లోకి పరిశీలనగా చూస్తూ అడిగాడు శశాంక.

చూశామన్నట్లు తలూపారు ఇద్దరూ.

"శవాన్ని చూడగానే మీకేమన్పించింది ఐ మీన్.... ఈమెనెక్కడో చూశానే! అన్న భావన మీ కెవరికైనా కలిగిందా?...."

"లేదు" అన్నట్లు తలాడించాడు సత్యనారాయణ.

రంగారావు మాత్రం — "ఆమె హత్యకూ, మీరు మమ్మల్ని వేస్తున్న ప్రశ్నలకూ సంబంధమేమిటో తెలుసుకోవచ్చా సార్?" అన్నాడు ధైర్యంగా....ఎంతో వినయంగా.

"ఆమె హత్య కావటాన్కి కొన్ని గంటలముందు మీ హాల్లో సినిమా చూడటాన్కి వచ్చింది. ఒంటరిగా కాదు_జంటగా. మీరెవరైనా ఆ జంటను గుర్తించి వుంటే హంతకుడ్ని పట్టుకోవటాన్కి మాకేమన్నా ఆధారం దొరుకుతుందని. అంతేగానీ_ఆ హత్యకూ, మీకూ సంబంధముందన్న అనుమానంతో కాదు ఇప్పుడు చెప్పండి ఆమెతో వున్న వ్యక్తిని మీరు గుర్తించగలరా?" ఆశగా అడిగాడు శశాంక.

"మా హాలుకు ప్రతిరోజూ ఎన్నో జంటలు వస్తాయి సార్! అందర్నీ గుర్తుపెట్టుకోవాలంటే కుదరని పని. వాళ్ళు మాకు తెలియదు" అన్నారు.

వీళ్ళనుండికూడా యే ఆధారమూ దొరక్కపోయేసరికి నీరసంగా ముఖంపెట్టి...."సరే మీరు వెళ్ళండి" అన్నాడు శశాంక.

వెళ్ళిపోయారు వాళ్ళిద్దరూ.

మేనేజర్ తెప్పించిన కాఫీ త్రాగి....“థ్యాంక్స్” చెప్పి బయటకొచ్చి జీపెక్కాడు....హత్యకేసు అయోమయంగా వుందతనికి.

స్టేషన్‌ముందు జీప్ దిగి, లోపలకెళ్ళి తన సీట్‌లో కూలబడ్డాడు.

పోస్టుమార్టం రిపోర్టు వచ్చి వుండటంతో గబగబా చదివాడు.

“హతురాలి వయస్సు పందొమ్మిది సంవత్సరాలుంటుంది. ముగ్గురులేక నలుగురు కలిసి అతిదారుణంగా మానభంగం చేయటంవల్ల ఆమె మరణించినట్లు తెలుస్తుంది. దాదాపు ఒంటిగంట, రెండు గంటలమధ్య ఆమె చనిపోయి వుండవచ్చు.

రిపోర్టు చదివి కుర్చీలో వెనక్కివాలి రెండుచేతులతో కణతలు రుద్దుకున్నాడు శశాంక—

4

“హతురాలి పేరు శ్రీదేవి. వయసు పదహారు సంవత్సరాలుండొచ్చు. ముగ్గురు కలిసి మానభంగం చేసిన గుర్తులున్నాయి. ఆ తర్వాత పీక నులిమి చంపటం జరిగింది. రెండున్నర మూడుగంటల మధ్య ఆమె మరణించి వుండొచ్చు....”

నెలరోజుల్లోనే మరో రిపోర్టు చదవాల్సి వచ్చింది ఇన్‌స్పెక్టర్ శశాంకకు. చీకటిపడితే ఆడపిల్లలు బయటకు రావటానికి భయపడుతున్నారు.

ఎవరిలా చేస్తున్నారో యెంతగా పరిశోధించినా ఆచూకీ తీయలేకపోతున్నాడు శశాంక. అత్యాచారం వేరేచోట జరుగు

తుందా, లేక....ఆ సరుగుడు తోటల్లో జరిపిన తర్వాత శవాన్ని ఆ చెరువులో వేస్తున్నారా! అన్నది తెలుసు కోటంకోసం దాదాపు పదిరోజులు ఆ సరుగుడు తోటల్లో రాత్రిపూట రహస్యంగా మాటువేశాడు శశాంక. కానీ— ఆ పరిసరాల్లోకి రాత్రిపూట యెవ్వరూ వచ్చిన జాడలేదు

రెండు చేతులూ టేబుల్ మీదుంచి తల పట్టుకున్న శశాంక స్టేషన్ ముందు కారాగిన శబ్దం విని తలెత్తి చూశాడు.

సత్తిరెడ్డి, రామస్వామి రంగాచారిలు వస్తూ కన్పిం చారు.

వారు ముగ్గురూ ఆ ఊరి పెదకామందులు. సాధార ణంగా ఆ ఊరిలో ఏ గొడవలు జరిగినా వీరే ముందుండి ఆ సమస్యను పరిష్కారం చేస్తుండటంతో ప్రజలకు వీళ్ళంటే గౌరవం.

రాని నవ్వు పెదాలపైకి తెచ్చుకుంటూ కూర్చోమన్నట్లు కుర్చీలు చూపించాడు శశాంక.

"ఏమయ్యా ఇన్స్పెక్టరూ! హత్యన్నావు, హంతకుడ్ని పట్టుకునేవరకూ నిద్రపోనన్నావు. నెలరోజులు గాకముందే మరో దారుణం" అడిగాడు సత్తిరెడ్డి.

"నేం మాత్రం ఏం చేస్తామండి. హంతకులు చాలా జాగ్రత్తలు తీసుకుని మరీ చేస్తున్నారు."

"జాగ్రత్తలతో చేయకపోతే దొరికిపోయేట్లు చేస్తా రటయ్యా. ఊనూరి పిల్లలు చీకటిపడితే భయపడుతున్నారు బయటకు రావటానిక్కి. ఆ భయంపోయి పరిస్థితులు మామూలుగా ఎప్పటికి వస్తాయో అర్థంగాకుండా వుంది" అన్నాడు రామస్వామి విచారంగా.

"ఈ నేరాలు చేస్తున్న వాళ్ళు ఇంకెంతో కాలం

చేయలేరు. మరో అన్యాయం జరగకముందే పట్టుబడ తారన్న ఆశ. నమ్మకం నాకుంది" అని ఏదో సర్ది చెప్పి వాళ్ళను పంపేశాడు శశాంక.

ఇంతలో ఓ వ్యక్తి వచ్చి శశాంక ముందు నిలిచాడు. అతని వయసు సుమారు ముప్పై సంవత్సరాలుంటాయి, అతని ముఖంలో విషాదం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

"ఎవర్నువ్వు .... ఏం కావాలి?" చిరాగ్గా అడిగాడు శశాంక.

"నేను శ్రీదేవి అన్నయ్యను సార్! నా పేరు కృష్ణా రావు. లారీ డ్రైవర్ని. వారంరోజుల్నుండీ డ్యూటీలో వున్నాను. చాలా దూరం వెళ్ళటంవల్ల చెల్లెలి మరణ వార్త ఆలస్యంగా తెలిసింది" చెప్పటం ఆపాడు కృష్ణా రావు.

"ఊఁ ...."

"మా చెల్లెలి హత్యకు కారకులెవరో కనుక్కున్నారా సార్?"

"ఆ ప్రయత్నం మీదే వున్నాను కృష్ణారావ్! ఓ విషయం చెప్పు. మీ చెల్లెలు యెవర్నయినా ప్రేమిం చిందా? ...."

సమాధానంగా జేబులో నుండి ఓ బస్ట్ సైజు ఫోటో తీసిచ్చాడు కృష్ణారావు.

పరిశీలనగా ఆ ఫోటోని చూశాడు శశాంక. ఆకర్ష ణీయంగా అందంగా వుండి ... ఆడపిల్లల మనసుల్ని ఇట్టే దోచుకోగలిగిన సుందరమైన మోము కలిగిన ఓ ఇరవై అయిదు సంవత్సరాల యువకుడి ఫోటో అది.

వెనక్కి త్రిప్పి చూశాడు శశాంక.

"ప్రేమతో నీవాడు—శరత్" అని వుంది.

అంతే.. శశాంక అనుమానాలన్నీ క్షణంలో ఓ కొలిక్కి వచ్చాయి. ఇంతకాలం ఏ చిన్న ఆధారంకూడా దొరకక్క తిప్పలు పెడుతోన్న కేసు ఈ ఫోటోతో అసలు మిస్టరీ బయటపడేట్లు చేసింది.

సంతోషంతో తన ముఖంలో కలుగుతున్న భావాలు బయటకు కనపడనీయకుండా అడిగాడు—"ఎక్కడిదీ ఫోటో?"

"చెల్లెలు తలగడ గలీబులో వుందట. మొన్న ఇంట్లో వాళ్ళు చూశారట" చెప్పాడు.

అప్పుడు గానీ గుర్తురాలేదు శశాంకకు.

శ్రీదేవి హత్య తాలూకు ఆధారాలేమైనా దొరుకుతాయేమోనని శ్రీదేవికి సంబంధించిన వస్తువులన్నీ పరిశీలించాడు వాళ్ళింట్లో. సాధారణంగా మధ్య తరగతి కుటుంబాల్లో దిండ్లూ, దుప్పట్లు ఓ మూలపెట్టి వుంచుతారు. వాటిని ఇంట్లో అందరూ ఉమ్మడిగా ఉపయోగిస్తారు కాబట్టి అందులో ఏమీ వుండదన్న ఉద్దేశ్యంతో వాటి జోలికి పోలేదు తను. కానీ తను చేసిన తప్పేమిటో ఇప్పుడర్థమైంది శశాంకకు.

"ఇతనెవరో....ఎక్కడుంటాడో తెలుసా నీకు?"

"తెలియదు సార్!.... కానీ నెల రోజుల క్రిందట మా ఇంటి ముందు నుండి వెళుతుండటం చూశాను మొదటిసారిగా. తర్వాత చాలసార్లు చూశాను. అతని గురించి అంతగా పట్టించుకోలేదు. ఈ రోజు మా ఇంట్లోవాళ్ళు ఈ ఫొటో చూపిస్తేగానీ నా కనుమానం రాలేదు. ఇద్దరూ ప్రేమించుకున్నట్లు."

"మీ చెల్లెలు హత్యకాబడిన తర్వాత కూడా మీ ఇంటి ముందు నుండే వెళుతున్నాడా?"

"వెళ్ళటం లేదని మావాళ్ళు చెప్పారు."

"సరే!... అతనెక్కడుండేదీ తెలిస్తే నాకు తెలియజేయి. అతనితో నీవేమీ మాట్లాడవద్దు. ఈ క్షణం నుండి నేనూ అతనెక్కడుండేదీ ప్రయత్నిస్తాను. ఇప్పుడు నువ్వు నాతో చెప్పిన విషయాలు మరెక్కడా, ఎవరిదగ్గరా పొరపాటున కూడా అనకు. త్వరలోనే హంతకులు చిక్కుతారు. నువ్వెళ్ళిరా! ఫొటో టేబుల్ సొరుగులో పెడుతూ అన్నాడు శశాంక.

తలూపి మరోసారి నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు కృష్ణారావు.

సాయంత్రం నాలుగయేసరికి స్టేషన్నుండి బయటపడి రోడ్లన్నీ గాలించసాగాడు శశాంక. ఫలితం శూన్యం.

రెండ్రోజులగ్గానీ శశాంక ప్రయత్నం ఫలించలేదు. దారిలో ఓ యువతీ, యువకుడు కబుర్లు చెప్పుకుని నవ్వు కుంటూ పోతుండటం చూసి, సాలోచనగా తల పంకించి స్టేషన్ వైపు నడిచాడు శశాంక.

మరుసటి రోజుకు చాలా వివరాలు తెలుసుకున్నాడు.

5

భయంకర నిశ్శబ్దం___

ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ కీచురాళ్ళ రొద. దూరంగా ఎక్కడో తీతువుపిట్ట వుండుండి అరుస్తోంది. సమయం రాత్రి పన్నెండు కావస్తోంది.

ఆ భయంకర వాతావరణంలో.... ఆ సరుగుడు తోటల మధ్య....ఓ రెండు ఆకారాలు చేయి, చేయి కలిపి నడుస్తున్నాయి.

తనచేయి పట్టుకుని మౌనంగా నడుస్తోన్న శరత్ కళ్ళ లోకి తలెత్తి చూపింది మల్లిక. అతని ముఖం చాలా గంభీ

రంగా వున్నట్లు పసిగట్టింది.

"ఎప్పుడూ కొంటె మాటలతో నవ్వుతూ నవ్విస్తుండే శరత్ ఈ రోజిలా స్తబ్ధంగా వున్నాడేమిటి?" అనుకుంటూ తలదించుకుని అతనితో నడవసాగింది.

తన చేయి పట్టుకు నడుస్తోన్న మల్లికను తల్చుకుంటే బలి ఇవ్వటానిక్కి తీసుకువెళుతున్న మేకపిల్లలా తోచింది శరత్‌కు. కొద్ది నిమిషాల్లో జరగబోయే అన్యాయం తల్చుకుంటేనే బాధగా వుందతనికి. తలత్రిప్పి మల్లిక ముఖంలోకి చూశాడు.

వెన్నెల వెలుగులో అందంగా మెరిసిపోతోంది మల్లిక ముఖం.

నన్ను నమ్మి, నాతోనే తన జీవితంగా ఊహించుకుంటోన్న మల్లిక....మరు నిమిషంలో తనకు జరగబోయే ఘోర అన్యాయం తల్చుకుంటే నన్నెలా ఊహిస్తుంది?.... ఎంతగా అసహ్యించుకుంటుంది?.... ఇందిర, శ్రీదేవి ఎలా అసహ్యించుకున్నారో అలాగేనా!.... కాపాడమని కాళ్ళు పట్టుకు ఎలా ఏడ్చారో అలాగేనా?

ఆ దృశ్యం తల్చుకుంటేనే దుఃఖం తన్నుకొస్తోంది శరత్‌కు.

"మల్లికా! నన్ను క్షమించవూ!" అనాలనుకున్నాడు. గొంతు పెగల్లేదు. మాటలు బయట పడలేదు. సరుగుడు తోటలు దాటారు ఇద్దరూ.

ఎదురుగా పెద్ద మర్రిచెట్టు...జుత్తు విరబోసుకున్న రాక్షసిలా....

ఆ చెట్టు ప్రక్కనున్న చెరువును చూడగానే మల్లిక గుండె భయంతో కొట్టుకోసాగింది. అందులోనే ఇందిర, శ్రీదేవి శవాల్ని చూసింది మల్లిక. ఆ శవాల భయంకర

రూపు మనసులో కదులుతుంటే, ముందుకు అడుగు వేయలేనట్లు అలాగే నిలబడిపోయింది.

మల్లిక ముఖకవళికలు గ్రహించిన శరత్ మనసులోనే నవ్వుకున్నాడు పిచ్చిగా....మూగగా....బాధగా....

'మరికొన్ని గంటల్లో నీ శరీరం కూడా ఆ చెరువుపైనే తేలుతుంది మల్లికా! నీ చావుకు కారణ భూతుడౌతోన్న ఈ నరరూప రాక్షసుడ్ని క్షమిస్తావా మల్లికా?' మనసులోనే అడిగాడు దీనంగా.

"శరత్! ఈ భయంకర వాతావరణం చూస్తుంటే నా గుండె పగిలేలా వుంది. అంతగా కబుర్లు చెప్పకుండా మంటే మరోచోటుకు పోదాం. ఇంకో నిమిషం కూడా ఇక్కడుండొద్దు" శరత్ చేతిని గట్టిగా పట్టుకుని భయంగా అంటోంది మల్లిక.

"ఏరోయ్! ఇంతదూరం వచ్చి ఎక్కడికి పోదాం అంటోంది?" మర్రిచెట్టు వెనుకనుండి వచ్చిన ఆ మూడు ఆకారాల్ని చూడగానే 'కెవ్వున' కేకవేసి బల్లిలా శరత్‌ను అంటుకుపోయింది మల్లిక.

గట్టిగా నవ్వాయి మూడు ఆకారాలు—

"శరత్! పోదాంపద....ఇక్కడుండొద్దు" ఏడుస్తూ అరుస్తోంది మల్లిక.

"ఇక్కడకు తేవటం వరకేనే అడి పని. తీసుకెళ్ళటం గాదు" అంటూ గట్టిగా నవ్విందో ఆకారం. శృతికలిపాయి మిగిలిన ఆకారాలు.

నమ్మలేనట్లు తలెత్తి చూసింది శరత్ ముఖంలోకి.

'టపటప'మంటూ మల్లిక ముఖంమీద పడ్డాయి శరత్ కళ్ళనుండి వచ్చిన వెచ్చటి కన్నీటిబొట్లు.

"శ....ర....త్....నువ్వు.... నన్ను...." పిచ్చిగా

చూ స్తుండిపోయిందతనివైపు.

"నన్ను క్షమించు మల్లికా! నన్ను క్షమించు" మల్లిక చేతులు వదిలించుకుని జుత్తు పీక్కుంటూ ఏడ్వసాగాడు శరత్.

అంతే—

మల్లిక ముఖం అరుణిమ దాల్చింది.

కళ్ళు అగ్నిగోళాలే అయ్యాయి.

ఆవేశంతో ఒక్క ఉదుటన శరత్ షర్టుపట్టుకుని నిలదీసినట్లడిగింది— "రాస్కెల్! ప్రేమించినట్లు నటించి ఇంత మోసం చేస్తావా?....ఇలా చేసేకన్నా నా గొంతు నొక్కి చంపేసినా నేను ఆనందపడేదాన్ని. చెప్పు.... ఎందుకు చేశావిలా....చెప్పరా!....చెప్పు...." ఆవేశంతో పాటు ఒక్కపెట్టున దుఃఖం తన్నుకురాగా....ఏడుస్తూనే శరత్ షర్టుపట్టుకు ఊపేస్తూ అరచింది మల్లిక.

మల్లిక చేతులు విదిలించుకుని మర్రిచెట్టుకు తలకొట్టు కుంటూ ఏడ్చాడు శరత్— ఆమె మాటలకు ఒక్కటే జవాబు. "నన్ను క్షమించు మల్లికా! నన్ను క్షమించు!"

"ఒరేయ్! నాగులూ....సోములూ....వాడ్నిక్కడ్నుండి తీసుకుపొండి. ఒరేయ్ రాములూ....నువ్విక్కడే వుండి ఇటెవరైనా వస్తుంటే చెప్పు" బొజ్జ ఎత్తుగావున్న ఓ ఆకారం అరిచింది.

అప్పుడు గుర్తించింది మల్లిక. ఆ బొజ్జ ఎత్తుగావున్న ఆకారం సత్తిరెడ్డిదని.

"సత్తిరెడ్డీ నీకు పుణ్యముంటుంది. నా తండ్రిలాంటి వాడివి. నా కన్యాయం చేయకు."

సత్తిరెడ్డి కాళ్ళు పట్టుకుంది మల్లిక.

"ఏమిటయ్యా రామస్వామి! ఇది సినిమా కథలు చెపు తుంది!" నవ్వాడు సత్తిరెడ్డి.

మల్లిక భుజాలు పట్టుకుని పైకి లేపాడు రామస్వామి.

"పరువంతో పనసపండులా వున్నావు ...మమ్మల్ని మురిపించవే అని కబురు పంపిస్తే....మమ్మల్నే చెప్పెట్టి కొడతానన్నావట కదే!....ఇప్పుడు నీ పొగరణుస్తామే. నిన్ను నలిపి....నలిపి....నాశనం చేస్తామే." ఉద్రేకంతో మల్లిక ముఖం మీదకు వంగబోయాడు రామస్వామి. అంతే-కీచుగా అరుస్తూ రెండు మోకాళ్ళ మధ్యా చేతులు పెట్టుకుని కూర్చుండిపోయాడు.

అదే అదనుగా పరుగెత్తబోయింది మల్లిక.

ఎదురుగా పళ్ళికిలిస్తూ రంగాచారి.

"పేరుకు తగ్గట్లు మల్లె మొగ్గలాగే అగుపిస్తున్నావు బెట్టుచేయక రావే...." రెండు చేతులూ వెనక్కి విరిచి పట్టుకుంటే....సత్తిరెడ్డి, రామస్వామి మల్లిక వంటిమీద వలవలు లాగేయసాగారు.

"లైట్స్ ....!!"

ఆ ప్రదేశంలో శశాంక కంఠం మారుమ్రోగింది.

ఒక్కసారిగా ఆ ప్రదేశమంతా పట్టపగల్లా పెట్రోమాక్స్ లైట్స్ వెలిగాయి.

అనుకోని హఠాత్పరిణామానికి అందరూ ఓ క్షణం తెల్లబోయారు. పోలీసులు చుట్టు ముట్టారని గ్రహించి పారిపోవాలని ప్రయత్నించారు.

పారిపోబోతున్న వాళ్ళందర్నీ చుట్టుముట్టారు కానిస్టేబుల్స్.

అవమానంతో తలలు వంచుకున్నారు రామస్వామి, సత్తిరెడ్డి, రంగాచారిలు.

భోరున విలపిస్తూ వచ్చి శశాంక కాళ్ళు చుట్టుకుపోయింది మల్లిక.

"ఇక నీకేం భయంలేదు లేమ్మా!" పైకి లేపి భుజం తట్టి ధైర్యం చెప్పాడు శశాంక.

పిచ్చి పిచ్చిగా అరుస్తోన్న శరత్‌ను కూడా పట్టుకొచ్చారు కానిస్టేబుల్స్.

శరత్‌ను చూడగానే శశాంకలో కోపం తారాస్థాయికి చేరుకుంది చాచిపెట్టి ముఖంమీద బలంగా గుద్దాడు.

రెండడుగులు వెనక్కి వెళ్ళి పడ్డాడు శరత్. పెదవి చిట్లి రక్తం బయటకొచ్చింది.

"ఏరా ఇడియట్! నీ అందంతో ఆడపిల్లల్ని ఆకర్షించి ఈ నరరూప రాక్షసులకు ఆహారంగా వేస్తావట్రా?...." ఆగ్రహంగా అడిగాడు శశాంక.

పెదాల్నుండి కారుతోన్న రక్తాన్ని తుడుచుకుని, మెల్లగా పైకలేచి అన్నాడు శరత్—"సారీ ఇన్‌స్పెక్టర్! నేను సరదాకోసమో, శాడిజంతోనో, కావాలని ఇలా చేయటంలేదు. పరిస్థితులు నన్నిలా ప్రోత్సహించాయి. పరిస్థితులకు తలవంచానంటే అది నా తప్పుకాదు. ఈ ప్రభుత్వానిది బి.ఐ. ఫస్ట్‌క్లాస్‌లో పాసయిన నాకు ఉద్యోగం లేదు. ఎందర్ని ప్రాధేయపడినా.... ఎవడికాళ్ళు పట్టుకున్నా లేదని పొమ్మన్నవాళ్లేగానీ....ఇచ్చే నాధుడే లేడు.

ఒంపరిగాడ్నయిన నాకు ఉన్న ఒకే ఒక్క దిక్కు అక్క. ఆ అక్క చావుకీ, బ్రతుక్కీ మధ్య కొట్టాడుతూ ఖరీదైన మందులు వాడకపోతే బ్రతకని స్థితిలోవుంది. 'డిగ్రీ' కాగితం తప్ప నా కంటూ మరో ఆస్తిలేదు. మూడేళ్ళు నిరీక్షించాను. కాళ్ళరిగేలా తిరిగాను. ఫలితం శూన్యం. అటువంటి పరిస్థితిలో ఒకాయన ఉద్యోగం ఇప్పిస్తానని ఈ ఊరు తీసుకొచ్చి సత్తిరెడ్డి వాళ్ళకు పరిచయం చేశాడు.

నా అందంతో ఆడపిల్లల్ని వలవేసి, తెచ్చి ఈ కామాం

ధులకు అప్పజెప్పాలట. ఆ మాటలు వింటూనే ఆవేశంతో వాళ్ళను తిట్టాను. ఇలాంటి పని చేయలేనని చెప్పాను. "ఆలోచించుకో" అని పంపేశారు.

అక్కకు జబ్బు తీవ్రమైంది. ఆపరేషను చేస్తేగానీ లాభం లేదన్నారు డాక్టర్లు. దానికి రెండువేలు కావాలట. అప్పుచేద్దామంటే నాలాంటి నిరుద్యోగికి అంత డబ్బు ఎవరిస్తారు.

ఈ జన్మకు ఉద్యోగం వస్తుందో, రాదో తెలియదు. ఏ కూలీ, నాలీ చేసుకు సంపాదిద్దామన్నా రెండువేలు ఎప్పటికి ప్రోగవుతుంది. నేను సొమ్ము కూడబెట్టేంతవరకూ అక్క ప్రాణాలు ఆగుతాయా?.... అక్క దూరమైననాడు నేను బ్రతికి ప్రయోజనం ఏమిటి? .... నన్ను పెంచి, పెద్దచేసి, తల్లీతండ్రీ తనే అయి విద్యాబుద్ధులు నేర్పించిన అక్కను చేజేతులా దూరం చేసుకోలేను.

తప్పయినా, ఒప్పయినా....న్యాయమైనా, అన్యాయమైనా సంపాదనే నా లక్ష్యం. అక్కను బ్రతికించుకోవటమే నా ధ్యేయం. అంతే—సత్తిరెడ్డి వాళ్ళతో చేతులుకలిపాను.

భవిష్యత్తులో ఇంత భయంకరమైన వ్యక్తిగా మారతానని వర్తమానంలో నే నెప్పుడూ ఊహించలేదు ఇన్స్పెక్టర్! నేనిలా మారానంటే ఆ తప్పు ఎవరిది? కష్టపడి చదివి.... క్లాసులో పాసైన నాలాంటి సోదరులెందరో నిరుద్యోగపు ఎదురుదెబ్బలు తిని, బ్రతుకుతెరువు కోసం దొంగతనాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, హత్యలు, స్మగ్లింగ్ వంటి అక్రమమైన పనులకు సిద్ధపడుతున్నారంటే వాళ్ళ చదువులకు సరైన ఉద్యోగాలు కల్పించలేని ఈ ప్రభుత్వంది కాదంటారా ఇన్స్పెక్టర్. నాకు ఉద్యోగం వున్నట్లయితే నేనిలా చేయాల్సిన అవసర మెందుకు కల్గుతుంది?"

ఆవేదనతో అడిగాడు శరత్.

శరత్ మాటలన్నీ హెడ్‌కానిస్టేబుల్ చేతిలోనున్న టేప్ రికార్డర్‌లోకి టేప్ అవుతున్నాయి.

"నీకు ఉద్యోగం లేదని నీ అక్కను బ్రతికించుకోవటానికి ఇంతకన్నా మరోమార్గం దొరకలేదా?.... ఒక్క నీ అక్కకోసం....ఇంకెంతమంది ఆడపిల్లల్ని ఆ క్రూరమృగాలకు అప్పగిస్తావ్ మిస్టర్ శరత్?" కోపంగా అడిగాడు శశాంక. సమాధానం చెప్పలేనట్లు తలదించుకున్నాడు శరత్.

"ఇకనుండి ఈ ఊరి ఆడపిల్లలు అర్ధరాత్రి కూడా నిర్భయంగా బయట తిరగొచ్చు కదా! సత్తిరెడ్డి అండ్ పార్టీ!" వ్యంగ్యంగా అడిగాడు శశాంక.

మాట్లాడలేనట్లు తలొంచుకున్నారు ముగ్గురూ.

అందర్నీ వ్యాన్‌లో కెక్కించారు కానిస్టేబుల్స్.

పోలీస్‌స్టేషన్ వైపు పరుగులు తీస్తోంది వ్యాన్. □

అలవాటైన సుత్తి



అంతర్థానమైన అందగత్తె

— ఎమ్.వి.వి. సత్యనారాయణ —



"టిక్కెట్! టికట్!" అరిచాడు బస్ కండక్టర్.

బస్సు రద్దీగా లేదు. స్టాప్‌లో ఆగివుంది. పోనివ్వనా మాననా అన్నట్టుగా డ్రయివర్ వెనక్కి తిరిగి చూస్తున్నాడు.

"ఆగు! టయిముందిరో?" అన్నాడు కండక్టర్.

అనుపమ పరుగెత్తుకుంటూ వచ్చింది. ముందు గుమ్మం లోంచి బస్సు ఎక్కింది. ఆయసపడుతూ వెనక గుమ్మం లోకి చూచింది.

అతడు తాపీగా వెనక గుమ్మంలోకి ఎక్కి నిలబడ్డాడు. కమ్మీ పట్టుకొని ఏమీ ఎరగనట్టుగా బయటికి చూస్తున్నాడు.

'రాస్కెల్! చివరకు బస్సు కూడా ఎక్కేశాడు!' తిట్టు కుంది. తర్వాత సీటు వెతుక్కొని కూర్చుంది.

కండక్టర్ ఆమెకు టికెట్ పంచ్ చేసి యిచ్చాడు.

ఒకరిద్దరు ప్రయాణీకులు బస్సును అందిపుచ్చుకున్నాక బస్సు కదిలింది. కమ్మీపట్టుకొని నిలబడిన యువకుడిని సమీపించాడు కండక్టర్.

"ఎక్కడికి వెళ్తారు?" అన్నాడు టికట్ యివ్వబోయే వాడిలాగా.

"పాత పోస్టాఫీస్!" అన్నాడు యువకుడు.

బస్సు ప్రతి స్టాపులోనూ ఆగుతోంది. కదులుతోంది. ఖాళీ అయింది. అనుపమా, ఆ యువకుడూ మాత్రమే బస్సులో మిగిలారు. పాతపోస్టాఫీసుకు యివతల ఒక టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అనుపమ దిగిపోయింది. బస్సు కదిలింది. యువకుడు బస్సులోంచి దిగి ఆమె ప్రక్క నడవసాగాడు.

"మాడం!" అన్నాడు యువకుడు.

అనుపమ కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి. "మీకు బుద్ధి లేదా—ఆడపిల్లను వెంటాడడానికి!" అంది.

"క్షమించండి! మీరు వెళ్ళేది 'ఎయిర్ లైన్స్-ఇండియానా కేనా?"

"ఏం! మీకెందుకు?"

"అది డూప్లికేట్ ఆఫీస్. ఎయిరిండియా వారి ఆఫీసు

కాదు!"

"ఓ ... హో .... అలాగా ...."

"ప్లీజ్ అనుపమా....! వెటకారం వద్దు. ఇందులో ఏదో మోసం వుంది!"

"డామిట్! నా పేరుకూడా మీకు తెలుసునన్నమాట!"

"నేను మీ ఎదురింటి వాళ్ళింటికి వచ్చాను. నిన్నటిరోజు దినపత్రికతోబాటు ఈ ఉద్యోగ కరపత్రాలు పంచిపెట్టారు. అవునా?" అతడు జేబులో చెయ్యి పెట్టబోయాడు.

అనుపమచేతులు జోడించింది. "మహాప్రభో! ఇక నయినా దయతల్చి వదులుతారా? సాక్ష్యాలూ, ఆధారాలూ చూపించనక్కరలేదు!" అంది.

"నా పేరు మహాప్రభో కాదు. ఒట్టి ప్రభు! ప్లీజ్! నా మాటలు వినండి! ఇప్పుడు వినకపోతే తర్వాత చింతిస్తారు."

ఆమె విరుసుగా సన్నటి సందులోకి తిరిగింది. కొంత దూరం వెళ్ళి వెనక్కితిరిగి చూచింది. ప్రభు అనే యువకుడు కనిపించలేదు.

ఆమె 'ఎయిర్‌లైన్స్ - ఇండియానా' అని బోర్డువున్న భవనంలోకి ప్రవేశించింది.

రిసెప్షనిస్ట్ నవ్వుతూ చూచింది. "మీ పేరు?" అంది.

అనుపమ గొంతు సవరించుకుంది.

2

శాంతాక్రజ్ విమానాశ్రయంలోంచి ఎక్స్‌ప్రెస్ విమానం ఒకటి గాలిలోకి లేచింది. ఏటవాలుగా ఎత్తుకువెళ్ళి తరువాత భూమికి సమాంతరంగా తన గమనదిశ మార్చుకుంది.

ప్రయాణీకులు నిట్టూర్చి సేఫ్టీబెల్ట్సు తప్పించుకున్నారు. ఎయిర్‌హోస్టెస్ చిరునవ్వుతో సీట్లమధ్య తిరుగుతోంది.

ఆమెచేతులలో ట్రే వుంది. ట్రేలో బిస్కట్లూ, చాక్లెట్లూ వున్నాయి. ప్రతిఒక్కరినీ ఆమె పలకరిస్తోంది. ట్రే ముందుకు చాపుతోంది.

విమానం నూరుమైళ్ళ దూరాన్ని అధిగమించింది.

ఎయిర్ హోస్టెస్ పెదిమెలమీద చిరునవ్వు యిగిరి పోయింది. కళ్ళు పెద్దవయ్యాయి. వెన్నులోంచి చరాలున చలికెరటం ఎగసి మెదడు పొరలను తాకింది.

అతడు పిస్తోలు గొట్టం ఆమె కణతకు పెట్టి తల పట్టుకున్నాడు. అవతలి వరుసలోంచి మరొకడు లేచి ప్రయాణీకుల వైపు పిస్తోలు ఆడించాడు. ప్రయాణీకులు తెల్లబోయారు.

చివరి సీటులోంచి ఒక యువకుడు అతిసాహసంగా దుండగుడి వైపు రాబోయాడు. పిస్తోలు 'ప్లాప్!' అంది.

యువకుడు గుండె చేత్తో పట్టుకుని విరుచుకు పడిపోయాడు.

"ఎవడయినా సరే ఎదురుతిరిగితే యింతే!" అరిచాడు మొదటివాడు. అతడు అరుస్తోనే ఎయిర్‌హోస్టెస్‌ను నడిపించుకుంటూ కాక్‌పిట్ సమీపించాడు.

రెండో వ్యక్తి మాత్రం నిర్లక్ష్యంగా ప్రయాణీకులను కవర్ చేయసాగాడు.

కాక్‌పిట్ తలుపు తెరుచుకుంది. ఇద్దరు పైలట్లలో ఒకడు అతడిని ఎదుర్కోబోయాడు.

"నిర్దాక్షిణ్యంగా ఈమె గొంతులో బులెట్ దిగుతుంది" అరిచాడు మొదటి దుండగుడు.

పైలట్ వెనకడుగు వేశాడు.

"చేతులెత్తిపెట్టు! తలమీద పెట్టు! వేళ్ళలో వేళ్ళు చొనుపు...." అతడు పైలట్‌నూ, ఎయిర్‌హోస్టెస్‌నూ

బయటికి నెట్టి తలుపు మూశాడు. తరువాత పైలట్ స్థానంలో కూర్చున్నాడు.

రెండో పైలట్ విమానం కంట్రోల్ చేస్తూనే అతడిని భయంగా చూస్తున్నాడు.

"విమానం నాగపూర్‌లో దింపాలి!" అన్నాడు మొదటి దుండగుడు.

పైలట్‌కి కొన్ని క్షణాలపాటు గొంతు పెగల్లేదు. "అక్కడ ఈ విమానం లాండ్ కాలేదు" అన్నాడు కొంత సేపటికి.

"షటప్! నాగపూర్‌లో దింపాలి! దట్సాల్!"

పైలట్ నిట్టూర్చాడు. నూటయాభై అయిదు మంది ప్రాణాలకు ప్రమాదం తన చేతులలో సంభవించనున్నది. నాగపూర్ విమానాశ్రయం ప్రస్తుతం మరమ్మత్తులో వుంది. ఒకేఒక రన్‌వే మాత్రమే కారవెల్లీ విమానాలు దిగడానికి వీలుగా వుంచి మరమ్మత్తు పనులు చేపట్టింది ఎయిరిండియా. అక్కడ యిటువంటి ఎక్స్‌ప్రెస్ విమానం దిగలేదు. కాని దుండగుడు తన మాటే నెగ్గించుకునేలా వున్నాడు.

పొలాలమీదుగా విమానం ఎగురుతోంది.

దుండగుడు నాగపూర్ విమానాశ్రయం అధికారులను వైర్‌లెస్‌లో పిలిచాడు.

"గ్రవుండ్ కంట్రోల్ ప్లీజ్ ..."

"ఎక్స్‌ప్రెస్ 706 వి.టి. దిగుతోంది. మేము ఖలిస్తాన్ యువకులం. విమానం మా అదుపులో వుంది. పిచ్చివేషా లకు పోకుండా దిగడానికి ఏర్పాట్లు చేయండి."

"నాన్సెన్స్.... ఇక్కడ ఆ విమానం దిగలేదు."

"దికలేకపోతే ప్రేలిపోతుంది. నూటయాభై అయిదు

మందితో ఈ విమానం దగ్ధమవుతుంది."

"ప్లీజ్....ఆ పని చేయకండి. మా ఏర్పాట్లు మేం చేస్తాం. లాండవ్వండి "

"మెసేజ్....ఓవర్...." అతడు వైర్‌లెస్ ఆఫ్ చేశాడు.

విమానం నగరంమీద ఎగురుతోంది. దూరంగా విమానాశ్రయం కనిపిస్తోంది. విమానం వేగం తగ్గింది. కోణంలోకి ఒరిగింది.

2

"మీరెవరు?" అడిగాడు డిటెక్టివ్ శిరీష్.

"నన్ను జనార్ధనం అంటారు సార్!" అన్నాడాయన.

"చెప్పండి. మీకు నే నెలాంటి సహాయం చేయగలను?"

జనార్ధనం నిట్టూర్చి. "మా అబ్బాయి ప్రభు నిన్న సాయం కాలం మామూలుగా యింటికి రావలసింది రాలేదు. ఈ రోజు మా ప్రయాణం వుంది. మా బావగారింటికి చుట్టం చూపుగా వచ్చాం సార్!" అన్నాడు.

"ప్రభు ఎక్కడికి వెళ్ళాడు?"

"ఉదయం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ఆఫీసుకు వెళ్ళాడు. పేరు నమోదు చేయించుకుని యింటికి రావలసి వుంది. రాలేదు సార్!"

"అంటే అతడిని వుదయం వెళ్ళేటప్పుడు చూడటమే! అంతే కదూ!"

జనార్ధనం తలూపాడు.

"ఈ వూళ్ళో యింకా అతడికి తెలిసిన వాళ్ళు ఎవరున్నారు?"

"ఎవరున్నారో కాని....ఒక రాత్రి ఆగగలిగే సాన్నిహిత్యం లేదు."

"మీదే వూరు?"

"పార్వతీపురం."

"అక్కడికి వెళ్ళారేమో!"

"వెళ్ళదు సార్! అతడి దగ్గర డబ్బు వుంచలేదు."

"మీ అనుమానం ఏమిటి?"

"ఎవరో మా వాడిని ఎందుకయినా దాచివుంచారేమో నని!"

"మీ అనుమానానికి ఆధారం ఏమిటి?"

"మొన్నటి దినపత్రికలో ఈ కరపత్రం పెట్టి పంచి పెట్టాడు. ఒకసారి చూడండి సార్! ఈ కరపత్రం ఒట్టి మోసం అనీ, ఆ మోసాన్ని బయట పెట్టగలననీ మొన్నటి రోజునంతా అన్నాడు" జనార్దనం కరపత్రం అందించాడు.

తెల్లకాగితం మీద అచ్చువేసిన కరపత్రం అది! ఇంగ్లీషులో వుంది. శిరీష్ చదవసాగాడు.

"ఎయిర్ లైన్స్ ...ఇండియానా,
టవున్ హాల్ రోడ్,
విశాఖపట్టణం-1.
ఎయిర్‌హోస్టెస్‌లు కావాలి!

డిగ్రీ చదివి వుండిన పందొమ్మిదీ—ఇరవై అయిదు సంవత్సరాల లోపు అందమైన అవివాహిత యువతులు ఎయిర్ హోస్టెస్‌లుగా పని చేయడానికి కావాలి. చక్కటి శరీర సౌష్టవం, అందమైన హావభావాలు చూపగలగడం అదనపు అర్హతలు. ఆసక్తికల యువతులు తమ సర్టిఫికేట్లతో ఆఫీసులో పదీ—అయిదు గంటల మధ్య సంప్రదించండి.

జనరల్ మేనేజర్ (ఎడ్మినిస్ట్రేటివ్)"

శిరీష్ చదివి వెనక్కి తిప్పాడు. వెనుకప్రక్క అచ్చు

లేదు.

"ఎయిర్ లైన్స్ ఇండియానా....సంస్థ ఎన్నడూ విన లేదు. మీరు విన్నారా సార్?" అడిగాడు జనార్దనం.

శిరీష్ తల అడ్డంగా త్రిప్పి, "ఇండియన్ ఎయిర్ లైన్స్ వారి ప్రకటన అయివుంటే ఇంత సాదాగా ఉండదు. దేశవ్యాప్తంగా పత్రికల్లో ప్రచురిస్తారు. కొన్ని ప్రాంతాలకు మాత్రమే అందేలాగా కరపత్రాలు పంచిపెట్టరు. మీ అబ్బాయి చెప్పినట్టుగా యిది మోసమే!" అన్నాడు.

జనార్దనం నిట్టూర్చి, "వీడు దుడుకుగా ఆఫీసుకు వెళ్ళి వాళ్ళమీద విరుచుకు పడివుంటాడు. వాళ్ళు అమ్మాయిలను ఉద్యోగాల్లో చేర్చుకుంటామని ఎరవేసి పట్టుకుంటున్నారు. మా వాడు వాళ్ళ ప్రయత్నాలకు అడ్డు వెళ్ళివుంటాడు. మా వాడిని ఎక్కడో బంధించివుంటారు...." అన్నాడు గద్గద స్వరంతో.

శిరీష్ కళ్ళు మూసుకుని ఆలోచించాడు. దేశంలో యిలాంటి సంస్థ వున్నట్లు ఎక్కడా వినివుండలేదు. ఎయిర్ హోస్టెస్ వుద్యోగం పేరుతో అందమైన యువతులు వాళ్ళ చేతుల్లో చిక్కుతారు. అందమైన అవివాహిత యువతుల కోసం వాళ్ళు వుచ్చులు పన్నారు.

యువతులను వాళ్ళు ఏం చేస్తారు?

"మీ అడ్రసు యివ్వండి. నేను యిప్పుడే మీ అబ్బాయి గురించి ఆరా తీయడానికి బయలుదేరుతున్నాను" అన్నాడు శిరీష్.

జనార్దనం తన అడ్రసు రాసి యిచ్చాడు.

డిటెక్టివ్ శిరీష్ అతడిని పంపివేసి, డాట్సన్‌లో బయలు దేరాడు. టవున్‌హాల్ రోడ్లో కారు పోనిచ్చాడు. రోడ్డుకు అటూ ఇటూ బోర్డులు చూసుకుంటూ వచ్చాడు.

ఒక ఎత్తయిన అరుగులున్న ఇంటిముందు కారాపాడు. ఇంటి గుమ్మానికి ఎయిర్ లైన్స్—ఇండియానా అన్న బోర్డుంది. కారుదిగి యింటి మెట్లెక్కాడు.

ఇంటి గుమ్మానికి తాళంకప్ప వ్రేలాడుతోంది. ఆ గుమ్మం తప్పించి యింటికి వేరే గుమ్మంలేదు. ప్రక్క యింటికి నడిచాడు శిరీష్. ఆ యింటి అరుగుమీద బంగారపు పనివాడు తన పనిలో నిమగ్నమై వున్నాడు.

శిరీష్ అతడిని పలకరించాడు. "మీ యింటి ప్రక్కనున్న ఆఫీస్ 'ఎయిర్ లైన్స్—ఇండియానా' తెరచి ఎంత కాలమైవుంటుందో చెప్పగలరా?"

"ఈ బోర్డ్ ఎప్పుడు వెలసిందో నేను చూడలేదుసార్!" అన్నాడతను.

"నిన్న ఈ వీధిలోకి చాలా మంది అమ్మాయిలు వచ్చి వుంటారు. వాళ్ళను చూశారా?"

"అమ్మాయిలంటే గుర్తొచ్చింది సార్! చాలమంది అమ్మాయిలు సార్! వాళ్ళు అమ్మాయిలు కాదు. బంగారు బొమ్మలు సార్!"

"వచ్చిన అమ్మాయిలు తిరిగి ఎన్ని గంటల వేళప్పుడు తిరిగి వెళ్ళేవారు?"

"అమ్మాయిలు రావడమే కాని తిరిగి వెళ్ళడం చూడలేదుసార్!" అన్నాడు అతడు.

శిరీష్ నుదురు చిట్లించాడు.

"ఆ యింట్లోంచి వెనక వీధిలోకి దారి వుందా?"

"వుంది సార్!"

శిరీష్ ఆలోచనలోపడ్డాడు. ఇంటర్వ్యూ పేరుమీద ఆకర్షించిన యువతులను రెండో గుమ్మంలోంచి పంపించారా?

"సార్!"

శిరీష్ తల తిప్పాడు. అతడి ప్రక్క ఇరవై ఏళ్ళ యువతి నిలబడివుంది.

"మీరు ఎయిర్ లైన్స్ ఆఫీసుకు సంబంధించినవారా?" అడిగిందామె.

"కాదు. మీరు....ఇంటర్వ్యూకి వచ్చారా?"

"అవును సార్! నాకు పత్రికలో కరపత్రం ఆలస్యంగా అందింది."

"బతికిపోయారు. నిశ్చింతగా యింటికి వెళ్ళండి. అది ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారి ఇంటర్వ్యూ కాదు."

"ఆఁ!"

"ఎయిర్‌లైన్స్—ఇండియానా అనే నకిలీ సంస్థది,"

"నిజమా సార్!"

"అవునమ్మా! ఒకటి రెండు రోజులు ఓపిక పట్టండి! మీకు అవకాశం తప్పిపోయినందుకు సంతోషించవచ్చు" శిరీష్ బంగారు పనివాడికి కృతజ్ఞతలు చెప్పుకుని కారెక్కాడు.

వెనుక వీధిలో కారాపాడు. ఎత్తరుగుల యింటికి విశాలమైన గేటువున్న ప్రహరీగోడ వుంది. శిరీష్ కారు దిగి ప్రహరీమీద నుండి లోపలకు దిగాడు ఆవరణలో భారీ వాహనాలు తిరిగినట్టు టైర్ల గుర్తులున్నాయి. తలుపు మూసివున్న గుమ్మం అతడిని వెక్కిరిస్తోంది.

డిటెక్టివ్ శిరీష్ ప్రహరీదాటి యివతలకు వచ్చాడు.

ప్రక్క యిళ్ళవద్ద దర్యాప్తు చేశాడు. అందమైన యువతులు ఆ దారిన వెళ్ళినట్టు ఎవరూ చూడలేదు.

"లారీలు కానీ, వాన్‌లు కానీ ఆ గేటులోంచి బయట పడ్డాయా?" అడిగాడు శిరీష్.

"బస్సులు ఆ గేటులోంచి వచ్చాయి" అన్నాడొక గృహస్థు.

"బస్సులలో ఎవరున్నారు?" అడిగాడు శిరీష్.

"బస్సులకు తెరలు మూసివున్నాయి. మొత్తం రెండు బస్సులు."

"వాటి నెంబర్లు చూశారా?"

"ఈ వివరాలు మీకెందుకు కావలసి వచ్చాయో చెబుతారా?"

కరపత్రం ప్రకటన వివరాలు చెప్పాడు శిరీష్.

"నాన్సెన్స్ ...అలాంటి సంస్థ వున్నదో లేదో తెలియకుండా గ్రాడ్యుయేట్స్ అయిన అమ్మాయిలు కూడా.... బుట్టలో పడిపోతారా?"

"అందులో వాళ్ళ తప్పు ఏముంది? ఉద్యోగం సంపాదించుకోవలసిన పరిస్థితులొక కారణమయితే ప్రారంభ జీతం పదెనిమిది వందలిచ్చే ఆకర్షణీయమైన ఎయిర్ హోస్టెస్ వుద్యోగం దొరకబోవడం మరో కారణం!"

"నిజమే సర్!"

"అసలు ఆ యిల్లు యెవరిది?"

"చాలా కాలం నుండి ఆ యిల్లు ఖాళీగా వుంది. ఇంటి ఓనర్ విదేశాల్లో వుంటున్నాడు."

"అతడి అడ్రస్ యెలా తెలుస్తుంది?"

"అతడు చాలా మంచివాడు సార్. అడ్రస్ తెలియదు కానీ ...అతడిని గురించి ఈ వీధిలో గొప్పగా చెప్పుకునేవారు."

శిరీష్ తలూపి "నేను అవసరమయితే మరల మిమ్మల్ని కలుస్తాను" అని శెలవు తీసుకుని కారులో బయల్దేరాడు.

ప్రభు ఈ ఆఫీసుకు వచ్చివుంటే అతడి గురించి ఏం

తెలుస్తుంది? అంతమంది అమ్మాయిలను మాయం చేసిన నకిలీ ఎయిర్ లైన్స్ ఆఫీసు ప్రభును మాయం చేయలేదా?

డాట్సన్ క్రయిమ్ బ్రాంచ్ కార్యాలయం ముందాపాడు.

4

"శిరీష్! నీ కోసం యింటికి ఇప్పుడే ఫోన్ చేశాను" అన్నాడు క్రయిమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కుమార్.

శిరీష్ కుర్చీ లాక్కుని కూర్చున్నాడు. కుమార్ మొహంలో కళలేదు. వాడిపోయి వుంది.

"అలా వున్నావేం?" అడిగాడు శిరీష్.

కుమార్ నిట్టూర్చి బల్లలోంచి ఫైలు తీసి అతడిముందు పడవేశాడు. శిరీష్ ఫైలు తిరగవేశాడు. ఫైలునిండా ఫిర్యాదులున్నాయి,

"తమ అమ్మాయిలు తప్పిపోయినట్టు తలిదండ్రు లిచ్చిన ఫిర్యాదులవి. అందరూ కూడా గ్రాడ్యుయేట్లు నిన్న మాయమయారు. ఫిర్యాదులకు అతికించినవి ఆ అమ్మాయిల ఫోటోలు" అన్నాడు కుమార్.

శిరీష్ చదివాడు.

కొంతమంది తలిదండ్రులకు తమ అమ్మాయిలు 'ఎయిర్ లైన్స్ ఇండియానా' ఆఫీస్‌కు వెళుతున్నట్టుగా తెలుసు. అయితే కొద్దిమందికి తమ అమ్మాయిలు ఎక్కడికి వెళ్ళిందీ తెలియదు.

ఫిర్యాదు వుత్తరాలు మొత్తం తొంభైమూడున్నాయి.

"ఈ ఫిర్యాదులంది ఎంతసేపయింది?" అడిగాడు శిరీష్.

"ఏం? వుదయం నుండి అందుతూనే వున్నాయి."

"నువ్వు ఏం చేశావు?"

"ఇక బయల్దేరాలి. ప్రొద్దుట నుండి యీ ఫిర్యాదుల

అందుకోవటంతోనే సరిపోయింది. అందరూ ఎయిర్‌లైన్స్-ఇండియానా ఆఫీసుకు వెళ్ళారనే నిర్ధారించుకుంటున్నాను"

అతడి మాట ముగియకముందే టెలిఫోన్ మ్రోగింది.

ఇన్‌స్పెక్టర్ కుమార్ రిసీవరందుకున్నాడు.

అవతల చెప్పేది విని రిసీవర్ పెట్టేశాడు.

"శిరీష్! నగరంలో యింతవరకూ తప్పిపోయిన యువతుల సంఖ్య 1021. మన స్టేషన్ పరిధిలోని 93 మంది కలిస్తే మొత్తం 1114 మంది అవుతారు" చెప్పాడు కుమార్.

"దేశంలో ఇంకెక్కడయినా జరిగిందా? ఈ దారుణం మన నగరానికే పరిమితమా?"

అతడి మాటలు ముగియక ముందే ఫోన్ మరల మోగింది.

ఈ సారి ఐ.జి. ఫోన్ చేశాడు.

రిసీవరందుకున్న కుమార్ అటెన్షన్‌లోకి వచ్చాడు.

"విశాఖపట్నంలో మొత్తం 1114 మంది అమ్మాయిలు అదృశ్యమయ్యారు" ఐ.జి. అన్నాడు ఫోన్‌లో.

"ఎస్....సార్! వాళ్ళను వెతకడంలోనే....సార్....ఇదంతా ఎయిర్‌లైన్స్ ఇండియానా అనే బూటకపు సంస్థ పనే....సార్!"

"మీరు ప్రస్తుతం వాళ్ళ విషయం మర్చిపోవాలి!"

"సార్!"

"అవును. నేను ఐ.జి.ని పూర్తి స్పృహలో వుండి మాట్లాడుతున్నాను. సివిల్ ఎయిర్‌పోర్ట్‌లో జంబోజెట్స్ రెండు విమానాలు ఆగివున్నాయి. వాటిని క్షేమంగా ఎగిరిపోనివ్వాలి."

"సార్! వాటిలోనే ఈ అదృశ్యమైన అందగత్తెలు...."

"నాన్సెన్స్....మీకు వారి విషయం అనవసరం అని యిప్పుడే కదా చెప్పాను."

"సార్! క్షమించండి"

"ఏమిటయ్యా...."

"సార్! ఒక భారత పౌరుడిగా నా దేశం యువతులను ఎవరో విమానాల్లో ఎత్తుకుపోతూంటే....అసమర్థుడిలాగా చూస్తూ వూరుకోవలసిందేనా?"

"అమ్మాయిలను ఎత్తుకు వెళ్ళేవారు వారికి భవిష్యత్తులో మంచి ఉద్యోగావకాశాలు కల్పిస్తారట! కాని.... కాని...."

"చెప్పండి సార్...."

"నాగపూర్ విమానాశ్రయంలో ఎక్స్‌ప్రెస్ విమానాన్ని దుండగులు బలవంతంగా దించారు. మనం జంబోజెట్‌ను ఎలాంటి ఆటంకమూ లేకుండా ప్రయాణం చేయనివ్వాలి! వాళ్ళు పెట్టిన షరతు అది! విమానంలో వున్న ప్రయాణీకులను అందరినీ కాల్చి చంపుతారట!"

"ఆఁ!"

"విమానం గాలిలో వుండగానే ఒక యువకుడిని కాల్చి చంపారు. అందువలన జంబోజెట్ విషయం పట్టించుకోకు!"

"చాల అన్యాయం సార్!"

"ఏమిటయ్యా నువు! దేశ వ్యవహారాల మంత్రికంటె ఎక్కువ తెలుసా నీకు?" అవతల క్లిక్‌మంది.

కుమార్ బరువుగా నిట్టూర్చి రిసీవర్ పెట్టేశాడు.

"అంతా అర్థమయింది కుమార్! నీ కార్యక్రమం ఏమిటి?" అన్నాడు శిరీష్.

"ఏముంది శిరీష్! గాలిలో ఎగిరిపోతున్న జంబోజెట్‌కి

టాటా చెప్పటమే!"

శిరీష్ నిట్టూర్చి లేచాడు.

"వెళ్ళిపోతున్నావా?" అడిగాడు కుమార్.

"అవును. నీకు కర్తవ్యం నిర్వహించడానికి నీ ఖాకీ బట్టలు అడ్డం! నాదేముంది! సర్వతంత్ర స్వతంత్రుడిని." కదిలాడు శిరీష్.

కారు కదలడం కుమార్‌కి తెలుస్తోంది. కణతలు రుద్దుకున్నాడు. కుర్చీలో వెనక్కి వాలాడు.

5

ఆ యింటిముందు జనం గుమిగూడి వున్నారు. శిరీష్ కారు దిగి గుంపులోంచి చొచ్చుకువెళ్ళాడు. జనార్దనం మౌనంగా రోదిస్తున్నాడు.

బెడ్‌మీద ఓ యువకుడు పడుకుని వున్నాడు. అతడి శరీరం మీద దెబ్బలు తగిలిన చిహ్నాలు స్పష్టంగావున్నాయి. దుస్తులకు రక్తపు మరకలున్నాయి. కణతమీద ప్లాస్టర్ అంటించివుంది.

జనార్ధనం భుజం తట్టాడు శిరీష్.

అతడు గొల్లుమన్నాడు. "దెబ్బలతో యిలా యీ కట్టెను తెచ్చి యిక్కడ పడేశారు సార్!" అన్నాడు.

శిరీష్ ముందుకు వాలి ప్రభు నాడి పట్టుకుని చూశాడు. నాడి బాగానే కొట్టుకొంటోంది. "వైద్యం చేయించారా?" అడిగాడు శిరీష్.

"డాక్టర్‌గారు వచ్చారు సార్! ఇంజెక్షన్స్ యిచ్చారు. మాత్రలు తెప్పించి వాడమని చెప్పారు." అన్నాడు జనార్దనం.

శిరీష్ తలూపి, ప్రభును కదిపి చూశాడు. ప్రభు కళ్ళు తెరిచాడు.

"ఏం జరిగిందో చెప్పు....ప్రభూ: నీ మాటమీద 1114 మంది అమ్మాయిలను రక్షించడం సాధ్యపడుతుంది!" అన్నాడు శిరీష్

ప్రభు తెల్లబోయి, "అంతమంది అమ్మాయిలు మోస పోయారా సార్?" అన్నాడు.

"అవును. నువు ఎయిర్‌లైన్స్ - ఇండియానా ఆఫీసుకు వెళ్ళావా?"

"అనుపమ అని మా యింటి ఎదుటి యింట్లోవున్న అమ్మాయి నిన్న ఈ కరపత్రం తీసుకుంది." అతడు జేబు లోంచి కరపత్రం తీసియిచ్చాడు. "నిన్న ఉదయం ఆమె టిప్‌టాప్‌గా తయారయి బయల్దేరింది. నేను వెంబడించాను. వారించాను. ఆమె వినలేదు.

ఎయిర్‌లైన్స్ ఆఫీసు దగ్గర నన్ను ఒకడు అడ్డు కున్నాడు.

"ఆ అమ్మాయిని ఎందుకు ఫాలో అవుతున్నావ్?" అడిగాడతను.

అమాయకంగా నిజం చెప్పేశాను. అతడు నన్ను ఈడ్చి పెట్టి కొట్టాడు. నేను కింద పడిపోయాను. అంతదూరంలో వాన్ ఆగివుంది. నన్ను దాంట్లోకి చేర్చాడు నన్ను ఎదు ర్కొన్నవాడు. 'ఎయిర్‌లైన్స్ ఇండియానా గురించి నాకేం తెలుసో ప్రశ్నలు వేశారు. వాన్ బయల్దేరింది. గోపాలపట్నంలో ఆగింది వాన్."

ప్రభు ఆగాడు. అలసట తీర్చుకున్నాడు. మరల చెప్ప బోయాడు.

"నా వెంట బయల్దేరగలవా?" అడిగాడు శిరీష్.

"ఈ స్థితిలోనా! వద్దుసార్!" అన్నాడు జనార్దనం.

"జనార్దనంగారూ! మీ అబ్బాయి ప్రమాదంలోంచి

బయటపడ్డాడు. మీ అబ్బాయిలాంటి వాళ్ళే వెయ్యిమందికి పైబడిన అమ్మాయిలు ప్రమాదంలో యిరుక్కున్నారు. వాళ్ళు తప్పించుకునే మార్గం కూడా మనం వెతకాలికదా! ప్రభు ప్రాణానికి నా ప్రాణం అడ్డం! ప్లీజ్...."

ప్రభు లేని హుషారు తెచ్చుకుని లేచాడు.

డాట్సన్‌లో యిద్దరూ బయలుదేరారు. గోపాలపట్నం వూరికియివతలే రోడ్డు పక్క పెద్దమేడ చూపించాడు ప్రభు.

"నన్ను ఆ యింట్లో బంధించారు సార్! సాయంకాలానికి కాబోలు రెండు బస్సులలో అమ్మాయిలు వచ్చారు" అన్నాడు ప్రభు.

"ఇక్కడికి సివిల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర. నిన్న నీకు యిక్కడ జంబోజెట్ విమానాలు ఆగిన చప్పుడు విన్నావా?" అడిగాడు శిరీష్.

"విన్నాను సార్! తెల్లవారుజామున రెండు పెద్ద విమానాలు గాలిలో ఎగిరాయి. నన్ను బంధించిన యింట్లో వాళ్ళు కంగారుపడ్డారు. విమానాలు ట్రబులిస్తున్నాయట."

శిరీష్‌నుదురుచిట్లించాడు. తాను దుండగులమీద విజయం సాధించడానికి యిప్పటికి విమానాలు ట్రబులు యివ్వడం ఒక ప్లస్‌పాయింట్. మేడకు దూరంగా ఆపాడు కారు.

"నా చర్యలు చూస్తూ నువ్వు కారులో కూర్చో." అని శిరీష్ రోడ్డుమీద నడవసాగాడు.

6

విమానంలో ప్రయాణీకులు చావుకళతో వున్నారు. ఇప్పటికి యిద్దరికి రక్తప్రపోటు వచ్చింది. పిల్లలు ఏడ్చి ఏడ్చి అలసిపోయి నిద్రపోయారు. వెనుక సీటులో చచ్చి పడివున్న యువకుడి శవం యింకా అక్కడే పడివుంది. విమానంలో వున్న ఆహారపదార్థాలు ఉన్నంతవరకూ పంచు

కుని తిన్నారు.

దుండగులు యిద్దరూ ఆవులిస్తున్నారు. లోపలివైపున అన్ని తలుపులకూ లాక్ చేశారు. మొదటివాడు వైర్‌లైస్ సెట్టు ఆన్ చేశాడు.

"ఉదయం పది అవుతోంది. ఇంకా జంబోజెట్స్ కదలక పోవడం ఏమిటి! రిపేర్ పేరుతో నాటకం ఆడుతున్నారా?" అన్నాడు రెండోవాడు.

సెట్టు 'బీప్ బీప్' అంది.

"ఆర్డర్....గోపాలపట్నం ఎయిర్‌పోర్ట్... జంబో జెట్స్ మరోగంటలో ఎగరడానికి సిద్ధమవుతాయి. ఆర్డర్.... మరోగంటలో సమాచారం యిస్తాం. ఆర్డర్ ఓవర్...."

"మరోగంట...." అంటూ మొదటివాడు సెట్టు ఆఫ్ చేశాడు.

"మనం యిక్కడినుండి ఎలా తప్పించుకుంటాం!" రెండోవాడు గుసగుసలాడాడు.

"ప్రయాణీకులను యిక్కడదించి ఈ విమానం తీసుకు పారిపోదాం. ఇంధనం సరిపోతుంది. శాంతా క్రజ్‌లోనే గదా నింపారు."

"రైట్!"

7

రెండు ఖాళీబస్సులు ఆవరణలో ఆగాయి.

మేడలోంచి సెక్యూరిటీగార్డ్స్ బస్సులవద్దకు పరుగెత్తుకు వచ్చారు. బస్సులు ఖాళీగావున్నట్టు పరిశీలించి తృప్తిపడ్డారు. మేడలోంచి అమ్మాయిలను తీసుకువచ్చి బస్సు లెక్కించసాగారు.

డిటెక్టివ్ శిరీష్ ప్రాకుకుంటూ చివరి బస్సును సమీపించాడు.

సెక్యూరిటీగార్డ్స్ అమ్మాయిలను చూస్తూ లొట్టలు వేయడంలో మునిగివున్నారు. డిటెక్టివ్ శిరీష్ బస్సుకింద దూరాడు. రెండు బస్సులనిండుగా అమ్మాయిలు కూర్చున్నారు. అమ్మాయిలు హిప్నొటైజ్ అయివున్నట్టు చూస్తున్నారు. నల్లమందు మింగినట్టో, మత్తుమందు నరాల్లోకి కొద్దిగా సూదితో ప్రవేశపెట్టినట్టో చూస్తున్నారు వాళ్ళు!

"పోనివ్వవచ్చునా?" మొదటిబస్సులోని డ్రైవర్ అడిగాడు.

గార్డ్స్ తలూపారు. బస్సులు కదిలాయి. రోడ్డుదాటి బ్రిడ్జిమీద పరుగెత్తుతున్నాయి చల్లటి గాలికి బస్సులలోని అమ్మాయిలలో కొందరికి స్పృహ వచ్చినట్టుంది. వాళ్ళలో వాళ్ళు రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. అలా మాట్లాడుకుంటున్న అమ్మాయిలను కేర్ టేకర్స్ సమీపించి చెంపలు వాయించింది.

బస్సులు విమానాశ్రయంలో అడుగుపెట్టాయి.

కేర్ టేకర్స్ అమ్మాయిలను బస్సులలోంచి దింపి విమానాలలోకి ఎక్కించారు. బస్సులు తిరిగి వచ్చినదారినే వెనక్కి తిరిగి వెళ్ళాయి.

డిటెక్టివ్ శిరీష్ అప్పటికే బస్సు అడుగునవున్న కడ్డీ వదిలిపెట్టి జంబోజెట్ చక్రంవద్దకు చేరుకున్నాడు. రెండు విమానాలకూ యింకా గాంగ్ వేస్ అమర్చివున్నాయి. గాంగ్ వేస్ వద్ద సెక్యూరిటీగార్డ్స్ కాపలావున్నారు. అక్కడొకరూ.... యిక్కడొకరూ....

డిటెక్టివ్ శిరీష్ గాంగ్ వేవద్దకు ప్రాకాడు. జేబులోంచి చిన్నగొట్టం తీశాడు. గార్డ్ రెండో జెంబోజెట్ వైపు చూస్తున్నాడు.

శిరీష్ చిన్నగొట్టం నొక్కి అతడి మొహంవైపు గొట్టం

మూతిని కేంద్రీకరించి అట్టే పెట్టాడు. నీటి తుంపరల్లాగా గార్డ్ మొహంమీద జల్లుపడింది. గార్డ్ తలత్రిప్పి మెల్లగా గ్యాంగ్‌వే మీదకు ఒరిగిపోయాడు.

నలుగురు పైలట్స్ రన్‌వేమీద మాట్లాడుకుంటున్నారు.

"బస్సులు యింకా రెండు ట్రిప్పులు తిరగాలి. అనవసరమైన ఆలస్యం!" వాళ్ళలో ఒకడన్నాడు.

"అదేం కాదు. చివరి క్షణాలలో రెండు విమానాలనూ క్షుణ్ణంగా పరిశీలించమని సుప్రీమ్ ఆదేశం!" మరొకడన్నాడు.

రెండో విమానం అడుగుభాగంనుండి వాళ్ళ కాళ్ళు మాత్రమే కనిపిస్తున్నాయి. శిరీష్ చుట్టూ చూసుకుంటూ గాంగ్‌వేమీదికి ఎగబ్రాకాడు. పిస్తోలు సిద్ధంగా చేతిలో వుంచుకుని పాసింజర్ సీట్లమధ్యకు చేరుకున్నాడు. సైలెన్సర్ బిగించాడు పిస్తోలుకు.

జంబోజెట్ లోపలిభాగం విశాలమైన హాలులో ఆసనాల అమరికలాంటి అమరిక వుంది. వెనకసీట్లలో అమ్మాయిలు మత్తుగా నిద్రపోతున్నారు. వాళ్ళు ముందుకు తూలిపోకుండా సెక్యూరిటీ బెల్ట్స్ కట్టివున్నాయి.

శిరీష్ చప్పుడు చేయకుండా కాక్‌పిట్‌లో ప్రవేశించాడు. కాక్‌పిట్‌లో స్విచ్‌బోర్డ్‌ను బిగిస్తున్నాడు మెకానిక్. హామర్‌తో విసురుగా శిరీష్‌ను కొట్టాడు మెకానిక్. ఆ దెబ్బకు తల రెండు ముక్కలుగా విచ్చుకుపోవలసిందే.

'ప్లాప్!' అంది శిరీష్ పిస్తోలు.

హామర్ అతడి తలమీద గాలిలోనే ఆగిపోయింది. మెకానిక్ ముందుకు పడిపోయాడు. శిరీష్ చకచక స్విచ్‌బోర్డ్ తడిమాడు. తీగలుతెంపి ఆ చివరా యీ చివరా కట్ చేశాడు.

"బీ....ప్....బీ....ప్...."

శిరీష్ తలెత్తి చూశాడు. కాక్‌పిట్ పైభాగంలో ప్రత్యేకంగా వైర్‌లెస్ సెట్టు అమర్చివుంది శిరీష్ రిసీవరందుకుని చెవిదగ్గర వుంచుకున్నాడు.

"ఎస్ ...సుప్రీమ్ సార్! గోపాలపట్నం ఎయిర్ పోర్ట్...." ఎవరో కిందగా వున్న మరో సెట్టులోంచి జవాబు చెప్పారు

"జెట్ బాగున్నదాయా" అవతలనుండి వినిపించింది.

"ముందుగా బయల్దేరవలసిన జెట్‌కి చిన్న స్విచ్ అమర్చాలి సార్! అంతే!"

"క్విక్. నాగపూర్ ఎయిర్‌పోర్టులో యిక ఎక్కువసేపు వేచి వుండలేము"

"విమానం బయలుదేరే చప్పుడు ...గుర్తుంది కదూ!"

"ఎస్ సార్!"

అవతల కట్ అయింది.

డిటెక్టివ్ శిరీష్ తల పంకించాడు.

ఇక్కడ విమానలు ఎగిరే చప్పుడు వచ్చేవరకూ నాగపూర్‌లో ప్రయాణీకుల విమానం దుండగులు చేతుల్లో యిరుక్కుని వుంటుంది. శిరీష్ గుమ్మంల్లోంచి దూరంగా చూశాడు. పైలట్స్ భవనంలోకి వెళ్తున్నారు శిరీష్ గాంగ్‌వే మీదనుండి దిగాడు. గార్డ్‌ను విమానంలోకి చేర్చి తిరిగి రెండో విమానం క్రిందకు చేరాడు.

గార్డ్ వంగి అతడిని చూశాడు.

శిరీష్ చురుకుగా యాక్షన్‌లోకి వచ్చాడు. పిస్తోలు మౌనంగా అరచింది. అతడు వెనక్కిపడిపోయాడు. పైలట్స్‌లో చివరివాడు వెనక్కితిరిగి చూశాడు. శిరీష్ చురుకుగా పిస్తోలు ప్రయోగించాడు.

పిస్తోలులో బులెట్స్ అయిపోయాయి. నలుగురిలోనూ ముగ్గురు పైలట్స్ మరణించారు నాలుగోవాడు భవనంలోకి పారిపోయాడు. శిరీష్ చురుకుగా రెండో ప్రక్కకు వెళ్ళాడు. పైలట్ మిషన్‌గన్ అందుకుని యివతలకు వస్తున్నాడు. శిరీష్ అతడి మీదకు దూకాడు.

పైలట్ మట్టికరచాడు.

మెషీన్‌గన్ అతడిమీద నిర్దాక్షిణ్యంగా నిప్పులుకురిపించింది. మెషీన్‌గన్‌తో శిరీష్ విమానంలోకి చేరుకున్నాడు. దూరం నుండి బస్సులు వస్తూ కనిపించాయి. రెండో విమానాన్ని స్టార్ట్ చేశాడు. ఆ విమానంలో నిండుగా స్పృహతప్పిన యువతులున్నారు.

అదే సమయంలో పైనున్న వైర్‌లెస్ సెట్టు చప్పుడు చేసింది. శిరీష్ రిసీవరందుకున్నాడు.

"మెసేజ్....సుప్రీంని మాట్లాడుతున్నాను. ఆలస్యం వుందా!" అని వినిపించింది.

"మొత్తం సిద్ధమయింది. విమానం బయలుదేరుతోంది. సార్!" శిరీష్ ప్రొపెల్లర్ శబ్దం పెంచాడు.

"గుడ్.... నేనూ అసిస్టెంటూ ఎక్స్‌ప్రెస్ విమానం లోంచి ప్రయాణీకులను దించేసి పారిపోతున్నాము"

"ఎస్....సార్...."

శిరీష్ తృప్తిగా రిసీవర్‌లోకి చూశాడు. సెట్టుకు తగిలించాడు. విమానాశ్రయంలోకి రెండు బస్సులువచ్చి ఆగాయి. శిరీష్ మెషిన్‌గన్ కిటికీలోంచి వాటి టైర్లు ప్రేల్చాడు.

విమానంలోవున్న ఆడవాళ్ళు మెల్లిగా కదులుతున్నారు.

బస్సులలో వున్న గార్డ్సు లొంగిపోయారు.

ప్రభు అదే సమయానికి పోలీసు బలగాన్ని తీసుకుని విమానాశ్రయానికి వచ్చాడు. □

టెంపోరావు
కామిని కథ



చీకటి పడింది. ఇళ్ళలోని లైట్లు వెలుగుతున్నాయి. ఫ్లాటు ముందు తలుపు తెరచివుంది. సోఫాలో కూర్చున్న శ్రీనివాసమూర్తికి ఎదురుగా వున్న ఫ్లాట్ కనిపిస్తోంది.

అది శ్రీనివాసా బిల్డింగ్! శ్రీనివాసమూర్తి దాని యజమాని.

శ్రీనివాసమూర్తి వయస్సు యాభై ఐదు పైన వుంటుంది. అతడు పొడుగ్గా, బలంగా వుంటాడు. పట్నంలో అతడికి అరడజన్ మందుల షాపులు వున్నాయి. బాగా డబ్బు సంపాదించాడు. ఇప్పుడా షాపులను అతడి ఏకైక పుత్రుడు రాజారావు చూసుకుంటున్నాడు.

గోచీపోసి పంచ కట్టుకుని, లక్నో జుబ్బా ధరించాడు శ్రీనివాసమూర్తి సిగరెట్ పొగ పీల్చి వదుల్తూ అతడు ఎదుటి గుమ్మం వైపు చూస్తున్నాడు.

బయట నడవనుంచి బూట్ల చప్పుడు వినబడింది. అతడు బయటకు చూస్తున్నాడు. ఒక యువకుడు ఎదుటి గుమ్మం ముందు ఆగి వేళ్ళతో తలుపును తట్టాడు.

శ్రీనివాసమూర్తి సోఫాలోంచి లేచి వేగంగా బయటకు నడిచాడు. ఎదుటి తలుపు తెరవబడింది. 28 ఏళ్ళ స్త్రీ బయటకు చూసింది.

"రంజన్, నువ్వా?" అందామె తీయగా నవ్వుతూ.

"నేను కాక నీ కోసం మరెవరొస్తారు, రాత్రివేళ?" అన్నాడతను.

శ్రీనివాసమూర్తి అమాంతంగా అతడి వైపు దూకాడు. అతడికేసి కోపంగా చూశాడు.

"మిస్టర్, నీ కీ ఇంట్లో ఏం కావాలి? ఆమె భర్త నెలకు ఇరవై అయిదు రోజులు టూరింగులో వుంటాడు. అతడు లేనప్పుడు నువ్విక్కడకు రావడం మర్యాదగా లేదు," అర్చాడు శ్రీనివాసమూర్తి.

రంజన్ నవ్వాడు.

"అదంతా చెప్పవలసింది మీరు కాదు—ఆమె!" అన్నాడతను.

"నీలాటి అవినీతిపరులకు నాలాటి పెద్దమనుషులు బుది

చెప్పొచ్చు! ఆమె ఏం చెప్తుంది? ఆమెను భయపెట్టి ఇంట్లో దూర్తున్నావు. పో బయటకు! మళ్ళా యిటుపక్క కొస్తే కాళ్ళు విరగ్గొడతాను!" అర్చాడు శ్రీనివాసమూర్తి, అతడిని బలంగా తోస్తూ.

పడబోతూ రంజన్ ఆపుకున్నాడు. అతడివైపు కసితో చూశాడు.

"నన్నెలా ఆపుతావో చూస్తాను", అని రంజన్ మెట్లు దిగి వెళ్ళిపోయాడు.

తలుపుపక్కనే నిలబడివున్న రాణీవైపు అతడు సూటిగా చూశాడు. ఆమె మాట్లాడలేదు. జరిగినదంతా చూస్తూవుండిపోయింది. సైలంట్ విట్నెస్!

అతడు గుమ్మందాటి లోపలకు వెళ్ళాడు.

"రాణీ, యిలారా! నీతో మాట్లాడాలి!" అన్నాడు.

ఆమె తలుపును దగ్గరగా తోసి హాల్లోకి వెళ్ళింది. సోఫాలో కూర్చున్న అతడి పక్కకు నడిచింది.

పైనుంచి కింద దాకా అతడామెను చూశాడు. రాణి రంభలా వుంది. పెళ్ళయి పదేళ్ళయినా ఆమెకు సంతానం లేదు. ఇరవై ఏళ్ళ యువతిలా కనిపిస్తోందామె.

"వాడి నిక్కడకు రానివ్వకు" అన్నాడతను.

"అతడే వస్తున్నాడు."

"తలుపు కొడితే తెరవకు."

"తెర్చిందాకా కొడ్తూనే వుంటాడు" అందామె.

"ఇది నీ భర్తకు తెలిస్తే ఏమవుతుందో ఆలోచించు! పచ్చటి మీ సంసారం నాశనమవుతుంది."

ఆమె మాట్లాడలేదు. ఆమె ఎర్రటి పెదిమలను చూస్తూంటే అతడిలో కామవాంఛ రగులుకుంటోంది.

చెయ్యి పట్టుకుని లాగి ఆమెను తన పక్కనే అతడు

కూర్చోబెట్టుకున్నాడు.

ఆమె వీపుమీద చెయ్యి వేశాడు. అతడి చెయ్యి మెల్లిగా కదిలింది. అణుచుకోలేని ఉద్రేకానికి బానిసై అతడామెను కౌగలించుకున్నాడు. ఎర్రటి ఆమె పెదిమలను ఆవేశంతో ముద్దెట్టుకున్నాడు. ఈ జీవితంలో తనామెను వదలకూడదు!

ఆమె కళ్ళలోకి అతడు ఆకలితో చూశాడు. "రాణీ, ఇటుపైన నేను నీ బానిసను. నా కున్నదంతా నీకే!" అన్నాడతను.

మెరుస్తూన్న ఆమె కళ్ళు అతడి వేళ్ళకున్న వుంగరాల వైపు తిరిగాయి. తన చిన్నవేలి వుంగరం తీసి అతడామె మధ్యవేలుకు పెట్టాడు.

"త్వరలో నీకు మంచి వుంగరాలు చేయిస్తాను" అన్నాడతను.

మళ్ళా అతడామెను కౌగలించుకున్నాడు. "ఎవరేనా వస్తారు. తలుపు దగ్గరగా వేసుంది" అందామె.

అతడు లేచాడు. ఆమెవైపు ఆత్రంగా చూశాడు.

"పది తర్వాత వస్తాను."

"మీ భార్య!" ప్రశ్నించిందామె.

"ఆమె నిద్రపోతుంది. నేనొచ్చి తలుపుమీద మూడు సార్లు తట్టుదాను. వెంటనే తలుపు తెరువు," అని అతడు బయటికి వెళ్ళిపోయాడు.

2

శ్రీనివాసమూర్తి, రాజారావూ భోజనాలు ముగించారు. తల్లి భోజనం చేయలేదు. రెండు దోసెలు తిని, మజ్జిగ తాగింది.

రెండో ఆట సినిమాకి వెళ్తానన్నాడు రాజారావు.

"రాత్రి వస్తావుగా?" అడిగాడు తండ్రి.

"ఏ రెండింటికో వస్తాను."

"నీ తాళంచెవి పట్టుకుపో. నిద్రపోతే నేను లేవలేను." అన్నాడు శ్రీనివాసమూర్తి.

"అలాగే నాన్నా." అన్నాడు కొడుకు రాజారావు.

రాజారావు వయస్సు ఇరవై నాలుగు వుంటుంది. ఇంకా పెళ్ళి కాలేదు. అతడు పొడుగ్గా, బలంగా వుంటాడు, తండ్రిలాగే.

రాజారావు బయటకు వెళ్ళిపోయాక శ్రీనివాసమూర్తి టైము చూశాడు. తొమ్మిది దాటింది.

సరిగ్గా తొమ్మిదిన్నరకు అతడు పాలగ్లాసును భార్యకిచ్చాడు. రహస్యంగా అందులో రెండు నిద్ర మాత్రలను పడేసి కలిపాడు.

"మీరు తాగేరా?" అందామె.

గ్లాసును ఆమెకిచ్చి మరోగ్లాసును అతడు తీసుకున్నాడు. భార్య సూరమ్మ వైపు నవ్వుతూ చూశాడు.

ఆమె వయస్సు యాభై దాటింది. కీళ్ళ నొప్పులతో బాధపడ్తోంది. ఎక్కువగా నడవలేదు. కాళ్ళను కదపలేదు.

ఆమె పాలు తాగేసింది. కాస్సేపట్లో నిద్రపోయింది.

శ్రీనివాసమూర్తి గ్లాస్కోపంచ కట్టుకొని, లక్నో జుబ్బా ధరించాడు. గుడ్డలనిండా సెంటు పులుముకున్నాడు. రాణీతో ఇది తనకు మొదటిరాత్రి!

టైము చూశాడు. 9-45 అయింది. నిమిషాలు యుగాల్లా కదుల్తున్నాయి!

సూరమ్మ పడుకున్న గది తలుపు బయటనుంచి మూసి అతడు తాళం వేశాడు ప్లాటులోంచి బయటకు వెళ్ళి, ముందు తలుపుమూసి తాళం వేశాడు. తటాలున ఆమె ప్లాట్ గుమ్మం ముందుకు వెళ్ళాడు.

తలుపుమీద మూడుసార్లు తట్టాడు. వెంటనే ఆమె తలుపు తెర్చింది అతడు లోపలకు వెళ్ళి తలుపును మూసి గడియలు బిగించాడు.

ఇద్దరూ పడగ్గదిలోకి చేరుకున్నారు. రాణీ పల్చటి సిల్కు మేక్సీ ధరించింది. ఆమె అవయవ సంపద మేక్సీ లోంచి స్పష్టంగా కనిపిస్తోంది.

పరుపుమీద కూర్చుని ఆమెను అతడు దగ్గరకు లాక్కున్నాడు. ఆమె కొంటెగా నవ్వింది.

"రాణీ, యూ ఆర్ లవ్లీ!" అని అతడామెను బలంగా కౌగలించుకున్నాడు.

3

గదిలో ఫ్లోరసెంట్ లైట్ వెల్గుతోంది. పడకకుర్చీలో కూర్చున్న డిటెక్టివ్ వాలి చుట్ట కాలుస్తున్నాడు. అసిస్టెంటు గిరీ ఏవో రిపోర్టులు చూస్తున్నాడు.

టెలిఫోన్ మ్రోగింది. రిసీవర్ని వాలి అందుకున్నాడు.

"వాలి స్పీకింగ్!" అన్నాడు.

"ఇన్స్పెక్టర్ నాయర్ సార్. ఇక్కడొక భయంకరమైన మర్డరు జరిగింది. ఒక్కసారి రాగలరా?"

"ఎక్కడ?"

ఇన్స్పెక్టర్ నాయర్ అడ్రసు చెప్పాడు.

వెంటనే వాలి. అసిస్టెంట్ గిరి అక్కడకు చేరుకున్నారు. శ్రీనివాసా బిల్డింగ్స్!

రోడ్డు వారగా నిలబడి వాలి బిల్డింగ్స్ వైపు చూశాడు. నాలుగంతస్తుల భవనం. కొత్తగా, అందంగా నిర్మించబడింది.

ఇన్స్పెక్టర్ నాయర్ వాలికి నమస్కరించి పైకి తీసుకెళ్ళాడు. వాళ్ళ వెనకనే వెళ్ళాడు గిరి.

అనేకమంది కానిస్టేబుళ్ళు మొదటి అంతస్థులో బిజీగా వున్నారు.

అన్ని ఫ్లాట్లలోని వాళ్ళూ అక్కడ గుమిగూడారు. ఒక్కొక్క అంతస్థులో నాలుగు ఫ్లాట్లున్నాయి. కుడివైపు వున్న భాగంలో వుంది శ్రీనివాసమూర్తి ఫ్లాట్. దాని ఎదురుగా వుంది రాణీ వుండే ఫ్లాట్. అక్కడనుంచే మెట్లు పైకి వెళ్తున్నాయి.

రాణీ ఫ్లాట్ ముందు గుమ్మానికి కొంచెం దూరంలో శ్రీనివాసమూర్తి నేలమీద బోర్లాపడి వున్నాడు. అతడి ఒంటిమీద కాశ్మీర్ శాలువా వుంది.

వాలి పరీక్షగా శవం వైపు చూశాడు. శాలువలోంచి కత్తి దిగింది. వెనుక నుంచి కత్తి గుండెల్లోకి దొల్చుకుపోయి వుండాలి శవం ఒంటిమీదున్న తెల్లజుబ్బా రక్తమయంగా వుంది. కాశ్మీర్ శాలువామీద రక్తం మరకలు.

కాని ఎక్కడా కత్తిలేదు!

ఓ నిమిషం పాటు వాలి చుట్టూ తిరిగి శవాన్ని చూశాడు. గ్లాస్కోపంచ, లక్నో జుబ్బా! ఏదో సెంటు వాసన గాలిలో వ్యాపిస్తోంది.

శ్రీనివాసమూర్తి కుడిచేతి వేళ్ళకు మూడు వుంగరాలున్నాయి. మెళ్లో బంగారం గొలుసుంది. ఎడం చేతికి ఖరీదైన సిటిజన్ వాచ్ వుంది.

జుబ్బా జేబుల్లో డబ్బులేదు. ఒక సిగరెట్ పాకెట్ లైటర్ మాత్రం వున్నాయి. పాకెట్‌లో రెండు సిగరెట్లు మాత్రం వున్నాయి.

అనేకమంది కొంచెం దూరంలో నిలబడి వున్నారు. నడవలో వున్న పోలీసులు వాళ్ళను ముందుకు వెళ్ళనివ్వడం లేదు.

చుట్టపొగ పీల్చి వదుల్తూ నిలబడ్డాడు వాలి. అతడి దగ్గ రిగా వచ్చాడు గిరి.

"వాలిగారూ, యీ నడవాలో చీకటిగా వుంటుందట. ఈ ఫ్లాట్స్‌లో వుండేవాళ్ళతో మాట్లాడి అది కనుక్కున్నాను" అన్నాడు గిరి.

గోడపైనున్న లైటువైపు చూపించాడు వాలి.

"పోలీసులు వచ్చేముందు కొత్త బల్బును పెట్టడంవలన అది వెల్గుతోంది" అన్నాడు గిరి.

"బల్బును యెవరు పెట్టారు?"

"రాజారావు పెట్టాడట."

"ఎవరతను?"

"హత్యచేయబడిన శ్రీనివాసమూర్తి కొడుకు" అన్నాడు గిరి.

"అతడెక్కడున్నాడు?"

"ఆ ఫ్లాట్‌లో" అని శవానికి యెదురుగా వున్న ఫ్లాట్ వైపు చూపించాడు గిరి.

"అక్కడకు వెళ్దాం పద" అన్నాడు వాలి.

వాలి యెదురుగా వున్న ఫ్లాటు హాల్లోకి వెళ్ళాడు. ఒక సోఫాలో ఏడుస్తూ కూర్చున్నాడు రాజారావు.

గది ప్రకాశవంతంగా వుంది. హాల్లో రెండు ఫ్లోర సెంట్ లైట్లు వెల్గుతున్నాయి.

వాలి మెల్లిగా రాజారావు ముందుకు నడిచాడు.

"అబ్బాయి, నీకు తెలిసినదంతా చెప్పు!" అన్నాడు వాలి.

అతడు ఏడ్వడం మాని వాలివైపు చూశాడు. "పదింటి కల్లా నేను గాఢనిద్రలో వున్నాను, సార్. ఎవరో భయంక రంగా అర్చారు. ఆ కేక విని నేను మేలుకున్నాను. బయ

టకు వెళ్ళి చూడాలని పరుగెత్తాను. ముందు గుమ్మం లాక్ తీసి బయటకు వెళ్ళాను. అప్పటికే యిద్దరు ముగ్గురు మనుషులు అక్కడున్నారు. అక్కడ చీకటిగా వుంది. నేల మీద యెవరో పడి వున్నారు. అర్ధచీకటిలో ఆయన నా తండ్రని పోల్చగల్గాను. వెంటనే వెళ్ళి అక్కడ హోల్డర్‌లో బల్బు పెట్టాను. పోలీసులకు ఫోన్ చేశాను" అన్నాడతను.

వాలి టైమ్ చూశాడు. పన్నెండు అవుతోంది. "ఇంత రాత్రివేళ నీ తండ్రి బయట ఏం చేస్తున్నాడు?"

"రాత్రిళ్ళు ఆయన అలా వెళ్ళి బిల్డింగ్ అంతా తిరిగి చూస్తారు. వాచ్‌మన్ సవ్యంగా పనిచేస్తున్నాడో లేదో ఆయన చూస్తూ వుంటాడు."

"అతడిని ఎవరు హత్యచేసుంటారని నీ అనుమానం?" ప్రశ్నించాడు వాలి.

"వాడేసార్, రంజన్. నాన్నగారు వాడిని తిట్టి పొమ్మన్నారు. ఇక్కడకు మళ్ళీ రావద్దన్నారు."

"రంజన్ యిక్కడి కెందుకొస్తాడు?"

"అదంతా నాకు తెలియదు, సార్. నాన్నగారు చెప్పింది మీకు చెప్పాను."

గిరి బయటకు వెళ్ళి కాస్సేపట్లో తిరిగొచ్చాడు. "వాలి గారూ, యీ రెండు తాళంచెవులూ గోడవారగా పడి వున్నాయి" అన్నాడు గిరి.

"అబ్బాయి, ఈ తాళంచెవులు యెవరివి?"

"మావే, సార్. ఒక కీ ముందు తలుపుది, రెండోది నాన్న పడగ్గదిది."

వాలి అతడివైపు సూటిగా చూశాడు.

"ఈ యింట్లో యెవరెవరు వుంటున్నారు?"

"నేను, నాన్న, అమ్మ."

"నీ తల్లి యెక్కడుంది?"

"పడగ్గదిలో ఆమె నిద్రపోతూ వుండాలి."

అతడితో వాలి, గిరి పడగ్గదివైపు నడిచారు. తాళం తెరిచి ముగ్గురూ లోపలకు వెళ్ళారు.

నిద్రబోతున్న సూరమ్మ దగ్గరకు వెళ్ళి ఆమెను పరీక్షగా చూశాడు వాలి.

"అమ్మా! అమ్మా, లే!" అరుస్తూ ఆమెను తట్టాడు రాజారావు.

ఆమె లేవలేదు. ఎంత అర్చినా కాస్తకూడా ఆమెకు మెలకువ రాలేదు.

"నీ తల్లి నిద్రమాత్రలు మింగుతుందా?"

"ఆ అలవాటు లేదు, సార్. పాలు తాగి తర్వాత పడుకొంటారు."

రెండు ఖాళీగ్లాసులు టీపాయిమీద వున్నాయి. వాటిని వాలి పరీక్షించాడు.

ఒక గ్లాసును గిరికిచ్చాడు.

"గిరీ, యిందులో ఏముందో కనుక్కోమను. ఇన్‌స్పెక్టరు నాయిర్‌కి యీ గ్లాసు యివ్వు" అన్నాడు వాలి.

గ్లాసు తీసుకొని గిరి బయటకు పరుగెత్తాడు.

"అబ్బాయి, ఆమెను లేపకు! లేవగలిగినప్పుడు ఆమె లేస్తుంది" అన్నాడు వాలి.

రాజారావు విచారవదనంతో తల్లి మంచం పక్కనే నిలబడ్డాడు.

"నీకు పెళ్ళయిందా?"

"లేదు సార్."

"ఈ బిల్డింగ్ యెవరిది?"

"నాన్నగారిది. ఆయన మందులషాపులు నేను చూస్తు

న్నాను."

"నువ్వింకా యెందుకు పెళ్ళి చేసుకోలేదు?"

అతడు వెంటనే జవాబివ్వలేదు.

"అబ్బాయి, చెప్పు!"

"అమ్మాయి నచ్చితే వాళ్ళు అడిగిన కట్నం యివ్వ లేదు. కట్నం యివ్వగలిగిన వాళ్ళు వున్నారు కాని వాళ్ళ అమ్మాయిలు నాకు నచ్చలేదు."

"మీ నాన్న యెంత కావాలంటాడు?"

"రెండు లక్షలు యిస్తేగాని మా అబ్బాయి పీటమీద కూర్చోడు. అనేవారాయన."

క్షణకాలం పట్టు కాలుస్తూ వాలి మౌనంగా వుండి పోయాడు. గిరి వేగంగా గదిలోకొచ్చాడు

"వాలిగారూ. డాక్టర్ సుధాకర్ గ్లాసును పరీక్షించి పాలలో నిద్రమాత్రలు కలపబడ్డాయని అన్నారు."

వాలి గదిలో తిరుగుతూ కిటికీ దగ్గరకు వెళ్ళాడు. బయటకు చూశాడు. ఎదురుగా వున్న రోడ్డు సోడియమ్ వాపర్ లైట్ల కాంతిలో స్పష్టంగా కనిపిస్తోంది.

బిల్డింగ్ ముందు విశాలమైన ఖాళీస్థలం వుంది. బిల్డింగ్ చుట్టూ ప్రహరీగోడ వుంది.

ఏదో ఆలోచన తట్టి వాలి గబగబా రాజారావు ముందుకు వచ్చాడు.

"అబ్బాయి, రంజన్ యివాళ యిక్కడికొచ్చాడా?"

"పడుకునే ముందు కిటికీలోంచి బయటకు చూస్తూ నిల బడ్డాను. రంజన్ కాంపౌండులోకి రావడం చూశాను. కాని కళ్ళు మూసుకుపోతున్నాయి. నిద్రపోయాను."

పక్కనున్న గిరి చెవులో వాలి ఏదో చెప్పాడు. అతడు బయటకు వెళ్ళాడు.

"రంజన్ యెక్కడుంటున్నాడు?"

"సమీపంలోనే సార్ అతడు దర్జీ పని చేస్తున్నాడు. లేడీస్ అండ్ జంట్స్ టైలర్ అని పెద్ద బోర్డు తగిలించాడు. తనొక రోమియోనని వాడు వూహించుకుంటూ వుంటాడు."

"ఈ బిల్డింగ్‌లో అతడికి యెక్కడేనా జూలియట్ వుందా?" అడిగాడు వాలి నవ్వుతూ.

"ఎదుటి ఫ్లాట్‌లో రాణీ వుంటోంది. ఆమె పెళ్ళయిన స్త్రీ. చాలా మంచిది. ఆమె భర్త టూరింగ్ మెడికల్ సేల్స్‌మన్. టైలర్‌గా రంజన్ ఆమెకు తెలుసు. ఆమె ఫ్లాట్‌కు వచ్చినప్పుడే నాన్నగారు వాడిని తరిమేశారు."

గిరి లోపలకొచ్చాడు.

"పదిన్నర, పదకొండు మధ్య ఆయన మరణించి వుండొచ్చని సుధాకర్ అభిప్రాయపడ్తున్నారు" అన్నాడు గిరి.

"గిరీ, సమీపంలో రంజన్ వుంటాడు. అబ్బాయినడిగి అడ్రసు తెలుసుకుని అతడిని వెంటనే తీసుకురా" అని వాలి అక్కడనుంచి వెళ్ళిపోయాడు బయటకు.

శవం ఫోటోలు తీస్తున్నారు.

"వాలి మరోసారి శవాన్ని పరీక్షగా చూశాడు. ఎవరో వెనుకనుంచి శ్రీనివాసమూర్తిని కత్తితో పొడిచారు. సందేహం లేదు. అప్పుడు శ్రీనివాసమూర్తి యెక్కడ నుంచి యెక్కడకు వెళ్తున్నాడు? మెట్లెక్కి పైకొచ్చి తన ఫ్లాట్ వైపు నడుస్తూండగా యీ హత్య జరిగిందా? అలా అయివుంటే శవం మరికొంచెం ముందుకు పడివుండేది.

ఆలోచిస్తూ చూడసాగాడు వాలి. శవం రాణీ వుండే ఫ్లాట్ ముందు పడుంది. అతడి మెదడులో ఏదో మెరిసింది. రాణీ ఫ్లాట్‌నుంచి శ్రీనివాసమూర్తి తన ఫ్లాట్‌కు వెళ్తుండగా యీ హత్య జరిగి వుండాలి.

పైకివెళ్ళే మేడమెట్లు అక్కడే వున్నాయి. చీకట్లో హంతకుడు మెట్ల పక్కనే దాక్కొని వుండాలి. బయట కొచ్చిన కాస్సేపట్లో వెనకనుంచి అతడిని పొడిచి వుండాలి!

4

రాణీ ఫ్లాట్ ముందు తలుపు మూసివుంది. వాలి తలుపు మీద తట్టాడు. రెండు నిమిషాల తర్వాత తలుపు తెరవ బడింది. వాలి లోపలకు నడిచాడు. ఆమె గాభరాగ హాల్లోకి పరుగెత్తింది. హాల్లోకెళ్ళి ఆమెవైపు చూశాడు వాలి.

పల్చటి సిల్కు మేక్సీలో వుందామె. అతడివైపు ఆమె కళ్ళు చిట్లిస్తూ చూసింది.

"అమ్మాయి, నీ భర్త వూళ్ళో లేడా?" అడిగాడు వాలి.

"లేరు" అందామె.

"అమ్మాయి. నీ ఫ్లాట్ ముందు ఘోరమైన హత్య జరి గింది. అది నీకు తెలుసా?"

"ఏమైంది?" అందామె ఆశ్చర్యపోతూ.

"ఈ బిల్డింగ్ ఓనర్ శ్రీనివాసమూర్తిని యెవరో వెనక నుంచి కత్తితో పొడిచారు. అతడు వెంటనే మరణించాడు" అన్నాడు వాలి.

ఆమె వాలివైపు అమాయకంగా చూపింది. అమాం తంగా అతడి దగ్గర కొచ్చింది. వాలి ఆమెవైపే చూస్తు న్నాడు. ఏదో సెంటు వాసన!

"నేను నిద్రపోయాను. ఏం జరిగిందో నాకు తెలియదు. మీరు చెప్పాక తెలిసింది" అందామె.

"అమ్మాయి, శ్రీనివాసమూర్తి యిక్కడికొచ్చాడా?"

ఆమె మాట్లాడలేదు. గాభరాగా చూస్తోంది.

"నిజం చెప్తే నీకే ప్రమాదం రాదు;"

"ఆయన వచ్చారు. పదినిమిషాల తర్వాత వెళ్ళి

పోయారు."

"ఎందుకొచ్చా డతను?"

"నేను క్షేమంగా వున్నానో లేనో ఆయన చూసి వెళ్తూ వుంటారు "

"ఆ పనికోసం పగలు రావచ్చుగా?"

"ఆయనకు తీరిక రాత్రే చిక్కుతుందేమో!"

ఆమె కళ్ళలోకి చూస్తూ వాలి చుట్టపొగను బయటకు వదిలాడు

"అమ్మాయి. ఆ వుంగరం నీ వేలికి లూస్‌గా వుంది!" అన్నాడు వాలి.

ఆమె మాట్లాడలేదు. వాలి వుంగరంవైపు చూశాడు. ఎస్ అనే యింగ్లీషు అక్షరం వుంగరంమీద చెక్కబడివుంది.

"అమ్మాయి శ్రీనివాసమూర్తి నీకంటె బాగా పెద్ద వాడు. అయినా నీతో అతడికి ఏదో సంబంధం వుంది. అందుకే ఆ రింగు అతడు నీకిచ్చాడు" అన్నాడు వాలి.

"నే నిమ్మనలేదు. ఆయనే యిచ్చారు" అందామె.

"అమ్మాయి. అతడు యివాళ యిక్కడకు యెన్నింటి కొచ్చాడు?"

"పదింటికి."

"ఎప్పుడు వెళ్ళిపోయాడు?"

"10-45 కి" అందామె.

"అతడి కూడా గుమ్మందాకా నువ్వు వెళ్ళావు:"

"వెళ్ళాను. ఆయన బయట వెళ్ళగానే తలుపు మూసి గడియలు పెట్టి లోపలకు వచ్చాను."

"అప్పుడు అతడి కేక నువ్వు వినివుండాలి!"

"విన్నాను. బయటకు వెళ్ళి ఏం జరిగిందో చూసే ధైర్యం లేక గదిలోకొచ్చి పడుకున్నాను."

"కాని నీకు నిద్ర పట్టలేదు!" అన్నాడు వాలి.

"నిద్ర పటలేదు! నిజమే" అందామె.

గిరి హాల్లోకొచ్చాడు. వాలితో ఏదో చెప్పాడు గిరితో వాలి బయటకు వెళ్ళిపోయాడు.

మెట్లదగ్గర రంజన్ నిలబడి వున్నాడు. అతడివైపు వాలి పరీక్షగా చూశాడు.

రంజన్ యువకుడు. అందంగా వున్నాడు—అతడి వయస్సు 24 దాటి వుండదు.

"అబ్బాయి, నువ్వు యివాళ యిక్కడకు వచ్చావా?"

"వచ్చాను, సార్."

"ఎప్పుడు?"

"పదింటికి."

"ఎందుకొచ్చావు?"

"నాకు నీతులు చెప్పే ముసలాడు ఎంత నీతిపరుడో తెలుసుకోడానికి!" అన్నాడతను.

"అతడు నీతిపరుడు కాడా?"

రంజన్ పెదిమలు వణికాయి.

"నన్ను అతడు తిట్టి తరిమేశాడు. ఆమె ఫ్లాట్లోకి దూరి కాలం గడుపుతున్నాడు."

"నీకెలా తెలుసు?"

"చీకట్లో నిలబడి అంతా నేను యెన్నిసార్లో గమనించాను, సార్. నడవలో చీకటిగా వుండేందుకు అతడే బల్బును తీసేశాడు!" అన్నాడు రంజన్.

"రాణీ అంత దిగజారిందా?" అడిగాడు వాలి.

రంజన్ వాలివైపు చూశాడు.

"ఆమె దిగజారిందని నేననను, సార్. ఆమె వయ

స్పిలో వుంది భర్త యెప్పుడోకాని యింట్లో వుండడు. నాతో పరిచయమైంది. నేనామె యింటికి రాత్రిళ్ళు రహస్యంగా వెళ్ళేవాడిని ఇది చూసి అతడు నన్ను తిట్టి గెంటేశాడు. ఆమెను అతడు ఆక్రమించుకోసాగాడు."

వాలి అతడివైపు సూటిగా చూశాడు.

"అబ్బాయి, అతడిని కసితో చంపావా?"

రంజన్ వులిక్కిపడ్డాడు.

"నేను యిక్కడకు రావడం అతడి కొడుకు రాజారావు కిటికీలోంచి చూశాడు నేను పైకి వచ్చాను. తలుపుతెర్చి రాజారావు బయటకు వచ్చాడు. అతను నన్ను చూడ్డం నా కిష్టం లేదు నేను వెంటనే క్రిందకు దిగి నా యింటికి వెళ్ళిపోయాను."

"అప్పుడు టైమెంత అయివుంటుంది?"

"10-45 అనుకొంటాను."

"టైమ్ నీకెలా తెలుసు?"

"గేటు దగ్గరుండే వాచ్‌మన్ నన్ను టైము అడిగాడు: అతడికి 10-40 అని చెప్పాను. నేను యింటికి చేరుకునే సరికి 10-45 అయివుండాలి."

వాలి గబగబా శ్రీనివాసమూర్తి ఫ్లాట్‌లోకి పరుగెత్తాడు. వెనకనే గిరి, ఇన్‌స్పెక్టర్ నాయర్ వెళ్ళారు.

రాజారావు కెదురుగా వాలి నిలబడ్డాడు.

"అబ్బాయి. నువ్వు ఘోరమైన పాపం చేశావు. నీ తండ్రిని చేతులారా చంపావు!" గద్దించాడు వాలి.

అతడు తృళ్ళిపడ్డాడు.

"ఏమిటి సార్, మీరు అనేది?" అన్నాడతను.

"అబ్బాయి, నీకు పెళ్ళికాలేదు. నీకు రాణీతో సంబంధం వుంది అదంతా ఆమె చెప్పింది...."

"ఆమెతో సంబంధం వుంటే వుండొచ్చు. కాని నా తండ్రిని నేను చంపలేదు" అన్నాడు రాజారావు, ఏడుస్తూ.

వాలి అతడివైపు సూటిగా చూశాడు. "అబ్బాయి, రంజన్ పైకి వస్తూంటే కిటికీలోంచి నువ్వు చూశావు. రాణి ఫ్లాట్‌లో రంజన్ వున్నాడనుకొన్నావు. మెట్లపక్కనే దాక్కున్నావు. తలుపు తెరవబడింది. అక్కడ చీకటిగా వుంది. శాలువా ముసుగులో వున్న వ్యక్తి బయటకొచ్చాడు. అతడు రంజన్ అని నీ ఊహ! రాణి నీకు స్వర్గాన్ని చూపించింది. మరొకళ్ళు ఆ స్వర్గాన్ని అనుభవించడం నువ్వు భరించలేకపోయావు. కత్తిని పైకెత్తి వెనకనుంచి పొడిచేశావు! అతడు భయంకరంగా అర్చాడు. అతడు నీ తండ్రని అప్పుడు గుర్తించావు! కత్తి దిగిపోయింది. అప్పుడు చేయగలిగిందేమీ లేదు. నీ ఫ్లాట్‌లోకి పరుగెత్తావు. కత్తిని యెక్కడో దాచి అప్పుడే నిద్ర లేచినట్లు బయట కొచ్చావు!" అన్నాడు వాలి.

"ఇదంతా మీకెలా తెలుసు?" అన్నాడు రాజారావు.

"రాణి అంతా చూసింది. మాకు చెప్పింది!" అన్నాడు వాలి.

"వాలిగారూ, నేను పాపిని. నా తండ్రికి ఆమెతో సంబంధ ముందని నాకు తెలియదు. ఆమె ఫ్లాట్‌నుంచి రంజన్ వస్తున్నాడనుకొన్నాను. కసితో అతడిని పొడిచే శాను. తర్వాత జరిగింది తెల్సుకొని వెక్కి వెక్కి ఏడ్చాను" అన్నాడు రాజారావు.

వాలి సగర్వంగా ఇన్‌స్పెక్టర్ నాయర్‌వైపు చూశాడు. "నాయర్ భాయ్, శ్రీనివాసమూర్తిని చంపిన హంతకుడు అతడే. అరెస్టు హిమ్" అన్నాడు వాలి.

ఇన్‌స్పెక్టర్ నాయర్ అతడి చేతులకు బేడీలు వేశాడు □

ఎమ్.డి.చైతన్య

రక్తపు బిందువులు

ఆ వ్యక్తి దాదాపు ఆరు అడుగుల రెండు అంగుళాల ఎత్తువుంటాడు. ఎత్తుకు తగిన లావున్నాడు. గడ్డం బాగా పెరిగివుంది. దుస్తులు కొంచెం మాసివున్నాయి. ఎర్రని మేనిచ్చాయ. తీక్షణమైన కళ్ళు.

అతను రోడ్డుమీద వేగంగా నడుస్తున్నాడు.

ఎంత వేగంగా నడుస్తున్నాడంటే—అచ్చం ఒలింపిక్ నడక పందాల్లో పాల్గొంటున్న వ్యక్తిలా అంత పొడవాటి వ్యక్తి రోడ్డుమీద అలా నడుస్తువుంటే కొంతమంది అతని కేసి విచిత్రంగా చూస్తున్నారు. అతను ఎవరినీ పట్టించుకోవడంలేదు. ఈ విశాల నగరంలో తానొక్కడే వున్నట్లు ఫీలవుతున్నట్లుంది—అతని వాలకం. ఎవరో అతన్ని 'భేతాళుడు' అని కామెంట్ చేస్తున్నారు.

"గురూ, అలా రోడ్డుమీదుగా వెళ్ళే అతను, కొంప అంటుకుపోతున్నట్లు. ఏమిటలా పరుగులు తీస్తున్నాడు" అని బస్టాపులో నిల్చున్న ఒక వ్యక్తి తన మిత్రుణ్ని అడుగుతున్నాడు.

"ఏదైనా అర్జంటు పని వుండివుంటుంది" అన్నాడతను.

"అర్జంటు పని వుంటే ఆటోలో వెళ్ళొచ్చుగా?" సందేహం వెలిబుచ్చాడు.

"బహుశా జేబులో డబ్బులు లేవేమో!"

"అతను అంత పొడుగ్గా వున్నందుకు, గడ్డం పెంచకుండా వుండివుంటే, అందంగా వుండేవాడు కదరా!"

"నీ మొహంలే, మేధావులంతా అలాగే వుంటారు. షేవింగు చేసుకోవాలంటే మనకు యెంత టైం పడుతుందంటావ్?"

"ఓ పావుగంట పడుతూ వుండొచ్చు!"

"రోజుకు కేవలం గడ్డం గీక్కోవడానికే పావుగంటను ఖర్చుచేస్తే—ఈ లెక్కన నెలరోజులకు దాదాపు ఏడున్నర గంటలు ఖర్చుచేస్తాము. ఏడాదికి ఎనభై నాలుగు గంటలు ఖర్చు. అంటే దాదాపు మూడున్నర రోజులన్న మాట. ఇలాగే మన జీవితకాలంలో ఎన్ని రోజులు గడ్డం గీక్కోవ

దానికి ఖర్చు చేస్తామో. ఆలోచిస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఇటు సమయము వృధా అవుతుంది, అటు డబ్బు వృధా అవుతుంది. కనుక మేధావులంతా గడ్డాలు పెంచుతూ వుంటారు. రవీంద్రనాథ టాగూరు, కారల్ మార్క్స్, ఐన్‌స్టీన్ మొ॥ న వారందరికీ చాలా పొడవాటి గడ్డాలు వుండటం నువ్వు గమనించే వుంటావు'' అంటూ అతను ఇంకేదో చెప్పబోయాడు

"ఒరేయ్. ఆపరా నీ వీరస్తుతి! నిన్ను కదిలిస్తే చాలు ఎడాపెడా వాయించడం మొదలెడ్తావు'' అంటూ విసుక్కున్నాడు.

భేతాళుడు తన నడక వేగాన్ని ఇంకా పెంచాడు

అతను వున్నట్టుండి పరిగెత్తడం మొదలుపెట్టాడు. జనం అతన్ని ఆశ్చర్యంగా పరికిస్తున్నారు.

ఓ రెండు ఫర్లాంగులు పరిగెత్తి అలసిపోయి—ఓ చోట కాస్సేపాగి—వెనక్కి మళ్ళి చూసాడు. అతను మళ్ళీ నడక ప్రారంభించాడు.

ఆ బజారు చాలా బిజీగా వుంది వేగంగా వెళ్ళే కార్లు, బస్సులు. స్కూటర్లు, సైకిల్ మోటార్లు, ఆటోలు, రిక్షాలు, వీటికి తోడు క్రిక్కిరిసిన జనం. ఎవరి పనుల్లో వాళ్ళు వున్నారు.

రోడ్డు కిరువైపులా ఖరీదైన షాపులు....బంగారం షాపులు, వజ్రాల షాపులు. బట్టల షాపులు, ఫర్నీచర్ షాపులు, జోళ్ళ షాపులు, గడియారాల షాపులు, రోడ్డు మీదుగా నడిచివెళ్ళే సామాన్య మానవుడిని అందంగా అలంకరించుకున్న వెలయాల్లలాగె ఆకర్షిస్తున్నాయి.

భేతాళుడు వాటన్నింటిని పరిశీలిస్తూ—నడుస్తూ వున్నాడు.

ఓ పల్లెటూరి వ్యక్తి—ఆ దుకాణాల వైభోగాన్ని తిల

కిస్తూ—వేగంగా ముందుకు సాగిపోతువున్న భేతాళుడ్ని ఢీ కొట్టాడు. అతని చేతిలోవున్న సద్దిమూట. బట్టలమూట కిందపడిపోయాయి. ఆ పల్లెటూరి వ్యక్తి జరిగినదాన్ని ఏమీ పట్టించుకోకుండా—సద్దిమూటను, బట్టలమూటను సర్దుకోవ డంలో మునిగిపోయాడు.

తనను ఢీ కొట్టడమే కాకుండా—కనీసం సారీ కూడా చెప్పని ఆ పల్లెటూరి వ్యక్తిమీద 'భేతాళుడి'కి చెప్పరానంత కోపమొచ్చింది. అతని కాలర్ పట్టి అమాంతంలేపి—మూతి మీద గుద్దాడు.

ఆ పల్లెటూరి వ్యక్తి కళ్ళు బైర్లు కమ్మి కింద పడి పోయాడు.

జనం ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డారు.

'భేతాళుడు' అదేమీ పట్టించుకోకుండా—మళ్ళీ నడక ప్రారంభించాడు.

నల్లటి తారురోడ్డును. దానిమీద పరిగెత్తుతున్న వాహనా లను గమనిస్తూ—దుకాణాల నుదుటిమీద ఇంగ్లీ షులో రాసివున్న సైనుబోర్డులన్నీ చదివేస్తున్నాడతను అప్రయత్నంగా.

ఇది తెలుగుదేశం. తెలుగురాష్ట్ర రాజధాని. అయినా తెలుగులో ఒక్క సైనుబోర్డు కూడా కనిపించక పోవడం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించడంలేదు ఆ షాపులు తెలుగు భాష ఒక్కటే తెలిసినవారికి ఏ మాత్రం వుపయోగపడవు అని అతనికి అప్రెడి తెలుసు కాబోలు. అందుకే అతను ఆశ్చర్యపోవడంలేదు.

అప్పుడే నిండు చూలాల్లా వున్న ఒక ఆర్.టి.సి. సిటీ బస్సు మెరుపువేగంతో రోడ్డుమీద పరుగెత్తుతూ వుంది. బస్సులోని ప్యాసింజర్లంతా కందిరీగల్లా, చీమల్లా ఈగల్లా

పుట్‌బోర్డు మీదనే వ్రేలాడుతున్నారు.

పుట్‌బోర్డుమీద వ్రేలాడుతున్న ఒక ప్యాసింజరుకు అతను పట్టుకున్న రాడ్ జారిపోయి వెల్లకిలా రోడ్డుమీద పడిపోయాడు పడిపోయిన ప్యాసింజర్‌ను పట్టించుకోకుండా సిటీబస్సు తన దారిన తాను పోతోంది పడిపోయిన ప్యాసింజరు బ్రతికేవాడో లేదో తెలియదుగానీ—అంతలో వెనుక నుండి వేగంగా వస్తున్న ఒక కారు అతని ప్రాణాలను గద్దలా తన్నుకుపోయింది.

తునాతునకలైన ఆ ప్యాసింజరు శవాన్ని, రక్తపు మడుగునీ చూసి అతడు నిలబడలేక అక్కడినుండి కదిలాడు. మళ్ళీ అతినికి ఏదో గుర్తొచ్చి—నడక వేగం హెచ్చించాడు. అలా కొన్ని నిముషాలు నడిచాడో లేదో మళ్ళీ పరుగు లంకించుకున్నాడు.

పరిగెడుతున్న అతని గమనించి ఓ ఆటోవాలా ఆపి—"సాబ్, ఆటో చాహియే?" అని ప్రశ్నించాడు.

"హాఁ!" అన్నాడతను.

"బైఠియే!" అతను ఆటోలో కూర్చుంటూ ఆహ్వానించాడతన్ని.

భేతాళుడు లోపల కూర్చున్నాడు.

"ఎక్కడికి వెళ్ళాలి!" ఉర్దూలో అడిగాడు.

"ఖైరతాబాద్!" అన్నాడు.

ఆటో ముందుకురికింది.

2

పరుగెత్తి .. పరుగెత్తి ...అతను అప్పటికే అలసిపోయి వున్నందువలన—ఆటోలో కూర్చోగానే హాయి అనిపించింది అందులో అతను ఫ్రీగా కూర్చొని—పరిసరాలను గమనిస్తున్నాడు తాపీగా.

రకరకాల షాపులను గమనిస్తూ—పరిగెడుతున్న వైపు బోర్డులను చదవడానికి ప్రయత్నిస్తూ — ప్రయాణిస్తున్నాడతడు.

ఓ అరగంట ప్రయాణం తర్వాత—ఆటో ఏ.జీ. ఆఫీసు దగ్గరికొచ్చింది.

"మీరా టాకీసు వైపు తీసుకెళ్ళండి!" అన్నాడు భేతాళుడు.

ఆటో మీరా టాకీసు సమీపానికి వచ్చిన తర్వాత— ఆటో డ్రైవరు స్లో చేసి — "దిగుతారా?" అన్నట్లుగా చూశాడు.

"ఆగె లైబ్రరీ హై, ఉదర్ లే జావో!" అన్నాడు.

ఆటో ముందుకురికింది.

మూడు నిముషాల తర్వాత లైబ్రరీ సమీపంలో రైలు పట్టాల అవతల ఆటో ఆగింది.

"ప్లీజ్ వెయిట్ హియర్! ఐ విల్ కమ్ విత్ఇన్ ఫైవ్ మినిట్స్!" అంటూ వడివడిగా అడుగులు వేసుకుంటూ సమీపాన్నే వున్న 'సి' టైపు క్వార్టర్సులోకి వెళ్ళాడు

ఆటోవాలా అతను వెళ్ళినవైపే చూస్తూ నిల్చున్నాడు.

మూడు నిముషాలు దాటాయి.

అన్నట్లుగానే అతను ఐదు నిమిషాలలోపు ఆటో దగ్గరికి వచ్చేసాడు.

అతని వాలకం చాలా సీరియస్‌గా వుంది.

అలసిపోయినవాడిలా కనిపించాడు.

ఆటోవాలా ఆలోచించడం మొదలుపెట్టాడు. అతను యెక్కడికి వెళ్ళాడు? ఈ మూడు నిముషాల్లో అతను ఏం చేసి వుంటాడు?

భేతాళుడు డబ్బులిచ్చి పంపిస్తాడేమోనని ఆటోవాలా ఆశగా అతనివైపు చూశాడు.

అతను ఆ ప్రయత్నమేమీ చేయకుండా—ఆటోలో కూర్చుంటూ—"చలో. ఎర్రమంజిల్ కాలనీ జాయింగే?" అన్నాడు.

ఆటో స్టార్టయ్యింది.

కొద్దిదూరం వెళ్ళాక ఆటో టుర్.... టుర్ ....మంటూ శబ్దంచేస్తూ ఆగిపోయింది.

ఆటోడ్రైవర్ బాయ్‌నెట్ తెరిచి చూసాడు. ఓ అయిదు నిముషాలు అటూ ఇటూ కెలికి—

"ఆటో పాడయిపోయింది సార్! ఫేర్ చెల్లించి, వెళ్ళిపొండి!" అన్నాడు.

భేతాళుడు ఉగ్రనరసింహావతారం దాల్చినట్టు పోజు పెట్టాడు.

"ఏం, నఖరాలు చేస్తున్నావా? స్టార్టుచేసి చూడు!" అని కోప్పడ్డాడు.

అతని వాలకం చూసి—ఆటోవాలా కాస్త భయపడి పోయాడు

ఎర్రమంజిల్ కాలనీ తర్వాత ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్ళకూడదని మనసులో తీర్మానించుకొని— ఆటోవాలా ఆటోను స్టార్టుచేసి చూసాడు.

ఆటో స్టార్టయ్యింది!

నిజానికి ఆటో పాడవలేదు. ఊర్కే అలా నటించాడు. భేతాళుడి ప్రవర్తన ఎందుకో అతనికి అనుమానంగా తోస్తోంది. అందుకే అతన్ని వదిలించుకుందామని ఆలోచిస్తున్నాడు.

కొద్దిసేపట్లోనే ఆటో ఎర్రమంజిల్ కాలనీ చేరుకుంది.

భేతాళుడు ఆటో దిగి—"ఆప్ తోడిదేర్ యహా ఇంతె జార్ కియాకరో. మై అభీ ఆవుంగా" అంటూ సమాధానం కొరకు వేచిచూడకుండా, కాలనీలోకి దారితీశాడు.

ఆటోవాలా అసహనంగా అతనికొరకు యెదురుచూస్తూ నిల్చున్నాడు. ఎందుకో ఆ వ్యక్తిమీద అతనికి అనుమానం కలగసాగింది.

ఖైరతాబాదులోలాగా, అయిదు నిముషాల్లో వస్తాడేమో నని ఎదురు చూసాడు.

అయిదు నిముషాలు గడిచిపోయాయి.

అతని జాడలేదు—

పది నిముషాలు గడిచాయి. భేతాళుడు రోడ్డు మలుపులో బయటికి వచ్చాడు.

ఆటో డ్రైవర్ ఆ వ్యక్తి వాలకం చూసి కంగారుపడి పోయాడు. దయ్యాన్ని చూసినట్లు బెదిరిపోయాడు. అతను కడుభయంకరంగా వున్నాడు. వంటినిండా రక్తం పులుము కున్నాడు. ఆ స్థితిలో అతన్ని చిన్నపిల్లలు చూస్తే—జడుసు కొని జ్వరం తెచ్చుకుంటారు.

3

ఆటోడ్రైవరుకు వెన్నులోంచి భయం పుట్టుకొచ్చింది. కిరాయి పోతేపోయింది ఆటో తీసుకొని పారిపోదామను కున్నాడు.

ఆ ఆలోచన రాగానే అతను ఆటోలో కూర్చొని స్టార్ట్ చెయ్యడానికి ప్రయత్నించాడు.

కానీ—ఆటో వెంటనే స్టార్ట్ కాలేదు.

అతను భయంతో వణికిపోతున్నాడు.

ఈలోగా ఆ వ్యక్తి రానేవచ్చాడు.

ఆటోలో కూర్చుంటూ—"లెట్ గో. క్విక్!" అన్నాడు.

అతని అదృష్టం. ఆటో వెంటనే స్టార్టయ్యింది.

కొద్దిసేపట్లోనే కాలనీలోనుంచి రోడ్డుమీదికి వచ్చింది.

"ఎటువైపు వెళ్లాలి!" అన్నట్టు చూసాడు.

"బేగంపేట ఏర్‌పోర్టు."

"నేను అటువైపు రాను. ఇక్కడ దిగి వేరే ఆటో చూసుకోండి! లేదా, బస్సులో వెళ్ళండి!" అన్నాడు ఆటో ఆఫ్ చేసి

"రావా?" క్రూరంగా చూసాడు భేతాళుడు.

"రాను, ఫేర్ యిచ్చెయ్యండి!" దబాయించాడు ఆటోవాలా.

"బాస్టర్డ్ రావా?" అంటూ మూతిమీద బలంగా గుద్దాడు.

ఆటోవాలా రోడ్డుమీద పడిపోయాడు.

జాడిచ్చి మరోతన్ను తన్నాడు.

ఆలస్యం చేస్తే—తన ప్రాణాలు పోతాయని భయపడి—"నన్ను కొట్టకండి, వస్తాను....వస్తాను...." అంటూ ఠక్కీమని వచ్చి ఆటోలో కూర్చొని స్టార్ట్ చేసాడు.

అప్పటివరకు సీరియస్‌గా వున్న ఆ వ్యక్తి విజయ గర్వంతో నవ్వాడు.

అతను నవ్వడం యింకా పూర్తి కానేలేదు. ఆటో తిన్నగా వచ్చి—పంజాగుట్ట పోలీసుస్టేషనులోకి దూరిపోయింది.

ఆటోవాలా మెరుపువేగంతో దిగిపోయి—"ఆటోలో హంతకుడున్నాడు పట్టుకోండి....పట్టుకోండి!" అంటూ కేకలు వెయ్యడం మొదలెట్టాడు.

పోలీసులు ఆటోను చుట్టుముట్టి—ఆ వ్యక్తిని అరెస్టు చేసారు.

అతని వాలకం కడుభయంకరంగా వుంది.

అతను వేసుకున్న తెల్లగుడ్డలు, రక్తసిక్తమై ఎర్రగా వున్నాయి. ముఖంమీద కూడా రక్తపు బిందువులు పడి మరింత భయంకరంగా కనిపిస్తున్నాయి.

భేతాళున్ని లాకప్‌లో పడవేసారు.

ఎంక్వయిరీ చేయగా—అతను చాలా ప్రమాదకరమైన పిచ్చితో బాధపడుతూ—ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్ నుండి తప్పించుకు వచ్చాడని, ఆటోలో వెళ్ళిన అతను ఖైరతాబాదులో ఒకరు, ఎర్రమంజిల్ కాలనీలో ఇద్దరు అమాయకులైన ఇల్లాళ్ళను అకారణంగా పొట్టనపెట్టుకున్నాడని తెలిసింది. □

విందు భోజనం



ఆరని మరకలు

భారతీదేవి

కేసు పరిష్కారమై హత్యానేరంపై నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపబడినా ఇన్‌స్పెక్టర్ శ్రీరాం మస్తిష్కంలో చేరి వజ్రదొండ పురుగులా తొలిచేస్తున్న ఆ మిస్టరీ మాత్రం యెంత పరిశోధించినా అంతుచిక్కటం లేదు.

ఆ కేసుకూడా అతి సాధారణంగా మొదలయింది. కొంటి

నెంటల్ హోటల్‌నుండి మర్డర్ జరిగిందని ఫోన్‌కాల్. అక్కడ విశాలమైన డబుల్‌సూట్‌లో బెడ్ పక్కనే నేలపై తివాసీమీద నగ్నంగా యువకుడి శవం గడ్డకట్టిన రక్తం మడుగులో బోర్లా పడివుంది.

ఫొటోగ్రాఫరు ఫొటోలు తీసుకున్నాక వేలిముద్రల నిపుణుడి పనికూడా ముగిసింది. ఇన్‌స్పెక్టర్ శ్రీరాం బెడ్‌వద్దకు వెళ్ళి బెడ్ బాగా నలిగివుండటం మధ్యలో కొంతమేర తడిగా, జిగురుగా వుండటం గమనించాడు. ఆ బెడ్‌షీటును కూడా ఫోరెన్సిక్ నిపుణుల వద్దకు పంపించాడు.

తనతో వచ్చిన పోలీసు కుక్కలు అక్కడి వాసనలన్నీ పసిగట్టేవరకూ ఆగి ఇన్‌వెస్టిగేషన్‌కు బయల్దేరాడు. ఆ కుక్కలు జాడలు తీసి అదే నగరంలో వుండే ఇంటస్ట్రియలిస్టు శంకరం ఇంటికిదారితీసి, అతను కనిపించగానే గొలుసులు తెంపుకునే ప్రయత్నంచేసి అతనిపై దూకబోయాయి.

ఇల్లంతా శోధించగా ఒక సైలెన్సరు అమర్చిన రివాల్వరు దొరికింది. శంకరంపై కేసు నమోదుచేశారు.

ఫోరెన్సిక్ రిపోర్టులో హతుడు సుబ్బారావుపై ప్రయోగించబడిన తూటా శంకరం రివాల్వర్‌నుండే పేల్చబడిందని రుజువుకాగా అతనికి లైఫ్ సెంటెన్సు విధించారు కోర్టువారు.

కాని, హతుడు చనిపోయిన గంటలోగానే పరిశోధన మొదలైనప్పుడు ఇంకా బెడ్‌పై తడి ఆరని మరకల రహస్యం? ఫోరెన్సిక్ రిపోర్టు ప్రకారం అది ఫ్రెష్‌గా ఒక జంట రతి జరిపినప్పుడు ఏర్పడినదని తెలిసింది. అంతేకాక ఆ స్పెర్మ్ హతుడు సుబ్బారావుది కాదని గూడా తెలిసింది.

అంటే హత్య జరిగిన తరువాత అంత భీభత్సకర వాతా

వరణంలో సంభోగం జరిపిన ఆ జంట హత్యకు ప్రత్యక్ష సాక్షులా? ఐతే వారెవరు? జరిగిన హత్యలో వాళ్ళ పాత్ర ఏమిటి? ఎందుకు తప్పించుకుపోయారు?

హతుడు సుబ్బారావుగూడా యువకుడే గనుక హత్య జరగక ముందు ఆ పని జరగటం అసంభవం. అంటే హత్య జరుగుతున్నప్పుడు ఆ జంట అదే గదిలో రహస్యంగా దాగి వుండాలి. ఐతే యెందుకు? వివిధ రిపోర్టుల ప్రకారం ఆ గదిలో ముగ్గురు మగవాళ్ళు, ఒక స్త్రీ సంచరించినట్లు తెలుస్తోంది. సంఘటనలు జరిగిన క్రమంలో ఈ మిస్టీరియస్ మిస్సింగు లింకు ఏమిటి?

మూడు నెలలుగా తనను వేధిస్తున్న ఈ మిస్టరీని ఎవరితోనైనా పంచుకోకపోతే తనకు మనశ్శాంతి వుండదు. అందుకే ఇన్‌స్పెక్టర్ శ్రీరాం సాయంత్రం తన ఫ్రెండు మదన్ ఇంటికి వెళ్ళాడు.

మదన్‌తో ఆ కేసు వివరాలన్నీ జెప్పి, అంతు దొరకని ఆ మిస్టరీని గూడా చర్చించాడు.

"ఒరే శ్రీరాం! నిజమైన హంతకుడు దొరికాడు. వాడికి తగిన శిక్ష పడింది. ఇంకా అనవసరమైన విషయాలపైన నీ చురుకైన బుర్రను పాడుచేసుకుంటే మొద్దుబారుతుంది. అందువల్ల కప్‌బోర్డులో స్కెలిటన్లు లాగకు!"

"అంతే నంటావా"

"ఆహా! అంతే! నీ విలువైన సమయాన్ని ఇంకా పరిష్కారం కాని కేసులకు వెచ్చించు."

సలహాకు థాంక్సు చెప్పి తేలికపడిన మనసుతో శ్రీరాం వెళ్ళిపోయాడు. కాని, మదన్ స్మృతిపథంలో మరుగుపడిన ఆ సంఘటనలు సినిమారీలులా కదిలిపోసాగాయి.

* * *

ఆఫీసులో పని చేసుకుంటున్నవాడల్లా సుబ్బారావు ఎందుకో తలెత్తి చూసేసరికి వాతావరణం అంతా ఎలక్ట్రిక్ స్పార్కులు చిమ్ముతున్నాయి. అక్కడి మగవాళ్ళందరి ఇనప చూపులు ఒక మేగ్నెట్‌కు అతుక్కుపోయాయి. ఎవరా మేగ్నెట్? ఏమా కథ? — అనుకునేలోపల సుబ్బారావు చూపులు గూడా ఆ మేగ్నెటిక్ అమ్మాయికి అతుక్కుపోయాయి.

పల్చని పింక్ కలరు ఫారిన్ నైలెక్సు చీరలో అదేరకం బ్లౌజులో ఆ అమ్మాయి దివినుండి భువికి దిగివచ్చిన అప్సరసలా వుంది. అవసరమైనంత మేరకే ఆచ్ఛాదించిన ఆమె పల్చని బ్లౌజులోంచి బ్లాక్ బ్రా పొంకమైన కచ్చుల కాంటూర్లు దిద్ది చూపుతోంది ఇంకా అంతకు మించి దిగువకు కట్టడం అసాధ్యమనిపించేలా నడుమును అతుక్కుని వున్న చీరకూ బ్లౌజు దిగువ భాగానికీ మధ్యగల రెండు జానల నున్నటి శరీరంలో లోతైన బొడ్డుపై ఆచ్ఛాదన లేదు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఆ అమ్మాయి ఏ మగాడినైనా పిచ్చెక్కించేలా అలంకరించుకుంది.

"పేరు మంజుల. నువ్వు వారం లీవు పెట్టిన సమయంలో మన ఆఫీసులో జాయినయింది"—చెవిలో గుసగుసలాడాడు జలస్సరాయుడు మదన్.

"ఇంకా?"

"భర్త పెద్ద బిజినెస్ మాగ్నేట్. ఆవిడ కరాటే ప్రదర్శన చూపి మెచ్చుకుని పెళ్ళిచేసుకున్నాడు"

"ఏమిటీ! ఈ సుకుమారికి మార్షల్ ఆర్ట్సు వచ్చా!"

"ఔను. ఆ రీజన్ వల్లనే కాలక్షేపానికి ఈ ఉద్యోగం చేస్తే అభ్యంతరం చెప్పలేదు. పిచ్చివేషాలు వేసే మీసాల

రాయుళ్ళకు జవాబు చెప్పగలదు గనుక."

"తెలివిలేని మగాళ్ళు యెప్పుడూ దెబ్బలు తింటారు."

"అంటే?"

"జాగ్రత్తగా ఎప్రోచ్ ఐతే ఆమెను అనుభవించడం అసాధ్యం కాదు."

"ఓరి నీ అసాధ్యం కూలా! పెద్ద కాసనోవాలా మాట్లాడుతున్నావ్. మీడియం హైటూ, చామనఛాయా, బిలో ఏవరేజిగాడివి—ఏ విధంగా చూసినా ఏ స్పెషాలిటీలేని నువ్వేనా ఆ మాట అంట!"

"నీ జీతం నా జీతం పందెమా? ఆమెను నేను లొంగ దీసుకుంటానని!"

"మరి నాకు ఎవిడెన్సు?"

"నీ కళ్ళ యెదుటే!"

"ఇంకా నాకు నమ్మకం కలగటం లేదు. పందానికి నేను రెడీ నీకు నెలరోజులు గడువిస్తాను."

* * *

భోజనంచేసి హోటల్‌లోని ఏసీ రూంలో విశాలమైన డబుల్ బెడ్‌పై హాయిగా అదమరిచి నిద్రపోయాడు మదన్. ఒంటిమీద నూలుపోగు లేకుండా దుప్పటి ముసుగుతన్ని పడుకోవటం అతని హాబీ అలా యెంతసేపు నిద్ర పోయాడో తెలీదు. తలుపు 'క్లిక్' మనే శబ్దానికి తెలివి వచ్చి గాఢాంధకారంలో పక్కనే వున్న 'వార్డురోబ్' లోకి దూరాడు.

ఎవరో తలుపు తెరుచుకుని లోనికి వచ్చి తలుపువేశారు స్విచ్ వెయ్యగానే గదంతా కాంతితో నిండింది. సుబ్బారావు, మంజుల!

తన కళ్ళను తనే నమ్మలేక పోయాడు మదన్.

"హాట్సాఫ్ సుబ్రావ్!" — మనసులోనే అనుకున్నాడు ప్రశంసాపూర్వకంగా.

సుబ్బారావు మంజులను బెడ్ వద్దకు తీసుకువెళ్ళాడు. ఇద్దరూ నిల్చునే వున్నారు. ఆమెను కౌగిలించుకుని చుంబించాడు. నెమ్మదిగా ఆమె పూర్తి అందాలను చూసే ప్రయత్నం చేశాడు క్రమంగా చీర, బ్లౌజు, బ్రా, లంగా ఊడిపడ్డాయి. మంజుల అతనిని అన్ డ్రస్ చేస్తోంది

ద్విగుణీకృతమైన ఆమె నగ్నసౌందర్యం తెరచాటు నుండి చూసే మదన్‌ను పిచ్చెత్తిస్తోంది "ఎంత పెర్‌ఫెక్షను" అనుకున్నాడు.

వాళ్ళిద్దరూ గాఢ పరిష్వంగంలో బెడ్‌పై చేరి సుదీర్ఘంగా పెదవులపై ముద్దుపెట్టుకున్నారు. మంజుల కోరికతో దహించుకుపోతూ సుబ్బారావుని గాఢంగా హత్తుకుంది. లైవ్ బ్లూఫిల్మ్ చూడటానికి మదన్‌లో టెన్షన్ పెరిగింది.

అదే సమయంలో తలుపు "క్లిక్" మంది. సుబ్బారావు గాభరాగా లేచాడు. తలుపు తెరుచుకునే లోపల మంజుల లేడిపిల్లలా గెంతి దగ్గరే మసకచీకట్లో వున్న 'వార్డురోబ్' లో దూరి నిలబడింది. అందులో అప్పటికే మదన్ వున్నాడు. మదన్‌కు యెదురుగా నిలిచిన మంజుల శరీరం తప్పనిసరిగా అతనికి హత్తుకుపోయింది. ఆ హఠాత్ సంఘటనకు ఆమె విస్తుపోయింది. పురుష స్పర్శ నుండి తప్పించుకునే సమయంగాని, చోటుగాని లేవు.

అంతలో — తలుపు తెరుచుకుని ప్రవేశించాడు శంకరం. ఎదురుగా దిసమొలతో సుబ్బారావు నిజరూప దర్శనం. నేలపైన మగ, ఆడ దుస్తులు.

"చెప్పు! నా భార్యను ఇక్కడికి తీసుకువచ్చి ఏం చేశావు?"

"ఏం చెయ్యలేదు. వెళ్ళిపోయింది"—నోటికి వచ్చిన అబద్ధం ఆడేశాడు సుబ్బారావు.

"ఎన్నాళ్ళనుండీ కలుసుకుంటున్నారిలా? నా కళ్ళు గప్పి నాటకాలాడే నిన్నూ దాన్నీ చంపి కసి తీర్చుకుంటాను" శంకరం చేతిలో రివాల్వర్ ట్రిగ్గర్ నొక్కగానే నిశ్శబ్దంగా గుండు సుబ్బారావు గుండెల్లో దూసుకుని తివాసిపై ఒరిగాడు.

ఆవేశంలో అన్నాడేగాని శంకరానికి మర్డర్ చేసే ఉద్దేశ్యం లేదు. రివాల్వరుతో బెదిరిద్దామనుకుంటే సుబ్బారావు తన కళ్ళ ఎదుటే చచ్చిపడ్డాడు. హడలిపోయిన శంకరం కాలికి బుద్ధిచెప్పి తలుపు తన వెనక లాక్ చేసి వెళ్ళాడు.

మంజుల భయంతో మదన్‌ను గట్టిగా వాటేసుకుంది. మదన్‌కు ఆమె స్పర్శ పిచ్చెక్కిస్తోంది.

మానవుడు జంతుదశనుండి పరిణామం చెందినా జంతుదశలో నిబిడమైన హింసాప్రవృత్తి పరిసరాలనుబట్టి ప్రకోపిస్తుంది. మంజుల చూపులు క్రమంగా సుబ్బారావునుండి వెలువడుతున్న కవోష్ణ రుధిరధారల పైకి ప్రసరించాయి. రక్తాన్ని చూస్తున్నకొద్దీ ఆమెలో లిబిడో (సెక్సువాంఛ) పతాకస్థాయికి చేరుకుంది.

వార్డురోబ్‌లోంచి మదన్‌ను చెయ్యిపట్టి లాగి సుబ్బారావు శరీరంమీదుగా దాటి డబుల్‌బెడ్ పైకి చేరి అతనిని ఆహ్వానించింది.

అరగంట తర్వాత ఇద్దరూ బట్టలు కట్టుకుని యెవరూ చూడకుండా బైటపడ్డారు. కాని ఆ విషయం ఇన్‌స్పెక్టర్ శ్రీరాం యెప్పటికీ తెలుసుకోలేదేమో! □

బ్లాక్ పేపర్

కె.వి.రమణ

గాఢాంధకారం ఆకాశం పూర్తిగా మేఘావృతమయి వుంది. హోరున గాలి వీస్తోంది. ఏ క్షణంలోనైనా వర్షం వుధృతంగా కురిసే సూచనలు అగుపిస్తున్నాయి.

ఆ సమయంలో ఆయాసంతో వగరుస్తూ ప్రధాన వీధి గుండా పరుగుతీస్తున్నాడొక వ్యక్తి. ఆ వ్యక్తి అప్పటికే చాలా దూరం పరుగెత్తి వచ్చినట్టు అతని షర్టు పూర్తిగా

చెమటతో తడిసి ముద్దయి ఒంటికి అతుక్కుపోయి వుంది. అలసట పెరిగి గుండెలు అదురుతున్నా పళ్ళ బిగువున పరుగు తీస్తున్నాడు.

మృత్యువు ఏ క్షణంలోనైనా తనను కబళించేందుకు నీడలా వెన్నాడి వస్తోందని అతనికి తెలుసు. మరికొద్ది నిముషాలు దాని కరకు కోరలకు అందకుండా వుండగలిగితే చాలు. గమ్యాన్ని చేరుకోగలడు.

ఎదురుగా అల్లంత దూరాన లీలగా దర్శనమిచ్చింది ఒక భవంతి. అతని మొహంలో ఆనందం వెల్లివిరిసింది. శరీరం కొత్త శక్తిని పుంజుకుంది. మరింత వేగంగా ఆ భవనాన్ని సమీపించాడా వ్యక్తి. గేటు తెరచి లోనికి ప్రవేశిస్తున్నాడు.

ఇంతలో అతనికి వెనగ్గా సుమారు యాభై అడుగుల దూరంలో చెవులు దద్దరిల్లే శబ్దంతో రెండుమార్లు మెరిసిందో మెరుపు. కెవ్వున అరుస్తూ ముందుకు తూలి బోర్లా పడిపోయాడా వ్యక్తి.

2

వులిక్కిపడుతూ చటుక్కున నిద్రలేచాడు ఇన్‌స్పెక్టర్ షరీఫ్. ప్రక్కనే వున్న అతని భార్య హసీనా ఆ అలికిడికి తనూ నిద్రలేచింది. షరీఫ్ భుజాన్ని గట్టిగా నొక్కిపట్టుకుంటూ "ఏమయింది" అంది ఆందోళనగా.

హసీనా చేతిని మృదువుగా తొలగిస్తూ "ఏదో చప్పుడు! పిస్టోలు పేలినట్టు. ఎవరో అరిచారు గూడా!" అంటూ చటుక్కున బెడ్‌పై నుండి కిందకు దూకాడు షరీఫ్. గోడకు తగిలించిన బెల్టులోనుండి రివాల్వరు లాగాడు.

చిరాగ్గా తల బాదుకుంది హసీనా. "రాత్రీ పగలూ ఒకటే ధ్యాస. అరుపులూ హత్యలున్నూ! అదేదో కలయి

వుంటుంది'' అంది.

షరీఫ్ ఆ మాటకు ఏ సమాధానమూ ఇవ్వకుండా ద్వారం వైపు రెండడుగులు వేసాడో లేదో హసీనా సుడిగాలిలా వచ్చి అతణ్ణి పెనవేసుకుంటూ, "మీ రిప్పుడు బయట అడుగు పెట్టొద్దు. వాతావరణం కూడా బాగాలేదు. నా మాట వినండి కాస్త!'' అంది బేలగా.

భార్యవంక ఆశ్చర్యంగా చూసాడు షరీఫ్. "ఏమిటిది! అవతల యెవరో ఆపదలో వుంటే బాధ్యతగల పోలీసాఫీసర్ని చూస్తూ కూర్చోమంటావా? తలుపు జాగ్రత్తగా వేసుకో! నేనిప్పుడే వస్తా'' నంటూ చప్పుడు చేయకుండా తలుపు తెరచి చిన్న సందులోనుండి చూసాడు.

బయట గాలీ వాన పుధృతంగా వుంది. కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి.

బయట వరండాలో ఎలక్ట్రిక్ లైటువుంది. దానిని లోపలినుండే వేయొచ్చు. అయినా షరీఫ్ లైటు వేయకుండానే నెమ్మదిగా తలుపు తెరిచి బయటకు అడుగేసాడు.

బయట యెటువంటి అలికిడీ లేదు. తాను చీకట్లో వుండడంవలన ఒకవేళ శత్రువు లెవరయినా ఆ చుట్టు ప్రక్కల తనకోసం వేచివున్నా తనకంతగా ప్రమాదం వుండదు.

ఇంతలో ఆకాశం తళుక్కున మెరిసింది. ఆ వెలుతుర్లో గేటు బార్లా తెరచివుండి యెవరో వ్యక్తి కదలికలేకుండా బోర్లా పడివుండడం కనిపించిందక్కడ.

షరీఫ్ నెమ్మదిగా అడుగులు వేస్తూ వర్షంలో తడుస్తూ గేటును సమీపించాడు. సన్నగా తీగనుపోలి వున్నాడావ్యక్తి. షరీఫ్ అతని చేయి పట్టుకు చూసాడు. ప్రాణం యెప్పుడో పోయింది. నల్లని పాంటూ షర్టూ ధరించాడు. కాళ్ళకు

బూట్లు తొడిగాడు.

పిఫున అయిన రెండు బుల్లెట్ గాయాలగుండా రక్తం ఇంకా ప్రవహిస్తూనే వుంది. పైకి వెలువడిన రక్తం వర్షపునీటితో కలిసిపోతోంది. హతుడికి ముప్ఫయ్యేళ్ళ వయసు వుంటుంది. చామనఛాయ.

హతుడి షర్టూ పాంటు జేబుల్లో వెతికాడు షరీఫ్. ఒక తాళాల గుత్తీ కొన్ని నోట్లూ చిల్లర నాణేలతోబాటు చిన్న పాకెట్ బుక్ ఒకటి దొరికింది! పాకెట్ బుక్ తడవకుండా లుంగీలో దోపేశాడు.

"ఏమయిందితడికి? చనిపోయాడా?" ఆత్రుతగా అడిగింది అప్పుడే అక్కడికొచ్చిన హసీనా.

తలూపుతూ నిట్టూర్చాడు షరీఫ్. హసీనాకేసి తిరిగి "స్టేషనుకు ఫోన్ చేసి హెడ్ ఐరావతాన్ని బలగంతో రమ్మని చెప్పు" అన్నాడు. హసీనా తిరిగి ఇంట్లోకి నడిచింది బయటలైటు వెలిగించింది హసీనా.

హతుడి మొహం ఒక ప్రక్కకు తిరిగి వుంది. బాధా, భయం స్పష్టంగా గోచరిస్తున్నాయందులో.

హంతకులు యెవరయితేనేం తన ఇంటి ఆవరణలో నిర్భయంగా ఒక హత్య చేసి తనను సవాల్ చేసారు. ఇది తన ప్రతిష్టకు అగ్నిపరీక్ష. ఎన్ని అడ్డంకులు యెదురయినా యెంతటి దుర్భేద్యమే అయినా తాసీ హత్యా రహస్యాన్ని భేదించి హంతకులను వురికంబానికి అందించి తీరతాడు. అంతవరకూ తన మనస్సుకు శాంతి వుండదు.

ఇంతలో సైరన్ వూదుకుంటూ రంగప్రవేశం చేసింది పోలీసు జీపు అప్పటికి వర్షం బాగా తగ్గి చిన్న జల్లుగా మారింది. జీపు ఆగీ ఆగకముందే బయటకు దూకి వర్షం నీరు పదడుగులు తుళ్ళిపడేలా అటెన్షన్‌లో నిలిచి

సెల్యూట్ చేసాడు ఐరావతం షరీఫ్‌కి.

ఫార్మాలిటీస్ అన్నీ యధావిధిగా పూర్తిచేయించి శవాన్ని పోస్టుమార్టంకు పంపించాడు షరీఫ్. ఇదంతా పూర్తయ్యేసరికి తెల్లవారింది.

షరీఫ్ హతుడివద్ద లభించిన పాకెట్ బుక్ తిరగేసాడు. మొదటిపేజీలో నారాయణ అనే వ్యక్తి పేరూ అతని ఇంటి అడ్రసూ వున్నాయి

మధ్య పేజీల్లో ఒకచోట బాలాజీ బుక్స్; సంకేతం; బ్లాక్ పేపర్ అనే అక్షరాలు రెడ్ యింకులో రాసివున్నాయి.

అవి తప్ప పుస్తకమంతా చిల్లరమల్లర లెక్కలే!

ఈ పుస్తకం హతుడికి సంబంధించినదే అయితే చాలా వరకు తమకు శ్రమ తగ్గినట్టే. అడ్రసూ వగయిరా విషయాలకు ఇబ్బంది వుండదు. పోతే బాలాజీ బుక్స్‌తో హతుడికి ఏం సంబంధం? మరి ఈ సంకేతం మాటేమిటి? బ్లాక్ పేపర్ దేనికి సంకేతం?

3

మోహిని వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

షరీఫ్ ఆమెకు యెన్నో విధాలుగా ధైర్యం చెబుతూ "చూడమ్మా మోహినీ! ఇక నువ్వెంతగా ఏడ్చినా గుండెబాధ తప్పితే పోయిన నీ భర్త నారాయణ ఇక యెన్నటికీ తిరిగి రాడు. మనం యిప్పుడు ఏమయినా చేయగలిగితే అది అతణ్ణి చంపిన హంతకుల్ని పట్టి చట్టానికి అప్పగించడమే. అప్పుడే ఆ ఆత్మకు శాంతి. నువు నాకు సహకరిస్తే ఆ పని నేను తప్పక చేస్తాను" అన్నాడు.

ఆ మాటలతో మోహిని స్థిమితపడుతూ కళ్ళు తుడుచుకొని "అలాగే! అడగండి ఇన్‌స్పెక్టర్!" అంది స్థిరంగా.

"నారాయణ్ణి హత్యచేసే అవసరం అవకాశం యెవరి

కుంది? అంటే అతనిమీద అంత ద్వేషంగాని ప్రతీకారం తీర్చుకోవాలని చూసే వ్యక్తులుగాని యెవరయినా వున్నారా?" అని అడిగాడు.

మోహిని కళ్ళు అంతలోనే తిరిగి వర్షించాయి "ఇన్‌స్పెక్టర్! చీమకు కూడా హానిచేయని స్వభావం ఆయనది. చాలా అమాయకులు కూడా. నిజానికి ఆయన స్నేహితుడు శ్రీపతి అండే లేకుంటే ఆయన ఒక్కరే ఆ షాపును మెయిన్‌టయిన్ చెయ్యడం కూడా కష్టమే" అంది.

"శ్రీపతి ఎవరు?"

"వ్యాపారంలో మా వారి పార్ట్నరు. మాకు రాజారామ్ వీధిలో పెద్ద పుస్తకాల షాపు ఒకటుంది. అదే మాకు ఆధారం" అంది మోహిని.

నోట్‌బుక్‌లో బాలాజీ బుక్స్ అని రాసి వుండడం గుర్తొచ్చింది షరీఫ్‌కి. బ్లాక్ పేపర్ అనే సంకేతం విషయంలో మోహినిని కొన్ని ప్రశ్నలు అడుగుదామనుకుంటూనే తిరిగి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. బహుశా ఆ సంగతులేవీ ఆమెకు తెలియక పోవచ్చు. అనవసరంగా ఆ మాటను బయటపెట్టడం దొరికిన ఆధారాన్ని చేజేతులా పోగొట్టుకోవడమే అని భావించాడు షరీఫ్.

4

రాత్రి తొమ్మిది కావస్తోంది.

రాజారామ్ వీధి వూరికి చివరగా వుంది. అటువంటి ప్రదేశంలో ఇంతపెద్ద పుస్తకాల షాపును ఎలా మెంటయిన్ చేస్తున్నారో అర్థం కాలేదు షరీఫ్‌కి.

దాదాపు ఓ గంట నుండీ చూస్తున్నాడు షరీఫ్. ఒక్కడు కూడా ఆ షాపు నుండి పుస్తకాలు కొని పట్టుకెళ్ళినట్టులేదు. ఎవరో ఒకరిద్దరు లోనికి వెళ్ళినా ఐదు నిమిషాల్లో యిలా

వెళ్ళి అలా వచ్చేసారు.

షరీఫ్ ఖాకీ బట్టలు వదలి సాధారణ దుస్తుల్లో వున్నాడు.

వీధి మొత్తానికి నాలుగు ఎలక్ట్రిక్ పోల్సు వుండగా ఒక స్థంభానికే లైటు వెలుగుతోంది. అదీ గుడ్డిగా! షరీఫ్ చీకటిలోనే నిలుచున్నాడలా.

ఈ లోగా మరో యిద్దరు షాపులోనికి వెళ్ళి వచ్చారు. కానీ పుస్తకాల కోసం కాదని వారి ఖాళీ చేతులే చెబుతున్నాయి.

ఇప్పటి వరకూ నలుగురయిదుగురు లోనికి వెళ్ళి వచ్చారు. ఎవరూ పుస్తకాలు కొన్నట్టులేదు. మరి వీళ్ళంతా దేనికోసమని లోనికి వెళ్ళివచ్చినట్టు. షరీఫ్‌కి ఒకణ్ణి వెంబడించి సోదా చేద్దామా అనిపించింది ఒక దశలో. అయినా వూరుకున్నాడు. తను చూస్తే మఫ్టీలో వున్నాడు. అనవసరంగా లేనిపోని రభస. షాపులో తను అనుమానిస్తున్నట్టు నిజంగా ఏదన్నా జరుగుతుంటే ఈలోగా వాళ్ళు జాగ్రత్త పడొచ్చు.

సమయం తొమ్మిదిన్నర కావస్తుండగా షాపు దగ్గర పూర్తిగా నిశ్శబ్దం ఆవహించింది. అదే అదనుగా నెమ్మదిగా కదిలాడు షరీఫ్. షాపులోకి ప్రవేశించాడు. జేబులో తడిమి చూసుకున్నాడు. గట్టిగా తగిలింది పిస్తోలు.

షాపులో ఒకవ్యక్తి కూర్చుని వున్నాడు. అతనికి సుమారుగా ముప్పైఐదేళ్ళ వయసుంటుంది. తెల్లగా బలంగా వున్నాడు. దాదాపు తనంత ఎత్తు. అతణ్ణి శ్రీపతిగా ఊహించాడు షరీఫ్.

ఏం కావాలన్నట్టు తల ఎగరేసాడతను. "శ్రీపతి మీరేనా?" ప్రశ్నించాడు షరీఫ్.

షరీఫ్‌ని అదోలా చూస్తూ "ఎందుకూ? ఏం కావాలి

మీకు? పుస్తకా లిప్పుడిక అమ్మం" అన్నాడు ఆ వ్యక్తి.

"నేను బుక్స్‌కోసం రాలేదు. ఇంతకూ శ్రీపతి మీరేనా?" అడిగాడు షరీఫ్.

అతను అవునన్నట్లుగా తలూపుతూ "ఎవరు పంపారు?" అని ప్రశ్నించాడు షరీఫ్ తడుముకోకుండా తోచిన పేరు చెప్పాడు.

"నేను వచ్చింది...."అంటూ కావాలనే నసిగాడు. శ్రీపతి అర్థమైందన్నట్టు తలూపుతూ "కోడ్ చెప్పండి" అన్నాడు.

షరీఫ్ బుర్ర క్షణాలమీద పనిచేసింది "బ్లాక్ పేపర్" అన్నాడు ఏదయితే అవుతుందని. శ్రీపతి ఒక్కడే వున్నాడు. ఒకవేళ పొరపాటు జరిగినా తను నెగ్గుకు రాగలడు. అదే షరీఫ్ ధీమా!

షరీఫ్ అంచనా కరక్టే అయింది. నవ్వుతూ లేచాడు శ్రీపతి "మొహం కొత్తకావడం వలన యిబ్బందయింది. మరోలా అనుకోకండి. ఇంతకూ యెంత తెచ్చారు?" అడి శ్రీపతి.

ఇబ్బందిలో పడిపోయాడు షరీఫ్. ఏవో కొన్ని చిల్లర నోట్లు తప్పితే డబ్బేంలేదు అతనివద్ద. ఇదేదో దొంగనోట్ల వ్యవహారంలా వుంది. తను బయటపడక తప్పదు. అన్నిటికీ సిద్ధపడుతూ,

"ఏం తేలేదు" సీరియస్‌గా అన్నాడు షరీఫ్.

మరుక్షణం శ్రీపతి మొహం రంగులు మారింది. కళ్ళు మూసి తెరిచేలోగా అతని చేతిలో నిగనిగలాడుతూ నల్లని పిస్తోలు దర్శనమిచ్చింది.

"కదలకు మిష్టర్! నీ పద్ధతి తొలినుండీ అనుమానంగానే వుంది చేతులెత్తి అలాగే నిలబడు" అంటూ షరీఫ్ నుండి దృష్టి మరల్చకుండానే కుర్చీలో నుంచి లేచి రెండడు

గులు ముందుకు వేసాడు శ్రీపతి.

రెప్ప వాల్చకుండా అతణ్నే చూస్తున్నాడు షరీఫ్. పిస్తోలు పట్టిన శ్రీపతి చేయి స్థిరంగా తననే లక్ష్యంగా వుంచి శ్రీపతి బాగా చేరువకొచ్చాడు. షరీఫ్ వూహించని వేగంతో కదులుతూ శ్రీపతి చేతిని కాలితో తన్నాడు. పిస్తోలు ఎగిరి పుస్తకాల కట్టల మధ్య ఎగిరిపడింది.

"అయ్!" అంటూ కోపంతో గర్జించి షరీఫ్ మీదకు లంఘించాడు శ్రీపతి. షరీఫ్ నవ్వుతూ చటుక్కున ప్రక్కకు తప్పుకుని అతని కాళ్ళకు తన కాళ్ళు అడ్డం పెట్టాడు. శ్రీపతి బోర్లాపడ్డాడు. మొహం నేలను తాకింది. కళ్ళు బైర్లు కమ్మినట్టయి మొహం విదిలించాడు శ్రీపతి.

శ్రీపతి తిరిగి లేచే ప్రయత్నంలో వుండగా అతని కంటే వేగంగా కదిలాడు షరీఫ్. శ్రీపతి నిజానికి షరీఫ్ కన్నా బలశాలి. ఆ సంగతి షరీఫ్‌కి తెలుసు. అతనికి ఏ మాత్రం అవకాశం యివ్వకూడదు.

షరీఫ్‌కి పైకి లేస్తున్న శ్రీపతి చొక్కా కాలరు పట్టుకొని ముందుకు గుంజుతూ కుడికాలిని మడచి ముడుకుతో రెండుసార్లు పొట్టలో పొడిచాడు బలంగా. ఆ పూట తిన్న తిండితోబాటు భళ్ళున బారెడు రక్తం నయితం కక్కాడు శ్రీపతి. షరీఫ్ నిర్దాక్షిణ్యంగా ఈ సారి కుడిచేతితో అతని మొహంమీద చరిచాడు గట్టిగా.

అంతే! నేలమీద చతికిలబడిపోయి రెండు చేతులూ ఎత్తి దండం పెట్టేశాడు శ్రీపతి.

షరీఫ్ ఆయాసంతో వగరుస్తూ అతని చొక్కా కాలరును మరింతగా బిగించి పట్టుకున్నాడు. "చెప్పు నారాయణ్ణి హత్య చేసింది నువ్వేనా?" గట్టిగా అరిచాడు షరీఫ్.

కాదన్నట్టు అడ్డంగా తలూపాడు శ్రీపతి.

"దొంగనోట్లు వ్యాపారం మీదేనా? దాని స్థావర మెక్కడ?" మరో ప్రశ్న వేశాడు షరీఫ్.

శ్రీపతి ఈసారి కూడా తల అడ్డంగా వూపేసరికి కోపంతో రెచ్చిపోయాడు షరీఫ్. భయంతో వణికిపోయాడు శ్రీపతి అతని రౌద్రస్వరూపం చూసి.

"నిజం....నా మాట నమ్మండి....మేం కేవలం నిమిత్త మాత్రులం....అసలు వ్యక్తి వేరే వున్నాడు....రేపు రాత్రి యిదే వేళకు యిక్కడ కాపుకాస్తే బాస్ దగ్గర నుండి ఒక మనిషి రావడం మీరే చూస్తారు. అతణ్ణి అనుసరించగలిగితే అంతా మీకే తెలుస్తుంది" అన్నాడు శ్రీపతి ఆయాసంగా.

"నారాయణకూ యీ దొంగ వ్యాపారంలో వాటా వుందా?" ప్రశ్నించాడు షరీఫ్.

"వుంది!"

"మరి అతణ్ణి దేనికి చంపారు?"

"అతడు బాస్‌ను మోసం చేసేందుకు ప్రయత్నించాడు. బాస్ చాలా తెలివైన వాడు కర్కోటకుడు కూడా. అతణ్ణి మోసంచేసి బ్రతకడం కష్టం."

"నీ మాటలు నమ్మే దెలా?" పిడికిలి బిగించి శ్రీపతి కళ్ళముందుంచాడు షరీఫ్.

రెండు చేతులూ నెత్తిమీద వేసుకుంటూ భయంగా "నా మాట నమ్మండి. దేవుడి సాక్షి" అన్నాడు శ్రీపతి.

5

మరుసటిరోజు రాత్రి ఎనిమిది కాకమునుపే బుక్ షాపు వీధిలో అడుగుపెట్టాడు షరీఫ్.

షాపు మూసివుంది ఆ ప్రాంతమంతా చీకటిగా వుంది. నొసలు చిట్లించాడు షరీఫ్. ఏమైంది. సాయంత్రం శ్రీపతి తనకు ఫోన్‌చేసి రాత్రి తొమ్మిదింటికి తప్పకుండా రమ్మని

చెప్పాడు. ఎందుకయినా మంచిదని ఒకగంట ముందే బయ ల్దేరాడు తను ఇప్పుడేం చేయడం.

ఓపిగ్గా ఒకగంట వేచివున్నాడు షరీఫ్ వీధి క్రమేపీ నిర్మానుష్యమయింది. షాపు దగ్గరకెవరూ రాలేదు. శ్రీపతి జాడలేదు. ఓపిక నశించి చీకటిలో నుండి బయటపడి నెమ్మ దిగా షాపును సమీపించాడు ఇన్‌స్పెక్టర్ షరీఫ్.

చీకట్లో సరిగా గమనించలేదు తప్ప తలుపు తాళం వేసి లేదు. తలుపును నెమ్మదిగా తోసాడు వెనక్కి. కిర్రుమంటూ తెరచుకుంది. లోపల డిమ్‌గా వెలుగుతోంది లైటు

లోపల పుస్తకాలు బల్లలు చిందర వందరగా వెదజల్లి బడి వున్నాయి. గది మధ్య రక్తం మడుగులో బోర్లా పడి వుంది శ్రీపతి శవం. వీపున పిడివరకూ దిగబడివుంది బాకు. గాయం నుండి రక్తం యింకా కారుతూనే వుంది. బాధగా నిట్టూర్చాడు షరీఫ్. కేసుకు మూలాధారం శ్రీపతి!

ఇదంతా ఎప్పుడు జరిగింది? గది వాతావరణాన్నిబట్టి పోరాటం భీకరంగానే జరిగుండాలి. తానీ ప్రాంతానికి వచ్చా కనే జరిగిందో లేక ముందుగానే జరిగిందో. బహుశా తను రాకముందే జరిగుండాలి. తను బయట వుండి జాగ్రత్తగనే చూస్తున్నాడు. గదిలో నుండి శబ్దాలేవీ అంతగా వినపడే అవకాశం లేకపోయినా మనుషులయినా కనీసం తనకంట పడాలికదా!

ఇంతకూ శ్రీపతిని బాస్ చంపినట్లా? తనకు శ్రీపతి సహకరించబోతున్నట్టు అతడికెలా తెలిసిందో మరి!

ఆలోచనలతో సతమతపడుతున్న షరీష్ వులిక్కి పడుతూ మెరుపులా ప్రక్కకు గెంతాడు. ప్రమాదం వెంట్రుకవాసిలో తప్పింది. గండ్రగొడ్డలి షరీఫ్ భుజాన్ని దాదాపుగా రాసుకుంటూ విసురుగా నేలను తాకి ఖణేళ్

మంది. తిరిగి గొడ్డలిని పైకి లేపుతూ వికటంగా నవ్వాడా వ్యక్తి.

పహిల్వానుకుమల్లే మెలితిరిగి వున్నాయి కండలు. పెద్ద పెద్ద మీసాలూ బానవంటి కడుపూ కలిగి భయంకరంగా వున్నాడు. గళ్ళలుంగీ బనీనూ ధరించాడు. నడుముకు వెడల్పాటి తోలుబెల్టు అచ్చు సినిమాల్లో కనిపించే కిరాయి రౌడీలా వున్నాడు.

"రేయ్! నేటితో నీ యవ్వారం సెల్లు" అంటూ గండ్ర గొడ్డలిని షరీఫ్‌మీద రెండోమారు ప్రయోగించాడు. షరీఫ్ యీ దెబ్బనూ లాఘవంగా తప్పుకోగలిగాడు. గొడ్డలి గచ్చు నేలను [illegible] చేస్తూ ఆరంగుళాల లోతున దిగబడింది. గళ్ళలుంగీ వ్యక్తి గొడ్డలిని వెనక్కు లాక్కునేలోగా షరీఫ్ వాడిమీదకు లంఘించాడు.

బూటుకాలితో అతడి కుడికాలి చిప్పమీద చాచిపెట్టి తన్నాడు. ఆ దెబ్బకు మోకాలిచిప్ప మధ్యకు పగిలినట్లయి "బేర్"మంటూ గొడ్డలిని వదలి కింద పడ్డాడా వ్యక్తి. తిరిగి వేగంగా లేచేందుకు ప్రయత్నిస్తున్న గళ్ళలుంగీ వ్యక్తి ప్రక్కలో అదేపనిగా ఈడ్చి తన్నసాగాడు షరీఫ్. ప్రక్క ఎముకలు పటపటలాడుతూ నుజ్జునుజ్జు కాగా గగ్గోలు పెడుతూ షరీఫ్ కాళ్ళు పట్టేసాడా వ్యక్తి.

షరీఫ్ వాణ్ణి జుత్తుపట్టి పైకి లేపుతూ లెంపలు ఎడా పెడా వాయించి "శ్రీపతిని చంపిందెవరు? నువ్వేనా?" అని అడిగాడు

"నేనే"

"ఎందుకు చంపావు?"

"ఏమో నాకు తెలీదు. కిరాయి యిచ్చారు చంపాను."

"నువ్వు కిరాయి గూండావా? ఈ ఊరికి కొత్తగా

వచ్చావా?'' ప్రశ్నించాడు షరీఫ్.

జౌన్నట్టు తలూపాడా వ్యక్తి.

"శ్రీపతిని చంపమని నిన్ను పంపిందెవరు?"

"బాస్" రొప్పుతూ కూర్చోబోయాడా వ్యక్తి.

షరీఫ్ వాణ్ణి కూర్చోనివ్వకుండా "బాస్ ఎక్కడుండేదీ నీకు తెలుసా?" అని ప్రశ్నించాడు

"తెలుసు. దాహం! కాసిన్ని మంచినీళ్ళు" ఆయాస పడుతూ మంచినీళ్ళడిగాడా గళ్ళలుంగీ వ్యక్తి.

షరీఫ్ వాడి మెడమీద చేయివేసి బయటకు తోసుకు వెళ్ళాడు.

వీధిలో అడుగు పెట్టారిద్దరూ. అంతా నిర్మానుష్యంగా వుంది. ప్రక్కవీధిలో జీపుతోబాటు సిద్ధంగా వుంటాడు ఐరావతం. గళ్ళలుంగీవాడితో బాటు జీపును చేరేందుకు నడుస్తున్నాడు షరీఫ్. సగం దూరం వెళ్ళాడో, లేదో వెనక నుండి పిస్తోలు పేలింది కెవ్వుమన్నాడు గళ్ళలుంగీ వ్యక్తి. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు

షరీఫ్ చటుక్కున బోర్లా పడిపోయాడు. కొద్దిసేపు నిశ్శబ్దం. నెమ్మదిగా లేచాడు షరీఫ్ ఇప్పుడతని చేతిలో సిద్ధంగా వుంది రివాల్వర్! గళ్ళలుంగీ గూండా రక్తం మడుగులో కొట్టుకుంటూ చివరి శ్వాస విడిచాడు. పిస్తోలు పేల్చిందెవరో అంతుబట్టలేదు.

పిస్తోలు పేలిన చప్పుడు విని జీపుతోబాటు వచ్చేసాడు ఐరావతం. క్షేమంగా వున్న షరీఫ్‌ని చూస్తూ తేలిగ్గా వూపిరి పీల్చుతూ నేలమీద పడివున్న వ్యక్తిని చూసి "వీడెవడు సార్! చచ్చాడా?" అన్నాడు.

షరీఫ్ తలూపుతూ "ఆ బుక్ షాపులో మరో శవం వుంది" అన్నాడు.

ఐరావతం యిద్దరు కాన్‌స్టేబుల్స్‌ను వెంటబెట్టుకొని బుక్‌షాపుకేసి నడిచాడు. అలా వెళ్ళినవాడు రెండు నిముషాల్లో పరుగెత్తుకొచ్చి "సార్! అక్కడ శవమేదీలేదు!" అన్నాడు ఆశ్చర్యంతో.

ఒక్కసారిగా "ఆఁ" అని అరిచాడు షరీఫ్ దిగ్భ్రాంతిగా.

"శవం లేకపోవడమేమిటి?" అంటూ పరుగున బుక్ షాపులో దూరాడు.

హెడ్ ఐరావతం చెప్పింది నిజమే! అక్కడ శ్రీపతి శవంలేదు. అంతేకాదు, ఒక్కబొట్టు రక్తమయినా లేకుండా నేలంతా శుభ్రంగా వుంది.

ఏమిటీ వింత! తానీ స్థలాన్ని విడిచి పట్టుమని పది నిముషాలయినా కాలేదు. ఈ సమయంలోనూ తాను వీధిలోనే వున్నాడు. తాను చూస్తుండగా ఎవరూ వీధిలో తిరగలేదు. మరి యింతలో శవం ఏమయినట్టు?

శ్రీపతి అంతకు ముందు శవమై పడివున్న చోటును వెర్రి చూపులు చూస్తున్న షరీఫ్ కళ్ళకు లైటు వెలుతురులో మెరుస్తూ కనబడిందేదో! చటుక్కున వంగి దానిని తీసి జేబులో వేసుకున్నాడు భద్రంగా! షరీఫ్ బుర్రలో ఆలోచనలు ఒకటొకటే ముసురుకోసాగాయి.

షాపు వెనక భాగంలో రెండు చిన్న గదులున్నాయి. ఒక గదిలో అడుగు పెట్టేందుకయినా వీల్లేకుండా వున్నాయి పుస్తకాల దొంతరలు. రెండో గది మాత్రం రెస్ట్ రూమ్‌లా వుంది. గది మొత్తం తివాచీ పరచబడివుంది. ఒక

ప్రక్కగా చిన్న మంచం వుంది. దాని ప్రక్కనే చిన్న స్టూలూ, స్టూలుమీద రెండు గ్లాసులూ వున్నాయి.

షరీఫ్ క్షణం ఆలోచించి తివాచీని పైకెత్తమన్నాడు. తివాచీని మొత్తం ఒకేసారి లేపడం కష్టం గనుక పోలీసులు మొదట ఒకప్రక్క ఎత్తారు. క్రింద మామూలుగానే వుంది గచ్చునేల. ఈసారి మంచాన్నీ స్టూలునూ యిటు జరిపి తివాచీని అటువేపు లేపారు. పోలీసులు చిన్నగా అరిచారు వుత్సాహంగా.

"సార్! "ఇక్కడేదో చెక్కమూత వుంది" అన్నారు.

తివాచీని పక్కకు లాగి చెక్కమూతను పైకెత్తారు. దిగునకు చెక్కమెట్లు కనిపించాయి. పిస్తోలు తీసి రెడీగా పట్టుకొని ముందు దిగాడు షరీఫ్. అతణ్ణి అనుసరించారు మిగిలినవారు.

సుమారు పదిహేనడుగుల చతురంలో వుంది ఒకే ఒక గది. గదిలో మనుషులెవరూ లేరు. మూలగా వుందొక ప్రింటింగు మిషను. ప్రక్కనే వున్న టేబిలుమీద వంద, యాభై, పరవై రూపాయల నోట్ల ప్రింటింగ్ బ్లాకులు వున్నాయి. మరో టేబిలుమీద నోట్లు కట్టలు కట్టలుగా కట్టబడి సిద్ధంగా వున్నాయి. వాటి విలువ లక్షల్లోనే వుంటుంది.

"ఓర్నాయనోయ్ యింత దొంగ కరెన్సీ మార్కెట్లో పడితే యింకేముంది. కొంప గుండవే" గుండెలు బాదు కుంటూ ఆశ్చర్యపోయాడు హెడ్ ఐరావతం.

షరీఫ్ పైకొచ్చి అక్కడ కొందరు కానిస్టేబుల్స్‌ను కాపలా వుంచాడు. ఐరావతాన్ని వెంటబెట్టుకొని జీపులో బయల్దేరాడు.

6

ఎర్రని కాంతి వెంటిలేటింగ్ అద్దం గుండా పైకి ప్రస రిస్తోంది. గదిలో నుండి నెమ్మదిగా వినబడుతున్నాయి మాటలు. చెవిని కీ హోల్ దగ్గర వుంచాడు షరీఫ్.

అక్కడకు చేరేందుకు షరీఫ్ నానా అవస్థలూ పడ్డాడు. వంటగది కుండే చిమ్నీద్వారం గుండా అంత భారీ మనిషి దిగాలంటే ఎంత కష్టమో! అయినా తప్పదు. షరీఫ్ ఆ పని కాస్తా జయప్రదంగా పూర్తి చేసాడేగాని యిప్పుడు తన అవతారమేమిటో అతనికి తెలిసే అవకాశమే లేదు.

"మొత్తానికి ఆ ఇన్‌స్పెక్టర్‌ని అయోమయంలో పడ వేసాం. వాడు ఆ వుచ్చులో నుండి బయటపడేలోగా మనం హాయిగా విదేశాల్లో వుంటాం" అంటున్నదొక పురుష కంఠం.

కిలకిల నవ్విందొక స్త్రీ మధురస్వరం "నువ్వు సామాన్యుడివా. యింతకూ మనం వెళ్ళేది యెక్కడికి డియర్!" అంది స్త్రీ స్వరం ముద్దు ముద్దుగా.

పురుషుడు తిరిగి జవాబిచ్చేలోగా డోర్ కీ హోల్ నుండి "శ్రీకృష్ణ జన్మస్థలానికి" అనే మాటలు వినిపించ డంతోబాటు భళ్ళున తెరచుకున్నాయి తలుపులు ఒకేసారి.

గుమ్మం దగ్గర నిలబడ్డ నల్లని ఆకారాన్ని చూసి "కెవ్వు" మంది స్త్రీ. పురుషుడు కదిలేలోగా రివాల్వర్ అతనికి గురి పెట్టి "మిష్టర్ శ్రీపతీ నీ ఆట కట్టు! నువ్వూ నీ ప్రియురాలు మోహినీదేవి ఆడిన నాటకానికి తెరపడిందిక. రెండు హత్యలు చేసిన నేరానికి. దొంగనోట్ల ముద్రణకు మీకు పురిశిక్ష తప్పదు!" అన్నాడు షరీఫ్.

శ్రీపతి షరీఫ్‌ను అప్పటికి పోల్చుకోగలిగాడు. "ఇన్

స్పెక్టర్! ఏమిటీ వేషం" అన్నాడు తేరుకుంటూ.

షరీఫ్ నవ్వుతూ "మీ వేషాలకు సహజంగా వచ్చిన పిరుగుడు వేషం. ఊఁ నడవండి బయటికి" అన్నాడు.

శ్రీపతి మోహినితోబాటు రెండడుగులు ముందుకు వేసాడు. షరీఫ్‌కి చేరువ కాగానే మోహిన్ని అతనిమీదకు నెడుతూ ఛెంగున దూకి వీధితలుపు తీపి బయట అడుగు పెడుతూనే ఎదురుగా పర్వతంలా వున్న ఐరావతాన్ని చూసి కొయ్యబారిపోయాడు.

ఐరావతం "ఎక్కడికి బే!" అంటూ శ్రీపతి దవడమీద లాగి ఒకటిచ్చి ఆ దెబ్బనుండి అతడు తేరుకునేలోగా చేతులకు బేడీలు తగిలించేసాడు. □

అప్పు ?

అతడే హంతకుడు

శ్రీకృష్ణ

కొందరికి ఆందోళన ఎక్కువ—ఎందుకో తెలియదు.

అకారణంగా భయపడతారు—ఆ విధంగా భయపడే వారిలో రాంచంద్ ఒకడు. ఆ భయం ఈ మధ్య మరీ ఎక్కువయింది.

ఆ రోజు రాత్రి రాంచంద్‌కి హఠాత్తుగా మెలకువ వచ్చింది. లేచి కూర్చుని బిత్తరచూపులు చూడసాగాడు.

కరెంట్ పోవడంవల్ల బెడ్‌లైట్ కూడా వెల్గడంలేదు.

అతని గుండె వేగంగా కొట్టుకుంటోంది. గుండెమీద చేయి వేసుకున్నాడు. అతని భార్య ప్రక్కనే గురకపెట్టి నిద్రపోతోంది. ఆ గురక మామూలు గురకకాదు—ఏదో జంతువు గుర్రుపెట్టినట్టుంది. భార్య గురక అతనికి అల వాటే. అందువల్ల అతను నిద్రలేవలేదు.

గుండెల్లో దడ ప్రారంభమైంది. ఎందుకో తెలియదు. క్షణక్షణానికీ బరువెక్కుతోంది గుండె.

కారణం ఏమిటో తెలియదు.

రాంచంద్ స్వతహాగా ధైర్యస్తుడు కాదు. చీకట్లో పిల్లితోకను చూసి పామని భ్రమపడతాడు. పెళ్ళి అయిన కొత్తలో ఒక సంఘటన జరిగింది.

అది తొలిరాత్రి—భార్యతో ఆనందంగా గడిపి ఆదమరచి నిద్రపోయాడు. ఇప్పుడులాగానే, ఎందుకో హఠాత్తుగా మెలకువ వచ్చింది రాంచంద్‌కి. మిగిలిపోయిన స్వీట్స్, పళ్ళు ఎదురుగావున్న టేబుల్‌మీద కనిపించాయి.

తినాలనిపించింది—చీర మోకాళ్ళకు పైగా తొలగి పోయిన భార్యను చూశాడు—ఆశ కలిగింది. ముందు స్వీట్స్ తినాలనుకున్నాడు. మంచంమీద నుండి క్రిందికి కాలుపెట్టాడు.

అదిరిపడి మళ్ళీ మంచం ఎక్కాడు. టేబుల్ క్రింద ఏదో కదులుతోంది. అది 'పాము' అని గ్రహించాడు. పడగ విప్పి ఆడుతున్నట్టుంది.

కెవ్వుమని అరిచాడు — ఉలిక్కిపడి లేచింది అతని భార్య.

అత్త—మామలు పరుగెత్తుకు వచ్చి తలుపులమీద దబ

దబ బాదారు.

"ఏం జరిగిందండీ?" కొత్తపెళ్ళాం ధైర్యంగానే అడిగింది.

"పాము....పాము" కళ్ళు మూసుకుని చెప్పాడు. ఆ మాట వినగానే భార్యకికూడ దడ పుట్టింది — "ఎక్కడ?" లోగొంతుకతో అంది.

"టేబుల్ క్రింద" అని వేలుతో చూపించాడు.

పరిశీలనగా చూపింది ఆమె—ఏదో కదులుతున్నట్టనిపించింది అక్కడ.

తలుపుమీద చప్పుడు అవుతూనే వుంది. అత్త-మామల కేకలు వినిపిస్తూనే వున్నాయి.

రాంచంద్ భార్య కొంచెం ధైర్యస్తురాలు.

నెమ్మదిగా మంచం దిగివెళ్ళి గభాల్న తలుపులు తీసింది.

అప్పటివరకూ నక్కివున్న నల్లపిల్లి ఎగిరిదూకి పరుగెత్తుకు పోయింది.

నిజాన్ని గ్రహించి నవ్వుకున్నారు వాళ్ళు.

అవమానంతో ముడుచుకుపోయాడు రాంచంద్.

ఇప్పుడు అతను కొత్త అల్లుడుకాదు—పెళ్ళి అయి దాదాపు పది సంవత్సరాలు అయింది కానీ పిల్లలు లేరు. వ్యాపారం చేస్తూ బాగానే సంపాదించాడు.

అతనిది పాతబస్తీలో వెండి, బంగారు నగల వ్యాపారం. డబ్బుతోపాటు భయంగూడా పెరిగింది.

భార్యని లేపకుండానే నెమ్మదిగా మంచం దిగాడు రాంచంద్. అడుగులో అడుగేసుకుంటూ వెళ్ళి తలుపుతీసుకుని మధ్య హాల్లోకి వచ్చాడు. అంతా నిశ్శబ్దంగా వుంది.

ఎక్కడో తొలికోడి కూత విన్పించింది.

ఎదురుగా ఎవరిదో నీడ కనిపించినట్టయింది—"కెవ్వున" అరవబోయి తమాయించుకున్నాడు. ఆ నీడ అతనిదే. బైట కిటికీలోంచి వస్తున్న వెల్తురికి నీడపడింది అంతే!

ఒకసారి ఇల్లంతా తిరిగివచ్చి పడుకోబోయాడు.

నిశ్శబ్ద వాతావరణంలో పెద్దగా విన్పించింది ఫోన్ శబ్దం.

ఉలిక్కిపడి గుటకవేసి వెళ్ళి రిసీవర్ అందుకున్నాడు.

అవతలనుంచి విన్పించింది ఒక బొంగురు గొంతు. ఆ గొంతునిబట్టి అవతల మనిషి ఎలాంటివాడో, వూహించుకో వచ్చు. అతను మాట్లాడిన విధానాన్నిబట్టి ఆ మనిషి ఎంత క్రూరుడో గ్రహించవచ్చు.

ఫోన్‌లో అతని గొంతు వింటున్నంతసేపూ రాంచంద్‌కి ముచ్చెమటలు పోశాయి.

అతని చేతిలోంచి రిసీవర్ యాంత్రికంగా జారిపడింది.

రెప్పవేయకుండా నిశ్చలంగా నిలబడిపోయాడు.

అలా ఎంతసేపు నిలబడ్డాడు!

అతని భార్యకు మెలకువ వచ్చింది ఫోన్ చప్పుడుకు.

పక్కన రాంచంద్ లేదు—పూర్తిగా నిద్రలేచి మంచం మీద చూసింది. భర్త లేడు. ఒక్కోసారి మంచంమీద నుండి పడి, క్రిందే నిద్రపోతుంటాడు రాంచంద్.... అందుకే కిందగూడా చూసింది.

దూరంగా ఫోన్‌వద్ద బొమ్మలా నిలబడిన ఆకారాన్ని చూసి 'కెవ్వు'న అరిచింది ఆమె. ఆ తర్వాత ఆ ఆకారం తన భర్తేనని తెలుసుకుని—"అక్కడ నిలబడి ఏం చేస్తున్నారు?" అని అడిగింది.

సమాధానం రాలేదు రాంచంద్ నోటినుంచి.

దగ్గరికి వెళ్ళింది భార్య—అతని వళ్ళంతా చెమటతో తడిసిపోయింది.

ఆశ్చర్యపోయింది ఆమె.

క్రెడిల్‌మీద వుండవలసిన రిసీవర్ వ్రేలాడుతోంది.

అర్థంచేసుకుంది ఆమె—వచ్చిన ఫోన్‌కాల్ వలన తన భర్త అలా అయిపోయాడనుకుంది.

"ఏవండీ! ఏం జరిగింది?" చెయ్యిపుచ్చుకుని అడిగింది.

"నన్ను చంపేస్తాడు....ఆ హంతకుడు నన్ను చంపేస్తాడు" జీరబోయిన గొంతుతో అన్నాడు.

ఆమెకూడా భయపడింది ఈసారి—తన భర్త చేసేది నగల వ్యాపారం—నిజంగానే చంపుతానని ఫోన్‌చేసి వుండొచ్చు ఎవరైనా.

తెల్లవారిపోయింది.

రాంచంద్ భయం పోలేదు. ఏ చిన్న చప్పుడు విన్పించినా ఆ హంతకుడే అనుకుంటున్నాడు. పోలీసులకి ఫోన్ చేసి చెపుదామంది భార్య.

వద్దన్నాడు రాంచంద్.

* * *

"తనని చంపేస్తాడు. తను చావడం ఖాయం....ఖచ్చితంగా చంపేస్తాడు వాడు" క్షణక్షణానికీ భయం అందోళన ఎక్కువయ్యాయి రాంచంద్‌కి.

టిపిన్ తినలేకపోయాడు, కాఫీ తాగలేకపోయాడు కడుపులో భయంతో కూడిన వికారం ఎక్కువయింది.

ఆరోజు ఇంటినుంచి కదలకుండా వుండాలనుకున్నాడు. కానీ, వ్యాపారం దెబ్బతింటుంది. తనకి ఏం జరిగినా

వ్యాపారం ఆపకూడదు.

హంతకుడి హెచ్చరిక గుర్తువస్తున్నా. ధైర్యాన్ని కూడ దీసుకున్నాడు. షాపు తెరవడానికి బయల్దేరాడు.

రోజూ ఆటోలో వెళ్ళేవాడు. కానీ యిప్పుడు ఆటోలో వెళ్ళడం ప్రమాదకరం. హంతకుడికి తను కన్పించవచ్చు.

టాక్సీని పిలిపించాడు—కానీ టాక్సీకూడా ప్రమాదమే. ఆ టాక్సీ డ్రైవరే హంతకుడేమో!

పిటీబస్సులో వెళితే ఫర్వాలేదు. చాలామంది వుంటారు. అందులో హంతకుడు వున్నా. ఇంకా చాలామంది వుంటారు కాబట్టి అతన్ని పట్టుకుంటారు, తను అరవ గానే!

పిటీబస్సు ఎక్కడానికి నిలబడ్డాడు. పిటీబస్సులు రద్దీగా వుంటాయి. ఎప్పుడూ, లేట్‌గా వస్తుంటాయి.

ఆందోళన ఎక్కువవుతోంది రాంచంద్‌కి. చెమటలు పడుతున్నాయి వళ్ళంతా. అటూ ఇటూ చూశాడు. షెల్టర్ క్రింద ఇంకా నలుగురు నిలబడి వున్నారు.

హంతకుడు అందులో లేడనిపించింది.

కొంచెం రిలీఫ్ పొందాడు.

హఠాత్తుగా రాంచంద్‌కి కనిపించాడు ఒకడు. బస్ స్టాప్‌కి పదిగజాల దూరంలో వచ్చి నిలబడ్డాడు ఎత్తుగా, లావుగా బోడిగుండు మనిషి అతను. బొమ్మల లుంగీ, వంటికి అంటుకుపోయినట్టున్న ఎర్రటి బనియన్ వేసుకున్నా డతను. పెద్ద మీసాలున్నాయి.

కబేళాలో మేకల్ని నరికేవాడిలా కనిపించాడు.

ఇటువేపే చూస్తున్నాడు. రాంచంద్‌కి గుండె వేగంగా కొట్టుకుంటోంది. రాంచంద్ చేతివ్రేళ్ళకి వుంగరాలున్నాయి.

బంగారపు గొలుసు వుంది మెళ్ళో. వెయ్యి రూపాయలకి పైగా ఖరీదుచేసే విదేశీ గడియారం వుంది చేతికి. తనని చంపితే కనీసం నాల్గువేల రూపాయల సొమ్ము దొరుకుతుంది అతనికి.—'వాడే హంతకుడు. సందేహం లేదు. తనని చంపేస్తాడు.'

వణికిపోతున్నాడు రాంచంద్.

ఆ బోడిగుండు మనిషి రెండు అడుగులు ముందుకి వచ్చాడు.

గుండెల్లో ఏదో గుచ్చుకున్నట్టయింది రాంచంద్‌కి. షర్టు చెమటతో తడిసిపోయింది. ఆతృతగా బస్సుకోసం ఎదురు చూడసాగాడు—బస్సు రావడంలేదు.

'ఎలాగైనా తప్పించుకోవాలి, కానీ ఎలా?'

తన దగ్గరున్న నలుగురికీ 'వాడు హంతకుడు, నన్ను చంపబోతున్నాడని చెప్పి వాణ్ణి పట్టుకుంటే!' ఆలోచన వచ్చింది రాంచంద్‌కి.

'కానీ వాడు బలంగా వున్నాడు. తనతోపాటు ఆ నల్గురినీ కూడా పొడిస్తే!'

'గట్టిగా' అరవాలనిపించింది. ఆ హంతకుడిమీద పడి చితక తన్నాలనిపించింది.

అది అసాధ్యం రాంచంద్ విషయంలో.

హంతకుడు ఇటే వస్తున్నాడు. ఇంకొంచెం ముందుకి వచ్చాడతను—కొంచెం కొంచెంగా దగ్గరికి వస్తున్నాడు. వున్నట్టుండి మీదపడి పొడిచేస్తాడేమో!

ఇక తను ఇక్కడ వుండగూడదు. ఏం చెయ్యాలి, ఇక్కడినుంచి కొంతదూరం పరుగెత్తి తప్పించుకుని ఆటోలో వెళ్ళిపోవాలి.

పరుగు ప్రారంభించాడు—రోడ్డుమీద జనం విచిత్రంగా చూస్తున్నారు. ఇప్పటివరకూ నిలబడిన ఆ మనిషి ఎందుకు పరుగెత్తుతున్నాడో వారికి అర్థంకాలేదు

ఎవరో తరుముతున్నట్టు, మీదపడి చంపుతున్నట్టు, మృత్యువు మింగేస్తున్నట్టు పరుగెత్తుతున్నాడు రాంచంద్.

పరుగెత్తుతూనే ఒకసారి వెనక్కి తిరిగి చూశాడు, హంతకుడు వస్తున్నాడేమోనని!

అంతే! జరగరానిది జరిగిపోయింది ఆ క్షణంలో. ఎదురు దెబ్బకి బోర్లా పడిపోయాడు రాంచంద్.

ఓ పిటీబస్సు అదే సమయంలో మీదికి వచ్చేసింది, జనానికి ఆర్తనాదం విన్పించింది

రక్తపు మడుగులో వున్నాడు రాంచంద్.

* * *

కొన వూపిరితో హాస్పిటల్‌లో చేర్చబడ్డాడు రాంచంద్.

కొద్ది నిమిషాల క్రితమే కళ్ళు తెరిచాడు. ఎదురుగా కొందరు మనుషులు కనిపించారు. వాళ్ళు బస్ షెల్టరులో కనిపించినవారు. వాళ్ళలో బోడిగుండు మనిషిగూడా వున్నాడు. రాంచంద్ వంక జాలిగా చూస్తున్నాడు.

భార్య ఏడుస్తోంది పోలీసులు, డాక్టరుగూడా కనిపించారు.

"వాళ్ళంతా నిన్ను పరామర్శించడానికి వచ్చారు.... ఎందుకు మీరు రోడ్డుమీద పరుగెత్తారు" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"అర్ధరాత్రి ఫోన్‌కాల్ వచ్చింది. నన్ను ఎవరో చంపుతానని బెదిరించారు. అప్పటినుంచి 'భయంభయంగా' వుంది. బస్‌స్టాప్‌లో అతన్ని చూసి హంతకుడని పరు

గెత్తాను" అన్నాడు రాంచంద్.

"నో. అతను హంతకుడు కాదు. అతనే సమయానికి నిన్ను హాస్పిటల్‌లో చేర్పించాడు ఆ పని మేం వచ్చేవరకూ చెయ్యగూడదని తెలిసినా—ఈ రోజు ఏప్రిల్ ఒకటవ తేదీ. మీలాగే చాలామందికి అటువంటి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని రిపోర్ట్సు వచ్చాయి మాకు. ఎవరికీ ఎటువంటి హానీ జరగలేదు. మీలో వున్న భయాన్ని మీరే పెంచుకున్నారు. ఆ భయమే మిమ్మల్ని తరిమి తరిమి ప్రమాదానికి గురిచేసింది" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఇంకా నమ్మకం కుదరలేదు రాంచంద్‌కి. ఆ బోడి గుండు మనిషివంకే చూస్తున్నాడు. □

ప్రారంభోత్సవం!

సీరియల్

కాంచన శిఖరం

వాసుకి

(గత సంచిక తరువాయి)

'అపర్ణ పెట్టిన గావుకేక విని వచ్చారన్నమాట' అనుకున్నాడు.

జరిగిందంతా చెప్పాడు కిశోర్.

"ఇదేం బాగాలేదురా కిశోర్. మనం తలపెట్టిన కార్యం

యెటువంటిదో అర్థం చేసుకున్నావా? అంతగా ఆగలేని వాడివి మా వెంట యెందుకొచ్చావ్? యెక్కడయినా స్థిరంగా వుండిపోవాల్సింది" కోపంగా అన్నాడు మేఘనాధ్.

"జానేదేవ్ భాయ్!" జ్వాలా సర్ది చెప్పబోయాడు.

"అవును దాదా! ఆ అమ్మాయికి ప్రెగ్నెన్సీ వచ్చిందనుకో. మనం యెన్ని తిప్పలు పడాలి?" అన్నాడు మేఘనాధ్.

అపర్ణ నెమ్మదిగా కళ్ళు తెరిచింది. కిశోర్ ఆదుర్దాగా ఆమెమీదకు వంగి "అపర్ణా" అన్నాడు.

"కిశోర్ యేం జరిగింది?" నెమ్మదిగా లేస్తూ అంది అపర్ణ.

"ఏం జరగలేదు. చెట్టు దిగుతూ జారిపడ్డావు. అంతే!" అన్నాడు కిశోర్.

"కాదు. నా మీదకు యేదో జంతువు దూకింది. అదేమిటి?"

"ఏమో తెలియడంలేదు."

అందరివంకా చూసి సిగ్గుతో కుంచించుకుపోయింది అపర్ణ.

"కిశోర్ భాయ్! మీ రిద్దరూ టెంట్‌కి వెళ్ళిపోండి. దాని సంగతి మేం చూస్తాం" వారి ఇబ్బంది గమనించి అన్నాడు జ్వాలా.

కిశోర్, అపర్ణ అక్కడ్నుంచి బ్రతుకు జీవుడా అని నెమ్మదిగా జారుకున్నారు.

"వాళ్ళసలే సగం చచ్చివుంటే మీరు తిడతారెందుకు?" నవ్వుతూ అన్నాడు జ్వాలా.

"వాళ్ళుచస్తే ఫర్వాలేదు. ఆ తర్వాత మనల్ని చంపుతారు

గదా. అసలు ఆడపిల్లను మన వెంట తీసికొని రావడమే తప్పు దాదా!" అన్నాడు మేఘనాథ్ చిరాకు ప్రదర్శిస్తూ.

"రెడ్డి చెప్పింది నిజమే దాదా! పూర్తి ఆరోగ్యం వుంటేనే మన జర్నీ సుఖంగా సాగుతుంది. ఆ అమ్మాయికి ప్రెగ్నెన్సీ వచ్చిందనుకో. అప్పుడు సమస్యే గదా!" అన్నాడు ఫణీంద్ర.

"అవుననుకో. తర్వాత వార్నింగ్ యివ్వొచ్చు. నలుగురి ముందూ అంటే ఫీలవుతారు" అన్నాడు జ్వాలా.

"ప్రెగ్నెన్సీ రాకుండా జాగ్రత్త పడుతున్నారేమోలే. మనకేం తెలుసు?" నవ్వుతూ అన్నాడు కృష్ణమూర్తి.

"అదీ నిజమే. ఈ కాలంవాళ్ళకి అటువంటివి ఎవరూ నేర్పనవసరం లేదు" అన్నాడు జ్వాలా.

చెట్టుమీద కొమ్మల్లో చప్పుడైంది.

అంతా పైకి చూశారు.

జ్వాలా బ్యాటరీ ఫోకస్ చేశాడు పైకి. యేమీ కన్పించ లేదు. చెట్టుకొమ్మలు వూగుతున్నాయి.

"పైన ఏదో వుందిరా భాయ్?" అన్నాడు జ్వాలా.

"ఏమై వుంటుంది?"

"అదే తెలియడంలేదు."

"చెట్టెక్కే జంతువు చిరుతపులి. బహుశా అదేనేమో?"

"నో. చిరుతపులే అయితే ఈ పాటికి అపర్ణ దానికి ఫలహారమయ్యేది" అన్నాడు జ్వాలా.

"మరి ఇంకేమిటి?"

"కొండ చిలువ?"

"అదీకాదు. అది మానుకు చుట్టుకుని వుంటుంది. అయినా అది చాలా పొడుగు వుంటుంది. తలో, తోకో

కన్పించకుండా దాక్కునేంత తెలివి దానికి లేదు."

"సస్పెన్స్‌గా వుందే."

"చీకట్లో అలాగే వుంటుంది. తెల్లవారనివ్వు. అదే కనిపిస్తుంది" అన్నాడు జ్వాలా.

నెమ్మదిగా తెల్లవారింది.

అక్కడే కాలకృత్యాలు తీర్చుకున్నారు.

సూర్యోదయమైంది.

తెల్లటి వెలుగు చెట్టుమీద పడింది. ఆ చెట్టు పేరేమిటో తెలియదు. అరచేతి వెడల్పునున్న ఆకులు, విశాలమైన కొమ్మలతో చాలా ఎత్తుగా వుంది. ఎంత పైకి అయినా ఎక్కడానికి వీలుగా వున్నాయి కొమ్మలు.

అపర్ణ, కిశోర్ బట్టలు చినిగి పీలికలై అక్కడక్కడా వ్రేలాడుతున్నాయి.

జ్వాలా తటాకం ఒడ్డునున్న వెదురుగడ నరికి తెచ్చాడు. దాదాపు పది అడుగుల ఎత్తు వుందది. దాన్ని పట్టుకుని జ్వాలా చెట్టు పైకి వెళ్ళాడు.

"అది ఎక్కడైనా కన్పిస్తే నాకు చెప్పండి" క్రింద నిల్చున్నవాళ్ళకి చెప్పాడు.

అలాగే తలలు వూపారు.

మేఘనాధ్ తుపాకీ పట్టుకుని రెడీగా వున్నాడు.

చెట్టు సగం వరకూ వెళ్ళేసరికి మెరుపులా జ్వాలా మీదకు దూకింది ఆ ఆకారం. దాని పొడవాటి గోళ్ళతో మెడమీద గుచ్చింది. జ్వాలా కర్రతో అదిలించాడు. కీచుమని అరుస్తూ మీదకి దూకుతోంది.

"దాదా! దాని తలమీద కొట్టు" అరిచాడు మేఘనాధ్.

జ్వాలాకి పట్టు చిక్కలేదు.

విసురుగా దాన్ని క్రిందకు నెట్టివేశాడు. ఆ వూపుకు

అది మానుపెంచే జారుతూ క్రింద పడిపోయింది.

మేఘనాధ్ తుపాకీ వెనక్కి తిప్పి నెత్తిమీద ఒక్కటి వేశాడు.

కీచుగా, వికృతంగా అరిచి పడిపోయింది. దాని కళ్ళు మూసుకుపోయాయి. అప్పుడు స్పష్టంగా చూశారు.

జుట్టు రాగిరంగులో అట్టలు కట్టుకుపోయివుంది. మనిషి ముఖం. కాళ్ళు, చేతులు మొద్దుబారిపోయి వున్నాయి. నాలుగు కాళ్ళమీద నడిచే మనిషి ఆకారం అది. శరీరం గోధుమ రంగులో వుంది.

బోర్లాపడిన దాన్ని వెల్లకిలా తిప్పాడు మేఘనాధ్. ఆశ్చర్యంతో అంతా నోళ్ళు తెరిచారు.

పదిహేను, పదహారేళ్ళ ఆడపిల్లకు వుండే శరీర సౌష్టవం గోచరించింది. ఎదుగుతున్న రొమ్ములు, మర్మ స్థానం ఆడపిల్లనే విషయం స్పష్టం చేస్తున్నాయి.

"దాదా! ఇదేం జంతువు? అచ్చం మనిషిలా వుంది?" ప్రశ్నించాడు మేఘనాధ్.

జ్వాలా పరీక్షగా చూశాడు చాలాసేపు.

"ఇది మనిషేరా బాయ్! సందేహం లేదు" అన్నాడు.

"మనిషా? విచిత్రంగా వుందే?"

"ఇది నాలుగు కాళ్ళమీద గెంతుతున్నది దాదా! మనిషెలా అవుతుంది?"

"నమ్మబుద్ధి పుట్టడంలేదు."

"ఆకారం చూస్తే ఆడపిల్లలా కనిపిస్తోంది. మనిషి పోలికలున్న కోతిజాతికి చెందినదేమో?"

జ్వాలా తల అడ్డంగా వూపాడు.

"టార్జాన్ కథ వినలా?"

"విన్నాం."

"ఇది ఆడ టార్జాన్. ఎప్పుడో దీని చిన్నతనంలో తల్లిదండ్రుల నుంచి అడవిలో విడిపోయి వుంటుంది. అప్పట్నుంచి మనిషి కంటపడకుండా పెరిగింది. అడవిలో జంతువుల్ని చూసి తను వాటిలా నాలుగు కాళ్ళమీద నడవడం, చెట్లెక్కడం వగైరా నేర్చుకుని జీవిస్తూ వుంది."

జ్వాలా చెప్పింది వాస్తవానికి దగ్గరగానే వుంది. జంతువులా నాలుగు కాళ్ళమీద నడవడం అలవాటు కావడంతో నడుము వంగిపోయి వింతగా కనిపిస్తోంది.

"చచ్చిందేమో చూడు" అన్నాడు కృష్ణమూర్తి.

"చావలేదు. తెలివితప్పింది షాక్‌తో" అన్నాడు మేఘనాధ్ కదులుతున్న గుండెవంక చూస్తూ.

"ఏం చేద్దాం దీన్ని?"

"మనవెంట తీసికెళ్దాం దాదా?"

జ్వాలా నవ్వాడు.

"ఇదొక ప్రాబ్లమ్ మనకు. మనకు మచ్చిక కావాలంటే కొంత కాలం పడుతుంది. దీని తిండి, అలవాట్లు మనకు తెలియవు. అదీకాక కొత్త వాతావరణంతో అడ్జెస్ట్ అవుతుందో, లేదో?" అన్నాడు.

"ట్రై చేద్దాం దాదా! పాపం అదీ మనిషే గదా! దురదృష్టవశాత్తు జంతువుగా జీవిస్తోంది. దాన్ని మనిషిగా మార్చగలిగితే మనకు పుణ్యం గూడా!"

"మీ ఇష్టం. నాదేముంది" నవ్వాడు జ్వాలా.

"దీనికి వనరాణి అని పేరు పెడదాం. ముద్దుగా వుంటుంది" అన్నాడు మేఘనాధ్.

"మంచి పేరు" మెచ్చుకున్నారు అంతా.

"అది తెలివిలోకి వచ్చేలోపుగా నెయిల్ కట్టర్‌తో దాని గోళ్ళు కత్తిరించండి. లేకపోతే మీదపడి రక్క-

తుంది” అన్నాడు జ్వాలా తన మెడమీద తడుముకుంటూ.

“దాదా! నువ్వు వెంటనే టి.టి. చేయించుకోవాలి. వనరాణి గోళ్ళవిషం నీకు ఎక్కివుంటుంది” అన్నాడు కృష్ణమూర్తి.

“పదండి పోదాం” అన్నాడు జ్వాలా.

“వనరాణిని ఎత్తుకెళ్దామా?” ప్రశ్నించాడు మేఘనాధ్.

“తప్పదుగా” నవ్వాడు జ్వాలా.

మేఘనాధ్ తుపాకి కృష్ణమూర్తికి యిచ్చి వనరాణిని ఎత్తటానికి ప్రయత్నిస్తుంటే ఫణీంద్ర గూడా సహాయం చెయ్యడానికి వచ్చాడు.

“దీన్ని మొయ్యడానికి ఇద్దరు కావాలా?” అని వారించాడు మేఘనాధ్.

“రెడ్డిభాయ్ చెప్పింది నిజమే. అది ఆడపిల్ల. దాని భారం ఒక్కరే మొయ్యాలి. పార్టనర్‌షిప్ పనికిరాదు” అంటూ నవ్వాడు జ్వాలా.

“రెడ్డి వనరాణి ప్రేమలో పడ్డాడన్న మాట.”

“రెడ్డీ వనరాణిని మచ్చిక చేసుకో. ఆనక పెళ్ళి చేసుకుందువుగాని.”

అందరూ నవ్వుతూ వుంటే మేఘనాధ్ తనూ శృతి కలిపి వనరాణిని భుజం మీదకు ఎత్తుకున్నాడు. అందరూ టెంట్ దగ్గరకు చేరుకున్నారు.

వనరాణిని చూపి అపర్ణ, కిశోర్ ఆశ్చర్యపోయారు.

“మీ బట్టలు దొంగిలించి అల్లరి పెట్టింది యిదేరా కిశోర్” అన్నాడు మేఘనాధ్.

“నీకు తోడుగా ఒక చెల్లెల్ని తెచ్చాం. పేరు వనరాణి. దీని భారం అంతా నీదేనమ్మా!” అన్నాడు జ్వాలా నవ్వుతూ.

"ఛీ....ఛీ....ఇదేమిటి బట్టలు లేకుండా" అపర్ణ సిగ్గు పడింది వనరాణి నగ్నదేహం చూస్తూ.

జ్వాలా టూకీగా తను వనరాణి గురించి వూహించిన దంతా చెప్పాడు.

అపర్ణ మనసు జాలితో నిండిపోయింది.

"పాపం! ఏ తల్లికన్న బిడ్డో దాదా! ఇలా అడవిపాలి బడింది" అంది నిట్టూరుస్తూ.

23

మేఘనాథ్ సెయిల్ కట్టర్‌తో దాని గోళ్ళు తొలగించాడు. కత్తెరతో దుబ్బులా వున్న జుట్టు సంస్కరించాడు.

అపర్ణ తలకు నూనె పట్టించి చిక్కులు విడదీసింది. ఒక అండర్ వేర్ తెచ్చి తొడిగింది.

కృష్ణమూర్తి ఒక పాతచొక్కా సైజ్ చేసి వనరాణి కోసం తయారుచేశాడు. అది సరిగ్గా సరిపోయింది. దానికి తెలివి వచ్చాక పారిపోకుండా వుండేందుకు నైలాన్ తాడు మెడకి కట్టి ఒక చెట్టుకి బిగించారు.

ఇప్పుడు వనరాణి టార్జాన్ వీరుడిలా కొత్తరూపు దాల్చింది.

అంతా దానికి తెలివి రావడం కోసం ఎదురు చూడ సాగారు. గంటన్నర గడిచినా అలాగే పడివుంది. ఇక లాభం లేదని టెంట్ తీసివేసి, ప్రయాణానికి సిద్ధపడుతూ వుండగా కీచుమని శబ్దం వినిపించింది.

వనరాణి కీచుమని అరుస్తోంది. కళ్ళు పెద్దవిచేసి భయం, భయంగా చూస్తోంది వారివంక. మెడలో తాడు వూడలాగా లని ప్రయత్నించింది. పళ్ళతో కొరికింది. కాని అది తెగ లేదు. తన వంటికి అతుక్కునివున్న చొక్కా అండర్ వేర్ వంక విచిత్రంగా చూపింది. తర్వాత చించి ముక్కలుచేసి

విసిరిపారేసి మళ్ళీ మామూలుగా నగ్నంగా తయారైంది.

దగ్గరికి వెళ్ళాడు మేఘనాథ్

అతని మీదకు ఎగిరి దూకబోయింది కాని మెడలో తాడు అడ్డం వచ్చి పడిపోయింది. దగ్గరగా వస్తున్న మేఘనాథ్‌ని కోపంగా చూస్తూ పళ్ళు బయటపెట్టి భయపెట్టింది.

"భాయ్! దాన్ని పట్టుకునే ప్రయత్నం చెయ్యకు. కరుస్తుంది" హెచ్చరించాడు జ్వాలా.

మేఘనాథ్ తల వూపాడు.

"మచ్చిక చేసుకోవాలంటే దానికొక రొట్టెముక్క పెట్టరా" సలహా యిచ్చాడు కృష్ణమూర్తి.

మేఘనాథ్ ఒక రొట్టెముక్క తుంచి వనరాణి మీదకు విసిరాడు. దాన్ని పట్టుకుని కొరికి చూసి పారేసింది.

"ఇది పచ్చి మాంసం. పళ్ళు. దుంపలు తినడానికి అలవాటు పడివుంటుంది. దీనికి మన వంటకాలు యెలా రుచిస్తాయి?" అన్నాడు జ్వాలా.

అరగంట సేపు తంటాలుపడినా వనరాణి మేఘనాథ్‌ని దగ్గరకు రానివ్వలేదు. కీచుమని అరుస్తుంది. మీదకు దూకి గోళ్ళతో రక్కాలని ప్రయత్నిస్తుంది. పళ్ళు బైటపట్టి భయపెట్టడానికి చూస్తోంది.

"అది మామూలుగా దారికి రాదురా భాయ్. సర్కస్‌లో పెద్దపులిని, ఏనుగును యెలా లొంగదీసుకుంటారో అలా చేయాలి!" అన్నాడు జ్వాలా తమాషా చూస్తూ.

మేఘనాథ్ ప్రశ్నార్థకంగా చూశాడు.

"దండం ప్రయోగించు"

నిజమే కొడితేగాని భయపడి మాట వినదు అనుకున్నాడు. చిన్న చెట్టుకొమ్మ విరిచాడు. రెండు అడుగుల పొడుగున్న పచ్చికొమ్మ.

వనరాణి మేఘనాధ్‌ని. అతని చేతిలోని కర్రనీ పదే పదే చూపింది. దగ్గరగా వస్తుంటే ఎగిరిదూకింది. కాలిమీద చురుగ్గా ఒక్కటి వేశాడు. కీచుని అరిచింది.

"ప్లీజ్ రెడ్డిగారూ! కొట్టకండి పాపం" అపర్ణ జాలిగా అంది.

"నా పెళ్ళాం నా యిష్టం. కొడతాను, తిడతాను" నవ్వుతూ అన్నాడు మేఘనాధ్.

అంతా గొల్లున నవ్వారు.

"అప్పుడే చెల్లెల్ని వెనకేసుకుని వస్తున్నావే" జోక్ చేశాడు కిశోర్.

అపర్ణ నవ్వి వూరుకుంది.

మేఘనాధ్ నాలుగైదు దెబ్బలు కొట్టేసరికి వనరాణికి శారీరకమైన బాధ అనుభవంలోకి వచ్చి ఎగిరి మీదకు దూకడానికి జంకింది. అతను ముందుకు వస్తుంటే వెనక్కి గెంతింది.

"శభాష్ భాయ్. దారికి వస్తోంది" మెచ్చుకున్నాడు జ్వాలా.

అతను ధైర్యంచేసి వనరాణి చేతిని అందుకున్నాడు. కొరకబోయింది. కర్రతో మూతిమీద కొట్టాడు. కీచుమని పెద్దగా అరిచింది. మళ్ళీ కరవడానికి సాహసించలేదు. కాని కోపంగా చూడడం మానలేదు. ఆ తర్వాత అతను నెమ్మదిగా శరీరమంతా చేతులతో తడిమాడు. ప్రతిఘటించింది కాని ఎగిరి దూకడం, కొరకడం వంటివి చెయ్యలేదు.

"దీని చేతులు బండబారిపోయాయి దాదా! కాళ్ళకి చేతులకి తేడాలేదు" అన్నాడు మేఘనాధ్.

"చేతుల్ని కాళ్ళలా ఉపయోగించడంతో అవి అలా తయారయ్యాయి" అన్నాడు జ్వాలా.

ఒక గంటకి వనరాణిని మేఘనాధ్ కంట్రోల్ చెయ్య గలిగాడు. అతను దగ్గరగా వచ్చినా, చేతులు వేపినా ఏం చెయ్యడంలేదు కృష్ణమూర్తి ఫణీంద్ర గూడా వనరాణిని మచ్చిక చేసుకోవడానికి దగ్గరకు వెళ్ళారు. కాని వనరాణి మళ్ళీ మొదటికి వచ్చింది. ఎగిరి దూకడానికి ప్రయత్నిం చింది. గోళ్ళతో రక్కడానికి చేతులు పంజాలా విప్పింది. వాళ్ళు భయపడి వెనక్కి వచ్చేశారు.

"నా పెళ్ళాం పతివ్రతరా. ఎవర్నీ దగ్గరకు రానివ్వదు" అన్నాడు మేఘనాధ్.

అంతా గొల్లున నవ్వారు మళ్ళీ.

"దాదా! ఇది మన దగ్గర ఎన్నాళ్ళుంటుందో తెలీదు. సందు దొరికితే పారిపోతుంది. దీని ఫోటోలు తీసి వుంచుదాం. తర్వాత ఎప్పుడైనా వీలు కుదిరినప్పుడు పత్రిక లకు పంపొచ్చు" అన్నాడు మేఘనాధ్.

"అలాగే కానివ్వు. పత్రికల వాళ్ళు ఈ వార్తను వరల్డ్ వైడ్‌గా ప్రచారం చేస్తారు" అన్నాడు దాదా.

మేఘనాధ్ కెమెరా తెచ్చి వనరాణిని రకరకాలుగా నిల బెట్టి. కూర్చోబెట్టి ఫోటోలు తీశాడు.

కాసేపటికి జర్నీ మళ్ళీ మొదలయింది.

నైలాన్‌తాడు పట్టుకుని వనరాణిని కంట్రోల్ చేస్తూ నడిపించసాగాడు మేఘనాధ్.

"మీ జంట బాగుంది భాయ్" అని మెచ్చుకున్నాడు జ్వాలా.

"పొట్టి పెళ్ళాం, పొడుగు మొగుడు" అని అంతా నవ్వారు.

"నాలుగు కాళ్ళతో నడుస్తుంటే పొట్టిగా కనిపిస్తోంది. మామూలుగా వుంటే ఐదడుగుల పొడుగుంటుంది. మరీ

అంత పొట్టి కాదులే. మీడియమ్ సైజు" అన్నాడు మేఘ నాథ్ నవ్వుతూ.

మామూలుగా అయితే మౌనంగా సాగిపోయే జర్నీ వనరాణి జాయిన్ అవడంతో నవ్వులతో, చలోక్తులతో హాయిగా నడుస్తోంది.

24

ఆ రోజు ప్రయాణం చురుగ్గా సాగలేదు. ఎత్తు కొండలు, అడవి దట్టంగా. చీకటిగా వుంది. ప్రతి అడుగూ జాగ్రత్తగా వెయ్యాల్సి వచ్చింది.

పది మైళ్ళు నడిచేసరికి సూర్యుడు అస్తమించాడు. దగ్గర్లోనే నీటి వసతివున్న చోటు చూసి టెంట్ వేశారు.

సోలార్ బ్యాటరీతో బల్బు వెలిగించి కెమేరాలో నుంచి ఫిల్మ్ తీసి డెవలప్ చేశాడు మేఘనాథ్. నెగటివ్‌లో వన రాణి బొమ్మలు బాగానే వచ్చినట్లు కనిపిస్తున్నాయి! ఫిల్మ్ ఆరబెట్టాడు. తర్వాత ప్రింట్లు వేశాడు. బొమ్మలు సంతృప్తి కరంగా వచ్చాయి. వెరీగుడ్ అనుకున్నాడు. పడుకుని నిద్రపోయాడు.

అర్ధరాత్రి యెవరివో కేకలు వినిపించాయి. ఉలిక్కిపడి నిద్రలేచాడు. టెంట్‌లో నుంచే బైటకు పరిగెత్తాడు. ఫణీంద్ర నెగడు దగ్గర సెంట్రీ డ్యూటీ చేస్తున్నాడు. అతను ఆందోళనతో కేకలు పెడుతున్నాడు.

"ఏం జరిగింది?" ఆదుర్దాగా అడిగాడు మేఘనాథ్. అప్పటికే అంతా నిద్రలేచి వచ్చారు.

"ఎలుగుబంటి...." రొప్పుతూ అన్నాడు ఫణీంద్ర.

"మనం పట్టుకున్న వనరాణిని విడిపించుకుని పోయింది" ఫణీంద్ర అది పోయిన వైపు చెయ్యెత్తి చూపించాడు.

మేఘనాథ్ తుపాకీ లాక్కుని పరిగెత్తాడు. జ్వాలా

బ్యాటరీ లైటు తీసుకుని అనుసరించాడు. దాదాపు యాభై గజాల దూరంలో అవి కన్పించాయి. ఎలుగుబంటి ఒకటి కాదు. నాలుగైదు సైజులవారీగా వున్నాయి. మధ్యలో వన రాణి వాటితోపాటు పారిపోతూ వుంది.

"దాదా! తుపాకీతో కొట్టనా?" అన్నాడు మేఘనాధ్.

జ్వాలా అడ్డంగా తల వూపాడు.

"ఇప్పుడు అర్థమైంది దీని కథ. చిన్నప్పట్నుంచి దీన్ని ఒక ఎలుగుబంటి పెంచుతున్నదన్న మాట. అవన్నీ దాని పిల్లలే. పెంచిన ప్రేమతో అది మనల్ని వెతుక్కుంటూ వచ్చి విడిపించుకుని వెళ్ళింది" అన్నాడు జ్వాలా.

"పాపం దీని జీవితం అంతా అడవిలో జంతువుల సాహచర్యంతో గడపాల్సిందేనా?" జాలిగా అన్నాడు మేఘనాధ్.

"తప్పదు. మన చేతుల్లో ఏమీలేదు" విచారంగా అన్నాడు జ్వాలా.

ఇద్దరూ వెనక్కి వెళ్ళారు.

వనరాణి కొన్ని గంటలపాటు మాత్రమే వారి మధ్య గడిపినా, వారిమీద అది చెరగని ముద్రవేసింది. అది వెంట వుంటే కాలం సరదాగా, గమ్మత్తుగా గడిచిపోయేది అనుకున్నారు.

మర్నాడు ప్రొద్దునే ప్రయాణం మొదలైంది. ఆహార పదార్థాలు రాత్రే తయారుచేసింది అపర్ణ.

ఆ రోజు కనీసం పాతిక మైళ్ళయినా ప్రయాణం చెయ్యాలని జ్వాలా సూచించాడు. ఎక్కడా ఆగకుండా జర్నీ చేస్తే చీకటిపడే సమయానికి ఢోల్‌పూర్ దాటిపోవచ్చు. ఆ పల్లె మంగల్‌సింగ్ స్థావరం అని రాహుల్ హెచ్చరించిన విషయం అందరికీ గుర్తుంది.

ఎలాగైనా ఆ వూరు తప్పించుకు పోవాలంటే కొంత దూరం చుట్టూ పోవల్సి రావచ్చు. దగ్గరి దారి అని చిక్కుల్లో పడేకంటే కొంచెం దూరమే అయినా దోల్‌పూర్‌కి దూరంగా ప్రయాణం చేసి దాటిపోవడం మేలు అనుకున్నారు.

ఎత్తు పల్లాలు యెక్కువ లేకపోవడంతో జర్నీ స్పీడ్‌గానే సాగింది. అయితే అడవి మాత్రం పెద్దపెద్ద వృక్షాలతో దట్టంగానే వుంది.

సాయంకాలం నాలుగు గంటలకు ఎత్తైన పర్వతం మీదకు చేరారు. అక్కడ్నుంచి లోయలో కనిపిస్తోంది దోల్‌పూర్. గ్రామం చిన్నదే. ఇళ్ళల్లో నుంచి పొగ వస్తోంది. పొలాలు పచ్చగా కనిపిస్తున్నాయి ఆ లోయలో. ఊరి చుట్టూ వెదురు పొదలు దట్టంగా వున్నాయి.

దోల్‌పూర్‌కి మూడువైపులా కొండలు వుంటే నాలుగో వైపున సన్నటి ఏరు ప్రవహిస్తోంది. ఆ ఏటి నీళ్ళే ఆ వూరి వ్యవసాయానికి ఆధారం చేసుకున్నారు.

జ్వాలా కొంతసేపు ఆ పరిసరాలన్నీ జాగ్రత్తగా పరిశీలించాడు.

"మనం దోల్‌పూర్ గుండా వెళ్ళకుండా దాటి పోవాలంటే ఈ కొండపై నుంచి చుట్టూ తిరిగి, ఆ ఏటిలో నుంచి దాటిపోవాలి. అప్పుడు వూళ్ళోకి వెళ్ళే పని వుండదు" అన్నాడు చివరకు.

పర్వతం పైనుంచి కాకుండా ఒక పక్కనుంచి నడవడం సాగించారు. ఊళ్ళో నుంచి చూసేవారికి కనిపించరు. కొండపైనుంచి నడిస్తే యెవరికైనా కనిపించే ప్రమాదం వుంది.

దారి సరిగాలేదు. జర్నీ నత్తనడక నడుస్తోంది. రెండు

గంటలు గడిచినా ఆ కొండ అంచుకు రాలేకపోయారు.

సూర్యుడు అస్తమించబోతున్నాడు.

చీకట్లో అయినా ఆగకుండా ప్రయాణం చేయాలని నిశ్చయించుకున్నారు. ఎడతెగని నడక. అందరికీ అలసటగానే వుంది. అయినా పళ్ళు బిగువున అడుగులు వేస్తున్నారు. కనీసం పర్వతం అంచుకు చేరుకుంటే ఏరు తగులుతుంది. అక్కడ కాస్త తిండి తిని విశ్రాంతి తీసుకుంటే కాస్త రిలీఫ్ దొరుకుతుంది.

సంధ్య కాంతులు మాయమైపోయి చీకటి ముసిరింది.

పర్వతం అంచు దిగి ఒక చెట్టుక్రిందకు చేరారు. చెట్టు మీద ఏమైనా వున్నాయేమోనని లైటువేసి చెక్ చేశాడు జ్వాలా.

చిరాకుగా వుందని అంతా స్నానాలు చేశారు. తిండి తిని, కడుపు నిండా నీళ్ళు త్రాగారు. ప్రాణానికి హాయిగా వుంది. కళ్ళు మూసుకుంటే నిద్ర వస్తోంది.

దోల్‌పూర్ రెండు మైళ్ళు దూరంగా వున్నట్లు మినుకు మినుకు మంటున్న దీపాలు తెలియజేస్తున్నాయి.

అపర్ణ బాగా అలసిపోయింది. ఆమెను చూస్తుంటే కిశోర్‌కి బాధగా వుంది.

"దాదా! ఈ రాత్రికి రెస్ట్ తీసుకుని, తెల్లవారకుండానే జర్నీ మొదలుపెడితే యెలా వుంటుంది?" కిశోర్ ప్రపోజ్ చేశాడు.

"ఏడ్చినట్లుంటుంది?" అన్నాడు జ్వాలా.

"ఏం?"

"మంగల్‌సింగ్‌కి దొరికిపోవడం సులభం అవుతుంది" అన్నాడు జ్వాలా నవ్వుతూ.

"దోల్‌పూర్ మంగల్‌సింగ్ స్థావరం కాదు. ఈ చుట్టు

పక్కల యెక్కడో వుంటాడు. అటువంటప్పుడు మనకి భయం యెందుకు?"

"అందుకే భయపడాలి. దోల్‌పూర్ అతని ఆయువు పట్టు ఆ వూళ్లో వాళ్ళంతా అతని నమ్మినబంట్లు. మనం ఆ వూళ్లో ప్రవేశిస్తే ఎవరో కొత్త వాళ్ళొచ్చారనే విషయం నిముషాల మీద అతనికి అందుతుంది. ఆ వూరు ప్రవేశించ లేదు కాబట్టి అతని అనుచరుల కంటబడే ప్రమాదం వుంది. వాళ్ళెప్పుడూ కాషస్‌గా వుంటారు."

జ్వాలా మాటలు కిశోర్‌కి సరిగా వంటబట్టలేదు. అక్కడ వుండడం మాత్రం ప్రమాదం అని తెలుసుకున్నారు.

బయల్దేరడం తప్పలేదు.

చీకట్లో ప్రయాణం సరికొత్త అనుభవం.

ఏరు ఎక్కువ లోతు లేదు. మోకాళ్ళు మునుగుతున్నాయి. అడుగున గులకరాళ్ళు తగులుతున్నాయి. ఫర్లాంగు వెడల్పున్నా అక్కడక్కడా నీళ్ళు లేవు, ఇసుక దిబ్బలున్నాయి. పెన్‌టార్చి మాత్రమే వుపయోగిస్తూ పరిమితమైన వెలుతురులోనే నడుస్తున్నారు.

ముందుగా జ్వాలా, సామాన్లు మోస్తున్న గార్దభాలు అవతలి ఒడ్డుకు చేరుకున్నారు. ఆ తర్వాత ఒక్కరొక్కరే చేరుకున్నారు.

'హమ్మయ్య ఒక గండం గడిచింది' అని అంతా తృప్తిగా నిట్టూర్చారు

కనీసం ఒక మైలుదూరం పోయాక జర్నీ బ్రేక్ గురించి ఆలోచించవచ్చు అనుకున్నాడు జ్వాలా. మూవ్ అవుదామనుకుంటూ వుండగా కళ్ళు మిరుమిట్లు గొలిపే వెలుగు ముఖాలమీద పడింది. అందరి కళ్ళూ చెదిరిపోయాయి.

ఫైవ్ సెల్స్ బ్యాటరీలైట్లు ఒక్కసారే నాలుగైదు ఫోకస్ చేస్తుంటే వస్తున్న కాంతి అది.

కళ్ళకి చేతులు అడ్డంపెట్టుకుని చూసేసరికి గుండెలు జారిపోయాయి.

గుర్రాలమీద కూర్చుని యమభటుల్లా కనిపించారు డాకూ ముఠా.

మేఘనాథ్ తుపాకీ గురిపెట్టబోతుండగా అందులో ఒకడు మెషిన్‌గన్‌తో పైకి టపటప లాడించాడు. బులెట్ శబ్దాలతో ఆ లోయ ప్రతిధ్వనించింది.

"తుపాకీ కిందపడెయ్యరా బచ్చా! లేకపోతే అనవసరంగా చస్తావ్" కఠినంగా వుంది అతని గొంతు.

మేఘనాథ్, జ్వాలా తమ చేతుల్లో తుపాకీలు జారవిడిచారు.

"ఇప్పుడు చెప్పండిరా, ఎవరు మీరు?"

"బాటసారులం."

"ఎక్కడికి పోతున్నారు?"

"రాజాఖేడ్ పోతున్నాం."

"చీకట్లో ఎందుకు పోతున్నారు?"

"త్వరగా పోవాలని."

జ్వాలా సమాధానం విని వికటంగా నవ్వాడు.

"నిజం చెప్పరా! బడేమియా. లేకపోతే ఒక దెబ్బకి చస్తావ్."

జ్వాలా వెంటనే సమాధానం చెప్పలేకపోయాడు.

"నువ్వేదో దాస్తున్నావ్‌రా ముసిలోడా. అసలిది దారి కాదు. దారికాని దారిలో చీకట్లో పోతున్నారంటే అర్థం ఏమిటి? నిజం చెప్పు."

"నిజమే సాబ్."

గుర్రం ముందుకు కదిలింది.

"నిజం చెప్పరా కుక్కా!" అంటూ బూటు కాలితో దాదా గుండెలమీద తన్నాడు ఒకడు.

జ్వాలా తూలి వెనక్కి పడిపోయాడు.

అందరికీ గుండెలు మండుతున్నాయి. రక్తం మరిగింది. కాని ఏమీ చెయ్యలేని నిస్సహాయ స్థితి అది. ఆ అవమానం భరించలేకపోతే ఆ కిరాతకుల చేతిలో చావు తప్పదు.

"ఏరా మీరు పోలీసులేనా?"

"కాదు సాబ్."

"మారువేషాల్లో మాకోసం వెతుకుతున్నారు కదూ."

"లేదు సాబ్!"

"వీళ్ళు పారిపోకుండా కట్టి పడెయ్యండిరా."

అంతా గుర్రాలు దిగారు.

అందర్నీ ఒకటే తాడుకి కదలకుండా కట్టేశారు.

25

మంగల్‌సింగ్ సింహంలా దర్జాగా పరుపుమీద, బాలీసులకు ఆనుకుని కూర్చున్నాడు. ఎత్తైన అరుగుమీద మందంగా ప్రత్యేకంగా తయారుచేసిన వున్నతాసనం అది. కూర్చోవడానికి, పడుకోవడానికి గూడా వీలుగా వుంది.

మంగల్‌సింగ్ లావుగా వున్నా చురుగ్గా కనిపిస్తున్నాడు. మంచి గోధుమరంగు. దుబ్బు మీసాలు. అతని చూపులు కత్తుల్లా దూసుకుని వస్తున్నాయి. ముఖం కరుకుగా వుంది. నీలం రంగు పిల్కు జుబ్బా, పైజామాలో వున్నాడు. నుదుట ఎర్రటి బొట్టు పొడుగ్గా వుంది. కొత్తవాళ్ళెవరైనా చూడగానే భయపడేటట్లున్నాడు.

అతని ప్రక్కనే కూర్చునివుంది భవాని. మంగల్‌సింగ్ భార్య. మంగల్‌సింగ్‌కి తగిన జోడీగా వుంది. ఎత్తులోను,

అందంలోను అతనికి దీటుగా వుంది. ఎర్రటి పట్టుచీర, వంటినిండా బంగారు నగలతో పటంలోని లక్ష్మీదేవిలా వుంది. ఆమె వంటిమీద ఎన్ని నగలున్నాయో చెప్పడం కష్టం. వాళ్ళనిచూసి వారికి పెళ్ళి కావలసిన కూతురుందని నమ్మడం కష్టం.

ఆ హాలు విశాలంగా వుంది. అందర్నీ మంగల్‌సింగ్ ఎదురుగా నిలబెట్టారు. అప్పుడు వుదయం పదిగంట లయింది. రాత్రి అంతా కదలకుండా బంధించినా వుదయం విముక్తి కలిగించి కాలకృత్యాలు తీర్చుకోనిచ్చారు. తిన డానికి రొట్టెలు. టీ ఇచ్చారు.

వాళ్ళ చుట్టూ మంగల్‌సింగ్ అనుచరులు పాతిక మంది వరకూ అటెన్షన్‌లో నిల్చుని వున్నారు.

"బడేమియా ఆప్‌కా నామ్ క్యాహై?" మంగల్‌సింగ్ మర్యాదగానే ప్రశ్నించాడు

"జ్వాలాప్రతాప్ సాబ్" వినయంగా అన్నాడు.

"మా వాళ్ళు చెప్పిందంతా నిజమేనా?"

"జీ సాబ్" అన్నాడు జ్వాలా.

"నిజం చెప్పు? రాత్రి ప్రయాణం ఎందుకు చేస్తు న్నారు?"

"తొందరగా వెళ్ళాలనే సాబ్."

"ఏ వూరు మీది?"

"విజయపూర్ సాబ్."

"ఎక్కడికి వెళుతున్నారు?"

"రాజాఖేడ్"

"అక్కడెవరున్నారు?"

"నా తమ్ముడున్నాడు సాబ్."

"పేరు?"

"మదనసింహ్."

మంగల్‌సింగ్ రకరకాల ప్రశ్నలు వేశాడు. జ్వాలా అన్నింటికి తొణకకుండా సమాధానాలు చెప్పాడు.

"మీరు పోలీసులు కాదని నమ్మవచ్చునా?" ఆఖరుగా ప్రశ్నించాడు.

"నా తల్లిమీద ప్రమాణం సాబ్. మేము పోలీసులం కాదు" నమ్మకంగా అన్నాడు జ్వాలా.

మంగల్‌సింగ్‌కి జ్వాలామీద విశ్వాసం కుదిరినట్లే కనిపించింది. అతని ముఖం ప్రసన్నంగా వుంది. కొంచెం సేపట్లో వారిని వదిలేయమని ఆజ్ఞ ఇచ్చివుండేవాడే.

ఇంతలో అతని అసిస్టెంట్ ఒకడికి బ్రహ్మాండమైన ఐడియా వచ్చింది.

"సాబ్ వీళ్ళు పోలీసులైతే గుర్తింపు కార్డులు వుండి వుంటాయి. వాటిమీద వీళ్ళ ఫోటోలు తప్పకుండా వుండి తీరతాయి. సి.ఐ.డీలు వాటిని తమ సామాన్లల్లోనో రహస్యంగా దుస్తుల్లోనో దాచి వుంచుతారు."

మంగల్‌సింగ్ సాలోచనగా తలవూపాడు. అసిస్టెంట్ చెప్పింది నచ్చినట్లే కన్పించింది.

"సామాన్లన్నీ వెతకండి. ఏదైనా దొరికితే అప్పుడు చెప్పండి. లేకపోతే వదిలెయ్యండి" అన్నాడు మంగల్ సంగ్.

ఆ తర్వాత అక్కడ్నుంచి లేచి లోపలకు వెళ్ళిపోయాడు. భవాని అతన్ని అనుసరించింది.

ఒక్కొక్కళ్ళనీ గదిలోకి తీసికెళ్ళి వంటిమీది బట్టలు విప్పదీయించి చూశారు. అపర్ణని మాత్రం వదిలేశారు. సామాన్లన్నీ అంగుళం, అంగుళం నిశితంగా వెదికారు.

అప్పుడు కన్పించాయి జ్వాలా తోలుసంచిలో. అవి రాహుల్ తాలూకు బంగారు నగలు. వాటిని చూడగానే వాళ్ళు బిత్తరపోయారు.

మంగల్‌సింగ్‌కి కబురు వెళ్ళింది. వెంటనే వచ్చాడు. బంగారు నగలు పరీక్షగా చూశాడు.

"సాబ్ ఇవి మనవే. రాహుల్‌కి భాగంగా ఇచ్చినవి" అసిస్టెంటు చెప్పాడు.

మంగల్‌సింగ్ అవునన్నట్లు తల వూపాడు.

"ఈ నగలు మీకు ఎక్కడివి?" సీరియస్‌గా అడిగాడు మంగల్‌సింగ్. అతని ముఖం కోపంతో ఎర్రబడుతూ వుంది.

జ్వాలా మనసులో తర్జనభర్జన పడ్డాడు. ఇప్పుడు మంగల్‌సింగ్‌కి ఏమి సమాధానం చెప్పాలి? రాహుల్ గురించి చెప్పడమా? లేక రాహుల్ తెలియనట్లు నటించడమా?

"మాట్లాడవేమిరా ముసలి పీనుగా? నిజం చెప్పు. మీరంతా సిద్ధీగ్రామం వాళ్ళు కదూ? రాహుల్ బంధువులు కదూ?" మంగల్‌సింగ్ గర్జించినట్లు అడుగుతుంటే అందరి ప్రాణాలు పైపైనే పోయాయి.

"లేదు దొరా! రాహుల్ ఎవరో మాకు తెలీదు" జ్వాలా వినయంగా చెప్పాడు.

"మీకు ఈ నగలు ఎలా వచ్చాయో చెప్పు?"

"సాబ్ నేను నిజం చెప్తున్నాను. మేము సిద్ధీ గ్రామస్థులం కాదు. విజయపూర్ నుంచి బయల్దేరి వస్తుంటే సిద్ధీ గ్రామం దగ్గర చీకటిపడింది. ఆ వూళ్ళో మకాం వేద్దామని వెళ్ళాం. అక్కడ భయంకరమైన దృశ్యం కన్పించింది మాకు. వూరి మధ్య శవాలను పీక్కుతింటున్న తోడేళ్ళ

గుంపు కన్పించింది. మేము భయంతో కొండపైకి వెళ్ళి పోయి అక్కడ ఆ రాత్రి మకాం వేశాం.

వూళ్ళోవాళ్ళంతా ఒక్కసారిగా ఎలా చనిపోయారో మాకు అర్థంకాలేదు. కలరా వంటి అంటువ్యాధితో చని పోయి వుంటారని అనుకున్నాం. అంతా ఒక్కసారిగా పోవడంతో శవాలకు దహన సంస్కారాలు చెయ్యడానికి ఎవరూ మిగిలి వుండరు. అడవిలో నుంచి తోడేళ్ళ గుంపుకు ఆహారంగా మారిపోయారు.

అనాథ ప్రేతాలను దహనం చేస్తే పుణ్యం వస్తుందని మా పెద్దలు చెప్తారు. అందుకే ఆ శవాలను దహనం చేయా లని నిర్ణయించుకుని మర్నాడు తెల్లవారగానే ఆ గ్రామం వెళ్ళాం. తోడేళ్ళను బెదరగొట్టి ఆ శవాలను ఒక్క చోట జేర్చి అక్కడున్న ఇళ్ళన్నీ పడగొట్టి ఆ కర్రలతోనే చితి పేర్చి నిప్పుపెట్టాం. ఆ సమయంలో ఒక ఇంట్లోని చెక్క పెట్టెలో ఈ నగలు దొరికాయి సాబ్."

మంగల్‌సింగ్ అంతా విని తన అనుచరుల వంక చూశాడు.

"ఈ ముసలాడు చెప్పేది నిజమని నమ్మడానికి వీల్లేదు దొరా! వీళ్ళ దగ్గర దొరికింది రాహుల్ తుపాకీయే."

"రాహుల్ ఎక్కడో దాక్కున్నాడు. వీళ్ళు వాడికి ప్రాణాలతో మిగిలిన బంధువులు కావొచ్చు. ఆ నగలు తీసుకుని వీళ్ళు వాడిదగ్గరకు వెళ్తున్నారేమో?"

"రాహుల్‌కి తెలియకుండా నగలు దొరకడం అసాధ్యం సాబ్. పెట్టెలలో అజాగ్రత్తగా ఎవరూ వుంచరు. ఎక్కడో పాతర వేస్తారు. అది వీళ్ళకు దొరికిందంటే రాహుల్ ద్వారానే అయివుంటుంది."

"అరేయ్ ముసలోడా. ఈ తుపాకీ మీ కెక్కడిదిరా!"

గర్జించాడు మంగల్‌సింగ్.

"ఇదిగూడా ఆ ఇంట్లోనే దొరికింది సాబ్" అన్నాడు జ్వాలా.

మంగల్‌సింగ్ విసురుగా వచ్చి జ్వాలా ముఖంమీద గట్టిగా కొట్టాడు. ఆ దెబ్బ మూతిమీద తగిలి నోట్లోనుంచి నెత్తురు వచ్చింది.

"నిజం సాబ్" బాధగా అన్నాడు జ్వాలా.

"అరేయ్ కుక్కల్లారా. మీరు ప్రాణాలతో బతకాలంటే రాహుల్ ఎక్కడున్నాడో చెప్పండి" మంగల్‌సింగ్ నిప్పులు కక్కుతూ అన్నాడు.

"రాహుల్ ఎవరో మాకు తెలీదు సాబ్. మా మాట నమ్మండి. కావాలంటే ఆ నగలు మీరే తీసుకోండి సాబ్. మమ్మల్ని వదలేయండి" బ్రతిమాలుతూ అన్నాడు జ్వాలా.

"రాహుల్ జాడ చెప్పందే మీరు ప్రాణాలతో బైట పడరు. వీళ్ళని తీసికెళ్ళండి. నిజం చెప్పిందాకా మంచి నీళ్ళు గూడా ఇవ్వకండి. అంతవరకు కదలకుండా కట్టెయ్యండి."

మంగల్‌సింగ్ నిప్పులు కక్కుతూ చరచర వెళ్ళిపోయాడు.

అతనటు వెళ్ళగానే యమభటుల్లా మీదపడి పెడరెక్కలు విరిచి కట్టేసి నెట్టుకుంటూ తీసికెళ్ళారు అతని అనుచరులు.

'రాహుల్ బంగారానికి ఆశపడడంవల్ల ప్రాణానికే ముప్పువచ్చింది గదా! వీళ్ళ బారినుంచి బైటపడే దారి వుందా?' అనుకున్నారు అంతా.

26

చేతులు వెనక్కి విరిచికట్టి అందర్నీ బైటకు తీసి కెళ్ళారు. నల్లగా ఎత్తుగా వున్న కొండపైకి ఎక్కవలసిం

దిగా ఆజ్ఞాపించారు. కొండపైకి కాలిబాట వుంది.

మంగల్‌సింగ్ తమకు విధించిన శిక్ష ఏమిటో వాళ్ళకి అర్థంకాలేదు. కొండపైకి చేరుకున్నాక అర్థమైంది. పైన చదునుగా వుంది. చిన్నచిన్న మొక్కలు, పొదలు తప్ప పెద్దపెద్ద చెట్లేమీ లేవు. అక్కడక్కడా ఆరు అడుగుల స్తంభాలు పాతివున్నాయి. ఒక్కొక్క స్తంభానికి పది గజాల దూరం వుంది.

స్తంభాని కొకర్ని చొప్పున కదలకుండా కట్టేశారు.

"సాయంకాలం వస్తాం. అప్పటివరకూ మీకు తిండి తిప్పలు లేవు. ఆ తర్వాతగూడా రాహుల్ జాడ చెప్తేనే తిండి. లేకపోతే ఇట్లాగే ఎండకు మాడి చస్తారు."

వాళ్ళు వెళ్ళిపోయారు.

ఎండ తీవ్రంగా వుంది.

శరీరం వేడికి మాడిపోతోంది చెమటలు ధారగా కారుతున్నాయి. దుస్తులు తడిసిపోయాయి. కదలడానికి వీల్లేదు.

'ఇంతకంటె ప్రత్యక్ష నరకం మరొకటి లేదు' అనుకున్నాడు జ్వాలా.

రాహుల్ ఇచ్చిన బంగారం కొంప ముంచింది. ఈ విధంగా జరుగుతుందని తను వూహించలేదు. జ్వాలాకి తను రంజితాతో కలసి కాంచనశిఖరం కోసం వచ్చినప్పటి రోజులు గుర్తుకొచ్చాయి. అప్పుడూ ఇదే దోల్‌పూర్ గ్రామంలో తమ ప్రయాణం ఆగిపోయింది. విషజ్వరంతో రంజితా కళ్ళుమూసింది ఈ గ్రామంలోనే.

తను భయపడినంతా జరిగింది దోల్‌పుర్ గ్రామానికీ కాంచన శిఖరానికీ ఏదో లింక్ వున్నట్లుంది. ఇక్కడే తమ ప్రయాణం ఆగిపోవడానికి కారణం ఏమిటి?

జ్వాలా ఆలోచిస్తూనే వున్నాడు. ఆలోచనల్లో పడి ఎండ బాధ మర్చిపోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఎండ నిప్పుల్లో పెట్టి కాల్చివేస్తున్నది పైన మంటతో పాటు కడుపులో మంట మొదలైంది. ఎప్పుడో వుదయం తిన్న రొట్టె. తర్వాత మంచినీళ్ళుగూడా లేవు దాహంతో నోరు పిడచకట్టుకు పోయింది. రక్తప్రసరణ ఆగిపోయి కాళ్ళు చేతులు తిమ్మిరెత్తి పోతున్నాయి.

క్షణమొక యుగంగా ఆరుగంటలు గడిచాయి.

సాయంకాలం కావచ్చింది. ఎండ తీవ్రత తగ్గింది. దాదాపుగా అందరూ నీరసంతో మెడలు వాల్చేశారు. ఆ ఎండలో మర్నాడుగూడా వుంచితే ప్రాణాలు వాటంతటవే పోవడం ఖాయం అనుకున్నారు.

బూట్ల చప్పుడు వినిపించి తలెత్తి చూశాడు జ్వాలా. యమభటుల్లా మంగల్‌సింగ్ అనుచరులు వస్తున్నారు.

గుండె దడదడలాడింది రాహుల్‌గురించి ఏం చెప్పాలి వాళ్ళకి. అతను ఇంకా బ్రతికే వున్నాడని మంగల్‌సింగ్ అనుమానం. తన అల్లుణ్ణి చంపిన వాడిపై పగతీర్చుకోవాలని కసితో వున్నాడు తను నిజం చెప్పినా నమ్మే పరిస్థితిలో లేడు తామంతా రాహుల్ మనుష్యులని అతనికి అనుమానం వచ్చింది. ఆ బంగారం తమదగ్గర దొరకడమే అందుకు కారణం

"ఏరా ముసిలోడా? రాహుల్ ఎక్కడున్నాడో ఇప్పుడైనా చెప్తావా?" అంటూ కాలెత్తి కడుపులో తన్నాడు.

జ్వాలా ప్రాణాలు ఎగిరిపోయినట్లయింది.

'అమ్మా!' అంటూ చావుకేక పెట్టాడు.

వాడు వికటంగా నవ్వాడు.

వచ్చినవాళ్ళు ముగ్గురు. చేతులతో కాళ్ళతో కొట్టి

హింపించారు. అంతా బాధతో మూలుగుతున్నారు.

"నిజం చెప్పాను నమ్మండి. రాహుల్ ఎవరో మాకు తెలీదు. ఆ బంగారం తీసుకుని మమ్మల్ని వదిలెయ్యండి" బాధతో నీరసంగా అన్నాడు జ్వాలా.

"బంగారం ఎవడిక్కావాలిరా ముసలినక్కా! రాహుల్ జాడ చెప్పండి. మీ అందరికీ తలా ఒక కిలో బంగారం తూచి ఇప్పిస్తాను" కోపంగా అన్నాడు ఒకడు.

"మా మాటమీద నమ్మకం లేకపోతే మీరెవరైనా సిద్దీ గ్రామం వెళ్ళిరండి. అక్కడ మీకు ఎవరూ కన్పించరు" అన్నాడు మేఘనాధ్.

"ఎవరూ లేరని మాకు తెలుసు. వాళ్ళందర్నీ చంపింది మేమే" వికటంగా నవ్వుతూ అన్నాడు.

"మీరా! ఎందుకు చంపారు?"

"అదంతా మీకెందుకు? ముందు మీ ప్రాణాలు కాపాడుకోండి. చెప్పండి మీరు రాహుల్ బంధువులేనా?"

"కాదు. అసలు అతనెవరో తెలీదు. ఆ పేరుగూడ ఇంతవరకు వినలేదు."

అరగంటసేపు రకరకాలుగా హింసపెట్టారు.

"తెల్లవార్లూ ఇక్కడే చావండి."

"రాత్రికి ఏ పెద్దపులో వచ్చి మిమ్మల్ని చంపి, తింటుంది."

"రేపు బట్టలు వూడదీయించి ఎండలో నిలబెడ్తాం. అప్పుడు తెలుస్తుంది నరకం ఎలావుంటుందో."

వాళ్ళు వెళ్ళడానికి సిద్ధపడ్డారు.

"అయ్యా! కాసిని మంచినీళ్ళయినా ఇప్పించండి. గొంతు ఎండిపోతోంది" బ్రతిమాలుతూ అన్నాడు జ్వాలా.

"అరేయ్ మంచినీళ్ళంటరా!"

"పోద్దాం పాపం."

జ్వాలా దగ్గరికి వచ్చారు.

సీసా విప్పి నోట్లో పోశారు. అవి మంచినీళ్ళు కావు. బ్రాందీ. నోరు మండింది. చేదుగా, వగరుగా గొంతు లోంచి దిగింది. రెండు గుటకలు వేశాడు.

"చాలు బాబూ!"

"తాగరా. కమ్మగా నిద్రపడుతుంది."

"వద్దు బాబూ!"

మూతిమీద కొట్టాడు.

గత్యంతరం లేక నోరు తెరిచాడు. నోరు మండుతోంది. కడుపులో మండుతోంది. అలా ఎంత తాగాడో. కళ్ళు తిరిగి తల వాల్చేశాడు. వాళ్ళు నవ్వుకుంటూ పోవడం లీలగా తెలుస్తోంది.

27

ఎండ చుర్రుమనేవరకు జ్వాలాకు తెలివి రాలేదు. కళ్ళు తెరిచి చూశాడు. తూర్పున సూర్యుడు పైపైకి పోతూ కన్పిస్తున్నాడు.

అందరివంకా ఒకసారి చూశాడు. వారి ముఖాలు నల్ల బడిపోయి వున్నాయి. చూపులు దైన్యంగా వున్నాయి. ఒక్క రోజులోనే రూపురేఖలు మారిపోయినట్లు తోచింది. వారి వదనాల్లో కళాకాంతులు మాయమైపోయాయి. మహా సాగర్లో వుద్యోగాలు చేసుకుంటూ వుండేటప్పుడు యెంత హాయిగా, నవ్వుతూ, తుళ్ళుతూ వుండేవాళ్ళు ఇప్పుడేమో మృత్యువుకు చేరువలో వున్నారు.

"దాదా!..." వణుకుతున్న కంఠంతో అన్నాడు మేఘనాధ్.

"భాయ్!...."

"నీకేమైందోనని కంగారు పడుతున్నాం."

"నాకేమౌతుంది భాయ్! మొండి పీనుగను."

"వాళ్ళు నీ నోట్లో ఏదో పోశారు. అది మంచినీళ్ళు కాదని మాకు అనిపించింది. నువ్వు వద్దన్నకొద్దీ బలవంతంగా తాగించారు గదూ!"

"అవును. అది బ్రాందీ. దాని ప్రభావంతోనే రాత్రంతా మత్తుగా పడివున్నాను."

"అలాగా! అదేదో మాకూ పోస్తే బాగుండేది. మత్తుగా పడివుండేవాళ్ళం. రాత్రంతా నరకం అనుభవించాం దాదా! కడుపులో మంట...."

"ష్.... వాళ్ళొస్తున్నారు" హెచ్చరించాడు దాదా.

ఈసారి నలుగురు వచ్చారు.

"ఇంకా బతికే వున్నారే. చచ్చారేమో అనుకున్నా" అంటూ నవ్వాడు ఒకడు.

"మొండి పీనుగలు."

"ఈరోజు ఎండలో నగ్నంగా నిలబెడితే ఆ వేడికి చస్తారు."

అందులో ఒకడు అపర్ణవైపు చూపి "వీళ్ళతో నిజం చెప్పించే వుపాయం తట్టిందిరా!" అన్నాడు.

"ఏమిటి?"

"అదుగో అటు ఆ పిల్లను చూడు. ఆ పిల్ల వీళ్ళతో పాటే వస్తున్నదంటే ఈ నలుగుర్లో ఒకడు దాని మొగుడై వుంటాడు."

"అయితే."

"వీళ్ళందరి బట్టలూ వూడదీయించే కంటే ఆ పిల్ల చీర వొలిస్తే?"

"శభాష్...."

"అప్పుడు దాని మొగుడు నిజం చెప్తాడు."

"భలే ఆలోచన వచ్చిందిరా నీకు. నువ్వే దాన్ని అవ రించు బాస్ మెచ్చుకుంటాడు."

ఎర్రగా పిల్లికళ్ళతో దున్నపోతు ఆకారంతో వున్నవాడు అపర్ణ దగ్గరగా వెళ్ళాడు.

"నో...." పెద్దగా అరిచాడు కిశోర్.

"అయ్యా! ఆ అమ్మాయిని ఏమీ చెయ్యకండి? ఏ పాపం యెరుగని అమాయకురాలు" ప్రతిమాలాడాడు జ్వాలా.

"కావాలంటే మమ్మల్ని ఏదైనా చెయ్యండి. ఆడ పిల్లను అవమానపరచడం అన్యాయం" ఆక్రోశించాడు మేఘనాథ్

"వద్దు బాబూ!....వద్దు....మమ్మల్ని చంపండి. మీ కసి తీర్చుకోండి. ఆ రాహుల్ ఎవడో మా ప్రాణాలు తీస్తు న్నాడు. వద్దు బాబూ! అపర్ణను ఏమీ చేయకండి" అరుస్తు న్నాడు కృష్ణమూర్తి.

ఫణీంద్ర కోపంతో వూగిపోతున్నాడు. తెలుగుతో బూతులు తిట్టాడు. అతని భాష అర్థంకాక వాళ్ళు వినో దంగా నవ్వుతున్నారు.

పిల్లికళ్ళవాడు అపర్ణ కట్లు విప్పాడు.

పెద్దపులి ముందు నిల్చున్న లేడిపిల్లలా వణికిపోతోంది అపర్ణ. ఆ క్రూరమృగాలు తనకు చేయబోయే అవమానం తల్చుకునేసరికి మనసు మొద్దుబారిపోయింది. ఆ చిత్రహింస కంటే చావడం మేలు.

అపర్ణ మెరుపులా కొండ చివరకు పరిగెత్తింది. మరు క్షణంలో అగాధంలోకి దూకి ప్రాణాలు పోగొట్టుకుని వుండేది. కాని పిల్లి కళ్ళవాడు అడ్డుపడ్డాడు. వికృతంగా

నవ్వుతూ జుట్టుపట్టుకుని మధ్యలోకి లాక్కువి వచ్చాడు.

అపర్ణకు దుఃఖం ముంచుకొచ్చింది. హృదయవిదారకంగా ఏడుస్తోంది. ఆమెను చూసి కిశోర్ పెద్దగా ఏడుస్తున్నాడు. అవమానం భరించలేక ఆమె దుఃఖిస్తోంది. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఆవేశం అణచుకుంటూ అంతా ఏడుస్తున్నారు.

వారి ఏడుపులు ఆ క్రూరమృగాలకు వినోదంగా వుంది. ఒకడు ఆమె పెడరెక్కలు విరిచి పట్టుకున్నాడు. పిల్లికళ్ళ వాడు అపర్ణ చీర లాగేశాడు. జాకెట్ చీల్చి పీలికలు చేశాడు. ఆమె ఎంత ప్రతిఘటించినా వారి పశుబలం ముందు ఓడిపోయింది.

ఆమెను నగ్నంగా చూడలేక అంతా కళ్ళు మూసుకున్నారు. ఆ క్రూరమృగాల నవ్వులు వికటంగా వినిపిస్తున్నాయి.

"అరేయ్! కళ్ళు తెరవండిరా. ఇప్పటికైనా ఆ రాహుల్ గాడి జాడ చెప్పండి."

"నేను వంద అంకెలు లెక్కబెడతాను. ఆ లోపల మీరు రాహుల్ ఎక్కడున్నాడో చెప్పాలి. లేకపోతే మీ కళ్ళ ముందే దీన్ని మానభంగం చేస్తాం."

"ఏక్ .... దో .... తీన్ ...."

పిల్లికళ్ళవాడు అంకెలు లెక్కిస్తున్నాడు. అపర్ణ ఏడుపు, వాడి అంకెలు కలగాపులగంగా వినిపిస్తున్నాయి.

వంద అంకెలు పూర్తయితే అపర్ణ జీవితం నాశనమైపోతుంది.

'అయిపోయింది. అంతా అయిపోయింది. తన జీవితం నాశనమైపోయింది.'

అపర్ణ గుండెలు అవిసేలా ఏడుస్తోంది.

పిల్లికళ్ళవాడు నెమ్మదిగా అంకెలు లెక్కిస్తున్నాడు.

ఇక తనను రక్షించేవాళ్ళెవరూ లేరు. ఈ కామాంధులు తనను కబళించివేస్తారు.'

అపర్ణ నిస్సహాయంగా కిశోర్ వైపు చూసింది. అతను అవమాన భారంతో కృంగిపోయి తల వంచుకుని దుఃఖిస్తున్నాడు.

'ప్రపంచంలో ఇంతకంటే ఘోరమైన శిక్ష మరొకటి వుండదు. ప్రియుడి కళ్ళముందే ప్రియురాల్ని మానభంగం చేయడం ఎంత అమానుషం?'

'ఏ శక్తి తమను రక్షిస్తుంది?'

ఆ సమయంలో ఆకాశంలో వింత శబ్దాలు వినిపించాయి. అంతా తలెత్తి పైకిచూశారు.

నాలుగు హెలికాప్టర్లు పైన కన్పించాయి. వరుసగా వచ్చి ఆ కొండకు నాలుగువైపులా తిరగసాగాయి. ప్రహరా కాస్తున్నట్లు ప్రొపెల్లర్లు గిర్రున తిరుగుతున్నాయి. వాటి శబ్దానికి చెవులు హోరెత్తిపోతున్నాయి.

పిల్లికళ్ళవాడు అంకెలు లెక్కించడం మాని బిత్తరపోయి చూశాడు మిగిలిన ముగ్గురు భయభ్రాంతులైపోయారు.

"పోలీసులు. మనం ఎలాగో పారిపోవాలి" అన్నాడు పిల్లికళ్ళవాడు.

అపర్ణ తన బట్టలు తీసుకుని కిశోర్ వెనక్కి పారిపోయింది.

జ్వాలా సంతోషంతో కేకపెట్టాడు.

"ఈ దొంగముండాకొడుకుల పని అయిపోయింది. పోలీసులు వచ్చేశారు."

డాకూగాళ్ళ చేతుల్లో ఆయుధాలేమీ లేవు. సడెన్‌గా

హెలికాప్టర్లలో వచ్చిన పోలీసుల్ని ఎలా ఎదిరించాలో తోచలేదు. కనీసం పారిపోవడానికి గూడా దారిలేదు. 'ప్రాణాలతో దొరకడం కన్నా పారిపోవడానికి ప్రయత్నించి చావడం మేలు' అనేది దొంగల నీతి.

కొండదిగి పోవడానికి పరుగెత్తారు. నలుగురూ నాలుగు వైపులకు దిగారు.

హెలికాప్టర్లోనుంచి మిషన్ పిస్టల్ గుళ్ళు దూసుకు వచ్చాయి. కొన్ని క్షణాల్లోనే నలుగురూ చావుకేకలు పెట్టి కొండలోయలోకి దొర్లిపోయారు.

అక్కడ యుద్ధ వాతావరణం నెలకొన్నది. మంగల్ సింగ్ స్థావరం కనిపెట్టి అతన్ని ప్రాణాలతో పట్టుకోవాలనేదే పోలీసుల లక్ష్యం.

హెలికాప్టర్ల నుంచి నిచ్చెనలు క్రిందకు జారాయి. వాటిమీదుగా పన్నెండుమంది సాయుధ పోలీసులు దిగారు.

ముందుగా అందర్నీ బంధవిముక్తుల్ని చేశారు.

"నా పేరు షేర్‌ఖాన్. క్రైంబ్రాంచి డియస్పీని" అని పరిచయం చేసుకున్నాడు.

జ్వాలా తనను పరిచయం చేసుకుని తన వారందర్నీ పరిచయం చేశాడు.

"షేర్‌ఖాన్ సాబ్. మీకు కృతజ్ఞతలు ఎలా తెలుపాలో తెలియడం లేదు దేవుళ్లా వచ్చి రక్షించారు. మీరు రాకపోతే ఆ రాక్షసులు మా అపర్ణను మూకుమ్మడిగా మానభంగం చేసి ఆమె జీవితం నాశనం చేసివుండేవాళ్ళు. ఆ అవమానం భరించలేక ఆమె ప్రాణాలు తీసుకుని వుండేది. మేము ఇలాగే ఆకలికి మాడి చచ్చివుండే వాళ్ళం." జ్వాలా ఆనందబాష్పాలు రాలుస్తూ అన్నాడు.

"మీరెవరు? ఈ డాకూగాళ్ళు మిమ్మల్నెందుకు హింసి

స్తున్నారు?" ప్రశ్నించాడు షేర్‌ఖాన్.

జ్వాలా జరిగిన కథంతా చెప్పాడు. అయితే తమ దగ్గర బంగారం దొరికినందుకు మంగల్‌సింగ్ చెరపట్టాడని చెప్పలేదు. రాహుల్ అనుచరులనే అనుమానంతోనే అతని జాడ చెప్పమని హింసిస్తున్నాడని కొంత కల్పించి చెప్పాడు.

"మిమ్మల్ని యిలా కొండమీద బంధించబట్టే మాకు మంగల్‌సింగ్ స్థావరం ఇదేనని తెలిసిపోయింది. లేకపోతే యిప్పట్లో తెలుసుకునేవాళ్ళంకాదు" అన్నాడు షేర్‌ఖాన్.

"వాడికి రోజులు దగ్గరపడే మిమ్మల్ని బంధించాడు. అమాయకుల్ని హింపిస్తే ఆ వుసురు తగలకమానదు" అన్నాడు జ్వాలా.

"మంగల్‌సింగ్‌ని పట్టుకోవడంలో మీరు మాకు సహాయ పడాలి. ఆ స్థావరం మీకు తెలిసే వుంటుందనుకుంటాను" అన్నాడు షేర్‌ఖాన్.

"నేను బాగా గురుపెట్టుకున్నాను. ఆ చిన్న కొండలో రాళ్ళు తొలిచి గుహల్లో స్థావరం ఏర్పాటు చేసుకున్నాడు. అయితే ముందు నుంచి దాడి జరిగినప్పుడు పారిపోవడానికి లోపల్నుంచే కొండ అవతలి వైపుకు మార్గం ఏర్పాటు చేసుకున్నాడేమో! ఇది నా అనుమానం మాత్రమే?"

"ఆ కొండచుట్టూ మా హెలికాప్టర్లు కాపలా కాస్తాయి. ఏమూల నుంచి రహస్య మార్గం వున్నా, పారిపోవడం వాడివల్లకాదు" నవ్వుతూ అన్నాడు షేర్‌ఖాన్.

మృత్యుముఖం నుంచి బయటపడినందుకు అందరికీ సంతోషంగా వుంది. కిశోర్ ఆనందం చెప్పనలవికాదు. హాయిగా యింటిపట్టున వున్న అమ్మాయిని తీసుకొచ్చి ఈ రాక్షసుల బారిన పడవేశానే అని బాధపడ్డాడు. అవమాన

భారంతో చిత్రహింస అనుభవించాడు. దేవుడే పంపినట్లుగా పోలీసుల రాకతో కష్టాలన్నీ తీరిపోయాయి.

హెలికాప్టర్లు మంగల్‌సింగ్ స్థావరం వున్న కొండకు నలుమూలలా కాపలా కాస్తూ ఆకాశంలో నిలబడిపోయి వున్నాయి.

షేర్‌ఖాన్ నాయకత్వంలో సాయుధులు మంగల్ సింగ్ స్థావరం చుట్టుముట్టారు.

వెంటనే లోపలనుంచి స్మోక్ బాంబులు వచ్చిపడ్డాయి. దట్టమైన పొగతో ఆ ప్రాంతం నిండిపోయింది. మంగల్ సింగ్ గుర్రాలపై పారిపోవడానికి ప్రయత్నించాడు. అతని అనుచరులు అతనికి రక్షణగా చుట్టూ వలయంగా ఏర్పడ్డారు. అయితే వాళ్ళు హెలికాప్టర్‌లోని వాళ్ళ దృష్టినుంచి తప్పించుకోలేకపోయారు.

అతని అనుచరుల్లో ఎక్కువ మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఇద్దరు పోలీసులు గూడా చనిపోయారు.

మంగల్‌సింగ్, అతని భార్య భవాని ప్రాణాలతో దొరికిపోయారు.

అతని స్థావరంలో దోపిడీలుచేసి కూడబెట్టిన బంగారం, డబ్బు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

షేర్‌ఖాన్ జ్వాలాకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశాడు.

మంగల్‌సింగ్‌ని, అతని మిగిలిన అనుచరుల్ని బంధించి హెలికాప్టర్ ఎక్కించారు.

ఆ లోయలో మంగల్‌సింగ్ చరిత్ర సమాప్తమైంది.

28

తుఫాన్ వెలిసిన తర్వాత వుండే ప్రశాంతత ఏర్పడింది. మంగల్‌సింగ్ స్థావరంలో వాళ్ళకోసం చేసుకున్న

"హోమ్ డెలివరీ"

1. మీరు 'హోమ్ డెలివరీ' సభ్యులుగా చేరితే, నెలనెలా పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 10-00లకే వి.పి.ద్వారా పంపబడతాయి. ఇందుకు అయ్యే పోస్టుఖర్చులన్నీ మేమే భరిస్తాము.

2. 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పొందటానికి మీరు చేయవలసిందల్లా సభ్యత్వ రుసుము రు. 5/-లు పంపటమే. పైకం మనియార్డరుద్వారాగాని, పోస్టలు స్టాంపులుగాని పంపవచ్చును. సొమ్ము చేరగానే మీకు సభ్యత్వము కార్డు అందుతుంది.

3. 'హోమ్ డెలివరీ' వల్ల మీకు కాపీలు నెల నెలా గ్యారంటీగా, త్వరితంగా చేరుతాయి. మీ ఇంటిదగ్గరనే డబ్బు చెల్లించి కాపీలు పొందవచ్చును. కాపీలు దొరకలేదనే నిరాశ, పోస్టులో పోయే సమస్య, ఎంతమాత్రం వుండదు.

4. ఏ కారణంచేతనైనా మీకు పంపిన వి.పి. తిరిగొస్తే, వాటి పైకం రు. 10/-లు వెంటనే M. O. చేయాలి. కాపీలు తిరిగి 'రికార్డెడ్ డెలివరీ'లో పంపుతాము. లేదా మీ సభ్యత్వము అంతటితో రద్దవుతుంది.

5. ఇండియాలో మీరు ఏ మారుమూలనున్నా కాపీలు ఖచ్చితంగా అందజేయబడతాయి. మీ చిరునామా మారినప్పుడల్లా మీ నంబరు కూడా మారుతుంది.

6. పాతకాపీలు కావలసిన వారికి వాటి అసలు ధరకే వి. పి. ద్వారా పంపగలము. ఎక్కువ కాపీలు తీసుకునేవారికి కొంత కన్సెషన్ కూడ లభిస్తుంది.

7. అయితే ఈ స్కీము అపన ఏజెంట్లు వున్న ప్రాంతాలకు వర్తించదు. మీరు హోమ్ డెలివరీ సభ్యత్వము పంపే ముందు మీ వూరిలో మా ఏజెంటు లేడనే విషయం నిర్ధారణ చేసుకోండి.

నేడే మీరూ 'హోమ్ డెలివరీ' లో చేరండి!

పదార్థాలు క్షుద్బాధను తీర్చాయి. ఇరవై నాలుగు గంటల తర్వాత ఆహారం దొరికింది. భోజనాలు చేసిన తర్వాత హాయిగా నిద్రపోవాలనిపిస్తోంది. కాని జ్వాలా ఒప్పుకో లేదు.

"ధోల్‌పూర్‌లో వున్న వాళ్ళంతా మంగల్‌సింగ్ మను షులే. హెలికాప్టర్లు రావడం పోలీసుల రైడింగ్, తుపాకీల మోత యివన్నీ వాళ్ళు గమనిస్తూనే వుండివుంటారు. ఇక్కడ ఏం జరిగింది? మంగల్‌సింగ్ పోలీసులకు దొరి కాడా? లేదా? అనే ఉత్కంఠ వాళ్ళకి సహజంగా కలిగితీరు తుంది. కాబట్టి వాళ్ళెవరైనా యిక్కడకు రావచ్చు. ఎవరూ రాకముందే మనం యిక్కడ్నుంచి తప్పించుకోవడం మంచిది."

జ్వాలా చెప్పింది అందరికీ నచ్చింది.

కొన్ని రోజులుగా సామానులు మోపిన గాడిదలు యెక్కడా కనిపించలేదు. వాళ్ళ కిట్‌లు మాత్రం భద్రం గానే వున్నాయి. కిట్‌లు సర్దుకుని బయల్దేరారు. ఇన్నాళ్ళూ బరువు మొయ్యకుండా హాయిగా నడిచిన వాళ్ళకి యిప్పుడు కిట్‌లు మొయ్యాలంటే కష్టంగా వుంది.

స్థావరం నుంచి బైటకు వచ్చారు.

గుర్రాల సకిలింపులు వినిపించాయి. అక్కడంతా బీభత్సంగా వుంది. డాకూగాళ్ళ శవాలతోపాటు కొన్ని గుర్రాలు గూడా నెత్తురు మడుగులో పడివున్నాయి.

"అరె భాయ్! మనం గుర్రాలను తీసికెళ్తే బాగుంటుంది. నడక తప్పుతుంది" అన్నాడు జ్వాలా.

"మాకు గుర్రపుస్వారీ రాదుగా!" సందేహం వెలి బుచ్చారు.

"అదేమంత బ్రహ్మవిద్య కాదు. అలవాటైపోతుంది.

అపరాధ పరిశోధనపోటీ-196

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి పక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక (పోస్టుకార్డు సైజు) తెల్ల కాగితంపై వ్రాసి, దానితో రూ. 1-00 విలువగల పోస్టలు స్టాంపులు జతపరచి పంపండి. ఆల్ కరక్టుగా పంపిన వారికి ఒక్కొక్కరికి ఒక ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాము.

దీనిలో ఎవరైనను పాల్గొనవచ్చును. ఒక్కొక్కరు మూడు కూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ రు. 1-00 పోస్టలు స్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికి అతికించకూడదు. ప్రతి కూపను వెనుక మీ పూర్తి చిరునామా, హోం. డె. సభ్యులైతే వారి నెంబరు కూడా స్పష్టంగా వ్రాయాలి.

మీ జవాబులు 5-11-'84 తేదీలోగా మాకు చేరాలి. ఫలితాలు జనవరి '85 నెల సంచికలో ప్రచురిస్తాము.*

1. ఇటీవల రాజకీయ చదరంగంలో కేంద్రంతో తలపడి విజయం సాధించిన ముఖ్యమంత్రి—?
(ఎన్.టి. రామారావు, జ్యోతిబాసు).

2. గత నెలలో భారీ వర్షం మూలంగా యీ దేశంలో వందలాది మంది ప్రజలు చనిపోయారు—? (నేపాల్, బంగ్లాదేశ్)

3. ఆంధ్రులకు అభిమాన పాత్రమైన ఈ పత్రికను అసలు పేరుతో కంటె, ముద్దు పేరుతోనే పాఠకులు పిలుస్తుంటారు—?
(ఆంధ్ర సచిత్ర వారపత్రిక, అపరాధ పరిశోధన).

4. దీని నుండి విద్యుత్తు తయారు చేయాలని శాస్త్రజ్ఞులు పరిశోధిస్తున్నారు—? (సూర్యరశ్మి, అగ్నిపర్వతాలు).

5. ఇవి సామాన్యుదిని స్వప్నలోకంలో విహరింపజేస్తున్నాయి—? (లాటరీలు, సినిమాలు)

కళ్ళెం గట్టిగా పట్టుకుని అదుపుచేస్తూవుంటే నెమ్మదిగా పోతాయి. కొంతదూరం పోయాక ఏదైనా మైదానం కన్పించినప్పుడు మీ అందరికీ ట్రైనింగ్ యిస్తాను. అందాకా వాటిని నడిపించుకురండి" అన్నాడు జ్వాలా.

గుర్రాలను నెమ్మదిగా నడిపిస్తూ ప్రయాణం చేస్తున్నారు. జ్వాలా గుర్రం యెక్కి ముందుకు దారి చూపిస్తున్నాడు.

సాయంకాలానికి ఒక మైదాన ప్రాంతానికి చేరారు. దగ్గర్లోనే చిన్న చెరువు గూడా వుంది. చెరువు పక్కనే టెంట్ వేశారు. ఆహార పదార్థాలు ఈ పూటకి గూడా సరిపోయేటట్లు ప్యాక్ చేసుకొచ్చారు. కాబట్టి అపర్ణ వంట పని తప్పిపోయింది.

కిశోర్, అపర్ణ వాళ్ళకి దూరంగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

"దాదా! మంగల్‌సింగ్ వ్యవహారం నాకు అర్థం కావడంలేదు" అన్నాడు కృష్ణమూర్తి ఏదో ఆలోచిస్తూ.

"నీ డౌట్ ఏమిటో చెప్పు?"

"మంగల్‌సింగ్ దోపిడీలు చేశాడు. ఎంతో బంగారం, డబ్బు సంపాదించాడు. కాని అతను ఏం సుఖపడ్డాడు? మారుమూల కొండ గుహల్లో దాక్కుని భయం భయంగా బ్రతకాల్సి వచ్చింది గదా?"

"అవును."

"కొంత సంపాదించాక ఇక ఆ దొంగవృత్తి మానేసి ఏ టౌన్‌కో పోయి వ్యాపారం చేసుకుంటూనో, లేక ఏ పల్లెటూళ్ళోనో పొలాలు, తోటలూ కొనుక్కుని హాయిగా, గౌరవంగా జీవించవచ్చు గదా?"

జ్వాలా నవ్వాడు.

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

ఈ నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలను పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు (1. అట్టమీది బొమ్మ, 2. అట్ట చివరి బొమ్మ) సంబంధం వుండేట్లుగా చక్కని వ్యాఖ్యలను ఒక్క మాటలోగాని, చిన్న వాక్యంలోగాని వ్రాసి పంపండి.

ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చును. మీ వ్యాఖ్యలు పోస్టు కార్డుపైన మాత్రమే వ్రాయాలి. సప్లిమెంట్‌కు వ్యాఖ్యలను పంపేవారు విడిగా వేరొక కార్డుపై వ్రాసి పంపాలి. 'హోమ్ డెలివరీ' సభ్యులు అయితే తమ నెంబరును విధిగా వ్రాయాలి. మీ నెంబరు ప్రతి నెలా వి. పి. ప్యాకెట్టు మీద వుంటుంది.

అత్యుత్తమమైన వ్యాఖ్యలు పంపిన ఇద్దరు పాఠకులకు ఏడాదిపాటు పత్రికను (లేదా 6 నెలలపాటు పత్రిక మరియు సప్లిమెంట్‌ను) బహుమతిగా పంపుతాము. మీ వ్యాఖ్యలు 5-11-'84 తేదీ లోపల మాకు చేరాలి. ఫలితాలు జనవరి '85 నెల సంచికలో ప్రకటిస్తాము. *

సెప్టెంబరు '84 పోటీ ఫలితాలు

(1) సెప్టెంబరు నెల '84 "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య:

వాలు కనులతో ఓడిస్తాను!
వేడి నెత్తురునే పారిస్తాను!!

పంపినవారు: శ్రీ బి. హెచ్. గోపాలకృష్ణ, సంపత్ కలర్ ఫోటో స్టూడియో, చిన వాల్తేరు, విశాఖపట్టణం.

(2) "సప్లిమెంట్"కు బహుమతి పొందిన వ్యాఖ్య:

అభయమిచ్చే ధర్మచక్రం!
అర్రులు చాచే కాలసర్పం!!

పంపినవారు: శ్రీ ఆర్. పి. రామరాజు, 7, ఎన్.జి.ఆర్. బిల్డింగ్స్, గిరిపురం, తిరుపతి-517 501.

"మన సంఘంలో యెప్పుడో కొన్ని వృత్తులు ఏర్ప డ్డాయి. చాకలి, మంగలి, పూజారి, కమ్మరి. కుమ్మరి ఎలా తరతరాలుగా తమ వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తు లను కులవృత్తిగా చేపట్టి చేసుకుంటూపోతారు. దాని లోని సాధక బాధకాలు వాళ్లు గుర్తించరు. ఆ పని గౌరవ ప్రదమైనదా? అగౌరవమైనదా అనే ఆలోచనరాదు. అటు వంటిదే ఈ దొంగవృత్తి కూడా."

"అంటే డెకాయిటీ గూడా ఒక వృత్తిగా చేస్తున్నారా దాదా!"

"అవును భాయ్! ఇది మీ దక్షిణ ప్రాంతం వాళ్ళకి వండర్‌గా వుండొచ్చు. మాకు మాత్రం మామూలే. పూర్వం కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ వృత్తిని పోషిస్తున్న కుటుంబాలు వున్నాయి. మీకు ఆశ్చర్యంగా వుండొచ్చు. దొంగల నాయకుడు. సినిమాల్లోలా ఏ పాతిక ముప్పైమందినో అనుచరులను వెంటపెట్టుకుని వుండేవాడు కాదు. ఇప్పుడు సంఖ్య తగ్గిందనుకో. ఒక వందా, నూట యాభై సంవత్సరాల క్రితం వరకు దొంగల నాయకులు వెయ్యి, రెండువేల మంది అనుచరుల్ని కలిగి వుండే వాళ్ళు."

"వెయ్యి, రెండువేలా?"

"అవును భాయ్! వాళ్ళు దాడికి బయల్దేరారంటే ఆ రోజుల్లో ప్రజలతోపాటు, సంస్థానాధీశులు గూడా హడలి పోయేవాళ్లు వూళ్ళకి వూళ్ళు కొల్లగొట్టి తగలబెట్టే వాళ్ళు, దొరికిన వాళ్ళని చంపేవాళ్ళు, ఆడవాళ్ళని మానభంగాలు చేసేవాళ్లు. ఆఖరికి జమీందార్ల ఖజానాలని గూడా వదిలే వాళ్ళు కాదు."

"దారుణం...."

తప్పక చదవండి!

1. కొత్త శత్రువు — మల్లాది వెంకటకృష్ణమూర్తి — 15-00
2. సిగ్గు-సిగ్గు — N. R. నంది — 25-00
   (ఆంధ్రభూమి సీరియల్)
3. ఆటవికం — వసుంధర — 15-00
4. స్పర్శరేఖ — భమిడిపాటి రామగోపాలం — 15-00
   (ఆంధ్రజ్యోతి సీరియల్)
5. సాగరలోయ — బొమ్మిడి అచ్చారావు — 15-00
   (అపన సీరియల్)

సెప్టెంబరు విడుదలైనవి !

1. లిటిల్ రాస్కెల్ — మల్లాది వెంకటకృష్ణమూర్తి
   (పల్లకి సీరియల్)
2. మృత్యువాగదు — ,, ,,
3. ప్రేమ మందిరం — 'మీరా' లక్ష్మి
4. వెలుగు నీడలు — వేల్పూరి సుభద్రాదేవి
5. నైమిశారణ్యం — N.R. నంది

అడ్వాన్సుతో పాటు నేడే
మీ ఆర్డర్లను పంపండి.

ఫోన్ నెం: 63322

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్

గవర్నరు పేట :: విజయవాడ-2

"అవన్నీ చెయ్యడం తమ జన్మహక్కుగా భావించే వాళ్ళు. దొంగలకు దేవత కాళీమాత. దొంగతనాలకు బయ లేదేరే ముందు పూజలు చేసేవాళ్ళు. జంతు బలులు యిచ్చే వాళ్ళు."

"ఆ రోజుల్లో రాజులకు గూడా సైన్యం వుండేది గదా!"

"అవును వుండేది. అంతేకాదు ఇప్పటి పోలీస్ స్టేషన్లు వున్నట్లే అప్పుడు ఠాణాలు అంటూ వుండేవి. వాటికి ఠాణా అధికార్లు, సాయుధులైన రక్షకభటులు గూడా ఉండే వాళ్ళు. అయితే లాభం ఏముంది? ఠాణాలో అధికార్లు దొంగలతో లాలూచీ పడేవాళ్ళు."

"ఏమిటీ ఈ రోజుల్లో పోలీసులుచేసే మాదిరే ఆ రోజు ల్లోనూ చేసేవాళ్ళా?" ఆశ్చర్యం వెలిబుచ్చాడు ఫణీంద్ర.

"మనిషి మన స్తత్వం ఏ రోజుల్లోనయినా ఒకటే భాయ్. స్వార్థం చూసుకోవడం సహజం. అందువలన ఇతరులకు నష్టం కలిగినా పట్టించుకోరు. అప్పుడు ఠాణా అధికారులు అలాగే ప్రవర్తించేవారు. దొంగలకు తమ అధికార పరి ధిలో రక్షణ యిచ్చేవారు. వాళ్ళ రాజ్యంలో మాత్రం దొంగతనం చెయ్యగూడదని షరతు విధించేవారు పొరుగు రాజ్యాల వాళ్ళమీద పడి దోచుకోవడానికి ప్రోత్సహించే వాళ్ళు. దొంగ సొత్తులో వాటా తీసుకునేవాళ్లు"

"దొంగలతో పంచుకోవడం పోలీసులకు గూడా వార సత్వంగా సంక్రమించిందే నన్న మాట" అంటూ నవ్వాడు మేఘనాధ్ రెడ్డి. (ఇంకా వుంది)

Edited and Published by S. DAMODAR REDDY
3-4-554 Narayanaguda, Hyderabad-500 029,
and Printed at Kranti Press, Madras-600 001.